17-10Pg1exHMNWJQE.qxd:17-10Pg1exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha


పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు

ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి 9లో


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 259 పేజీలు: 12 వెల: 6.50


## జెకె సిఎంగా ఒమర్ ప్రమాణం




### నేషనల్ కాన్ఫరెన్స్‌కు కాంగ్రెస్ బయటి నుంచి మద్దతు

**శ్రీనగర్, అక్టోబర్ 16:** జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరి ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరయ్యారు. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ఈక్రమంలోనే ఎన్సీపి శాసనసభాపక్షనేతగా ఉపా ధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీపితో పాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జికి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్తప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించారు. ప్రస్తుతానికి తాము జమ్మూకశ్మీర్‌లోని నూతనప్రభుత్వంలో చేరడంలేదని కాంగ్రెస్ తెలిపింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోడీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. అందుకే ప్రస్తుతానికిబయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# ఇంటింటికి పారిశ్రామికవేత్త లక్ష్యం

- 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు రద్దు
- కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- రాష్ట్రంలో ఐదు ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు,ఉపాధి కల్పన కల్పిస్తామన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు అనుగుణంగా రాష్ట్రమంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజులపై సుదీర్ఘంగా చర్చించారు. చివరికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను వరద ప్రభావిత ప్రాంతాల్లో రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. చెత్తపన్ను రద్దు,ఆలయాల పాలక మండళ్ళ నియామకంలో చట్టసవరణ,ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీల్లో పోస్టుల భర్తీ తదితరంశాలపై మంత్రి మండలిలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎపి క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు ఆమోదం లభించింది. 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాల్లో వేసేలా పాలసీని తీసుకుని వచ్చారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్‌పై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించారు. నూతన ఎంఎస్‌ఎంఇ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికి పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్‌ఎంఈ పాలసీని తీసుకుని వచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూకేటాయింపులపై మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణ,ధరల నియంత్రణపై చర్చించి ప్రత్యేకంగా మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీ నియమాకం పైనా చర్చించారు.అమరావతి కేంద్రంగా ఎపి యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్సు ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నారు.చెత్త పన్నును రద్దు చేసారు.13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనలకు మంత్రి ఆమోదం తెలిపారు ఆలయాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసి 15 మందినుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది, పాలకమండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై చర్చించారు.దీపావళి నుంచి మూడు ఉచిత సిలెండర్ల పథకంపై మంత్రి మండలిలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

పలు నూతనపాలసీలపై మంత్రివర్గ సమా >>2



తిరుమల ఘాట్‌రోడ్‌లో విరిగిపడిన కొండ చరియలు



నీట మునిగిన కడప బస్టాండ్



నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో పొంగుతున్న వాగులు వంకలు

## వర్షాలపై సిఎం సమీక్ష

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిన్నటి నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడం, ఆకస్మిక వరదలువచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత జిల్లాలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సిఎంవో అధికారులకు చంద్రబాబు నాయుడు సూచించారు.వర్షాలకు నలుగురు మృతి చెందారన్న కథనాలపై దృష్టి పెట్టాలన్నారు.

**ఆర్టీజీఎస్‌లో నిరంతర పర్యవేక్షణ**

వర్షాల పరిస్థితులపై ఆర్టీజీఎస్ నిరంతర పర్యవేక్షణ చేస్తోంది.4845 సర్వేలెన్స్ కెమెరాలతో వర్ష ప్రభావిత జిల్లాల్లో పర్యవేక్షణ, జిల్లాకో ప్రత్యేక కోఆర్డినేటర్‌గా దినేష్‌కుమార్ నియామక జరిగిన నేపథ్యంలో ఆర్టీజీఎస్ సేవలు విస్తృతమయ్యాయి.. క్షేత్రస్థాయిలో పరిస్థితులనుఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న ఆర్టీజీఎస్. రిజర్వాయర్ల మట్టం, నదుల్లో ప్రవాహ స్థితిగతులను, వర్షపాతాలను రియల్ టైమ్‌లో ఆర్టీజీఎస్ పరిశీలిస్తుంది. ఆర్టీజీఎస్‌నుంచి పరిస్థితులను సిఇఒ కె.దినేష్ కుమార్ సమీక్షిస్తున్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆర్టీజీఎస్ సిబ్బందికి సూచించారు.

# భారీ వర్షాలతో అతలాకుతలం

### తిరుమల ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు

### రెడ్‌జోన్‌గా ప్రకాశం జిల్లా

### రైల్వే కోడూరులో 14 సెం.మీ. వర్షపాతం

### కందుకూరులో పొంగుతున్న వాగులు, వంకలు

**తిరుమల,అక్టోబరు16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏడుకొండలపైకి చేరుకునే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం కొండచరియలు భారీగా జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డుపై పడటంతో ఆ సమయంలో వాహనదారులు అటుగా రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్లయింది. నిమిషముందే ఓ భక్తులకారు ఘాట్‌లో బండరాళ్ళు విరిగిపడిన చోటును దాటేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. భారీ వర్షాలకు రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడటంతో ప్రత్యేక బృందాలుగా ఉన్న టిటిడి ఇంజనీరింగ్ విభాగం, అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది జెసిబిల సాయంతో ముద్దప్రాతిపదికన బండరాళ్లను, మట్టినితొలగించారు. దీంతో కొద్దిసేపు తిరుమలకు చేరుకునే వాహనాలు ఆగినా ఆ తరువాత పునరుద్ధరించారు. రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆదేశాలివ్వడంతో భక్తులకు పెద్దగా ఇబ్బందులు కలగలేదు.

భారీ వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయనేది గత రెండు దశాబ్దాలుగా ఇంజనీరింగ్ నిపుణులు, ఐఐటి నిపుణులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అల్పపీడనం ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు, గూడూరు, నాయుడుపేట,చంద్రగిరి, తలకోనప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 21మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సరాసరి 201మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుతో ప్రజలు వణుకుతున్నారు. అల్పపీడనం ప్రభావం తిరుమల, తిరుపతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువుల్లోకి భారీగా వరదనీరుచేరి, రహదారులన్నీ జలమయంగా మారాయి.

**శ్రీవారిమెట్టుమార్గం మూసివేత:**

గత మూడురోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా >>2



## సజ్జలకు పోలీసుల నోటీసులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీ అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19 ఆపార్టీకి చెందిన మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైఎస్సార్సీ నేతలను పోలీసులు విచారించారు.

ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైఎస్సార్సీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి దేవినేని, అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే పలు దఫాలుగా పిఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలకు నోటీసులు జారీ >>2

## హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు

### న్యాయవాదులు కె. మహేశ్వరరావు, టి. చంద్రధనశేఖర్, చల్లా గుజరంజన్‌ను జడ్జిలుగా నియామకానికి కొలీజియం సిఫారసు

### ప్రస్తుతం హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుజరంజన్‌లను అదే హైకోర్టులో న్యాయమూర్తులుగా నియమించడానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌లతో కూడిన కొలీజియం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టులోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించి ఈ ముగ్గురినీ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ మే 15న పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొలీజియం పేర్కొంది. ప్రస్తుతం ఎపి హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులుపనిచేస్తున్నారు.వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సిజెగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసినప విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు తాజాగా చేసిన ముగ్గురు పేర్ల సిఫారసులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరుతుంది. ఎపి హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది. కుంచం సుశీలమ్మ కోటేశ్వరరావు దంపతులకు కుంచం మహేశ్వరరావు తిరుపతిలో జన్మించారు.

తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1998లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. అనంతపురం జిల్లా కోర్టులో మొదట్లో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. తర్వాత ప్రాక్టీసు హైకోర్టుకు మార్చారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధ కేసులలో పట్టు సాధించారు. హైకోర్టు ప్యానల్ న్యాయ వాదిగా భారత బార్ కౌన్సిల్, ఎఫ్‌సీఐ, పలు బీమా సంస్థలకు న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి కోటేశ్వరరావు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తూట శైలజ చంద్రశేఖరన్ దంపతులకు చంద్ర ధనశేఖర్ జన్మించారు. తిరుపతి జిల్లా సత్యవేడు స్వస్థలం, నెల్లూరు వీఆర్ >>2

## ప్రైవేటు మద్యం దుకాణాలు అందుబాటులోకి

### రాష్ట్ర వ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్స్‌లు జారీ పూర్తి

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్సులకు జారీ ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని దక్కించుకున్నవారు కొత్త ప్రాంగణాల్లో బుధవారం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వారంతా తొలి విడత లైసెన్సు రుసుముల కింద ప్రభుత్వానికి రూ.330 కోట్లు చెల్లించాలి. ప్రతి దుకాణం నుంచివారం రోజులకు సరిపడా మద్యం నిల్వల కోసం లైసెన్సుదారులు ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. వాటి విలువ దాదాపు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకూ ఉంది. ఈ ఆర్డర్ల కోసం ఎక్సైజ్ శాఖ లైసెన్సీలకు ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చింది. వైఎస్సార్సీ హయాంలో గత ఐదేళ్లుగా కొనసాగిన ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళవారంతో కాలం చెల్లింది. రాత్రి 10 గంటలకు వాటన్నింటినీ మూసివేసిన ఎక్సైజ్ అధికారులు, ఆయా కాలం దుకాణాల్లోని మిగిలిన స్టాకు ఇతర వస్తువుల వివరాలన్నింటితో ఇన్వెంటరీ సిద్ధం చేశారు. బుధవారం ఆ స్టాక్‌ను డిపోలకు వస్తువులను స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లకు తరలించున్నారు. వైఎస్సార్సీ హయాంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో జే బ్రాండ్ల మద్యం మాత్రమే విక్రయించేవారు. వినియోగదారులు కోరుకున్న రకాలేవీ దొరికేవి కాదు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లన్నీ కనుమరుగు చేశారు. తాజాగా మద్యం వ్యాపారం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లినందున వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందుబాటులోకి తీసుకురానున్నారు. లైసెన్సుదారులు ఆర్డర్లు పెట్టిన రకాలనే సరఫరా చేసేందుకు ఏపీఎస్‌బీసీఎల్ సిద్ధమవుతోంది. ప్రధానంగా దేశవ్యాప్తంగా లభించే అన్నిబ్రాండ్లను వారంరోజుల్లో అందుబాటులో ఉంచనుంది. రూ.99కే క్వార్టర్ మద్యం విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నాలుగు నేషనల్ కంపెనీలు ఆ ధరలో అందించేందుకు సిద్ధమయ్యాయి. అవి రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

## జత్వానీ కేసులో ఐపిఎస్ అధికారుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసి వేధింపులకు గురి చేశారంటూ సినీనటి కాదంబరీ జత్వాని ఇచ్చిన పిర్యాదు ఆధారంగా పోలీసులు నమోదు చేసి కేసును ప్రభుత్వం సిఐడికి బదిలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు మంగళవారం నివేదించారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపిఎస్ అధికారులు దాఖలు చేసిన వ్యాజ్యాలకు కౌంటర్ వేసేందుకు కొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను న్యాయమూర్తి జస్టిస్ వీఆరకే కృపాసాగర్ ఈ నెల 23 కు వాయిదా వేవారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ గతంలోఇచ్చిన ఉత్తర్వులను పిటిషన్లపై తుది నిర్ణయం ప్రకటించేంతవరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

## పార్టీకి రంగు కొలమానమా?

### క్యాంటీన్ల వివాదంపై ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు టిడిపి రంగులు వేస్తున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో గ్రామసచివాలయాలకు బ్లూ కలర్ తొలగించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిని అధికార పార్టీకి ప్రచారానికి అనుగుణంగా రంగులు వేసారని తెలిపారు.ఈ దశలో రంగునుబట్టి పార్టీని ఎలా డిసైడ్ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. అన్నా క్యాంటీన్‌కు ఇంతకు ముందు ఏరంగులు వేశారని అడిగింది. అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 6 వారాలకు వాయిదావేసింది.

17-10pg2exHMNWJQE.qxd:17-10pg2exHMNWJQE.qxd 01/01/01 9:35 AM Page 1



# భారీ వర్షాలతో అతలాకుతలం



బుధవారం ఒంగోలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కలెక్టర్ అన్సారియా

>> చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను గురువారం రాత్రి వరకు పూర్తిగా నిలిపివేశారు. తిరుమల కొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారిపాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. బుధవారం ఉదయం నుండి గురువారం రాత్రి వరకు ఈ ఆంక్షలు అమలుకానున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్ అన్సారియా**

జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్‌కు, తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవ రాజుగుంట, బాలరాంకాలనీ, నేతాజీకాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీ తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఉమ్మడి కడప జిల్లాను ముంచెత్తిన వాన**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి కడప జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఎడతెరపి లేని వర్షంతో సాయంత్రం 5గంటల నాటికే 14సెంమీమీటర్ల వర్షపాతం నమోదైంది. వీరపునాయుని పల్లె మండలం బుసిరెడ్డి గారి పల్లె వద్ద లో లెవెల్ బ్రిడ్జి కొట్టుకుపోవడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతో కడప శివారులోని ఆదినిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద 22వేల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తింది. ఈ నీటిని అంతా పెన్నా నదిలోకి పంపారు. మరో వైపు గండికోట ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసులు వార్తకు తెలిపారు. ఈ నీరంతా మైలవరం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కుందూ నదిలో కూడ 14వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. రాజంపేట, నందలూరు మండలాల్లో 54.4, 48.8 మిల్లీ మీటర్ల వర్షంతో పాతూరు, తాళ్లపాక గ్రామాల్లో చేతికి వచ్చిన వరి పంట నీట మునిగింది. రైల్వే కోడూరులో గత 36గంటలకు 25సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో ప్రధాన రహదారి జలమయం అయింది. శెట్టిగుంట పరిసర గ్రామాల్లో వరదనీరు పోటెత్తింది. రైల్వే కోడూరు గుంజన నది పరివాహక ప్రాంతాల్లో నివాసంఉంటున్నవారికి సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజంపేట, రైల్వే కోడూరులో లోతట్టు ప్రాంతాలను సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.

**ఉధృతంగా ఎర్రవాగు, ఉప్పు వాగు**

గడిచిన మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం వేకువజాము నుంచి కందుకూరు పట్టణంలో భారీ వర్షం నమోదైంది. కందుకూరులో 102.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే లింగసముద్రంలో 97.6, గుడ్లూరులో 85.2, ఉలవపాడులో 72.6, వలేటివారిపాలెంలో 77.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. బుధవారం కురిసిన వర్షానికి పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో పట్టణంలోలోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని జనార్ధన్ కాలనీ, ఉప్పు చెరువు, మహదేవపురం లేఅవుట్లలో వరదనీరు భారీగా చేరింది. ఆంధ్ర కాలనీ సమీపంలో ఉన్న ఉప్పువాగు పొంగి పొర్లి ఆది ఆంధ్ర కాలనీ, దివారిపాలెం, గనిగుంట, కాకుమానివారిపాలెం, లక్ష్మీ నరసింహస్వామి, ఎస్టీ కాలనీ ప్రాంతాల ప్రజలు కందుకూరు పట్టణానికి రావడానికి రాకపోకలు జరగకుండా మున్సిపల్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో నిలిపివేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు, వాగు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచనలు ఇచ్చారు. అలాగే కందుకూరు కొండ ముడుసుపాలెం మధ్యలో ఉన్న ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కందుకూరు, గుడ్లూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు20 గ్రామాలు కందుకూరు పట్టణానికి రాకపోకలు స్తంభించిపోయాయి.మరో రెండు రోజుల పాటు ఎడతెరిపి వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఇళ్ల వద్ద ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయట ప్రయాణం చేయవద్దని కోరుతున్నారు.

## మరో 24 గంటలు పాటు
# అప్రమత్తంగా ఉండాలి

### మత్స్యకారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీకృష్ణకాంత్

**ఇందుకూరుపేట (నెల్లూరు), అక్టోబరు16, ప్రభాతవార్త :** మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరు వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం మండలంలోని మైపాడు సముద్రతీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రంలో ఎవరు వేటకు వెళ్లరాదని, మరో 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం, తాగునీరు, మందులు మొదలైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరు అధైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.

# కేంద్ర ఉద్యోగులకు మూడు శాతం డిఏ పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని (డిఏ) 3 శాతం పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. తాజా పెంపుతో ఇప్పవరకు ఉన్న 50 శాతం డిఏ 53 శాతానికి చేరనుంది. ఈ యేడాది జూలై 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. దీని వల్ల కేంద్ర ఖజానాపై రూ. 9,448 కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. డిఏ పెంపుతో దాదాపు కోటిమంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది మార్చిలో డిఏను 4 శాతం పెంచిన సంగతి తెలిసిందే. యేటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది.

## రూ. కోటి పైగా విలువైన
# పల్లాడియం లోహం స్వాధీనం

### నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు



బుధవారం మీడియాతో ఎస్పీ దీపిక, పోలీసు అధికారులు

**అనకాపల్లి , అక్టోబరు 16 ప్రభాతవార్త:** సుమారు కోటి రూపాయల విలువైన పలాడియం మెటల్‌ను చోరీ చేసిన నిందితులను పరవాడ పోలీసులు నాలుగు రోజులలో పట్టుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. నిందుతులు ఏ1 చింతకాయల రాజు, (ముత్యా లమ్మపాలెం), ఏ2 ముదునూరు వినీత్‌వర్మ, (విజయనగరం జిల్లా) ఏ3 చింతకాయల మురళీ(ముత్యాలమ్మ పాలెం) ఏ4 కనుమూరి రామచంద్ర రాజు (అక్కి రెడ్డిపాలెం)లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఫార్మాసిటీలో రవీంద్ర హీరేయస్ కంపెనీ ,కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని ఈఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని అన్నారు. యూనిట్ ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం వాడిన ఉత్ప్రేరకం యొక్క రీసైక్లింగ్ ఆప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారని అన్నారు. ఈ నెల 9న ప్రొడక్షన్ బ్లాక్‌లోఉన్న డ్రైయర్‌లో రాత్రి పూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియంను సాయంత్రం 4 గంటలకు ఉంచారని దానికి తాళం కూడా వేశారని అన్నారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8గంటల సమయంలో తాళంకప్ప లేకపోవడం డ్రైయర్ తెరవబడి ఆందులో నుంచి పల్లాడియం మెటల్‌ను దొంగతనం చేసినట్లుగా కంపెనీ యాజమాన్యం గుర్తించారని అన్నారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్‌రావు పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు తానం శ్మశాన వాటిక వద్ద పై నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు నుంచి ఈ కేసులో చోరి అయిన మెత్తం పల్లాడియం మెటల్‌ను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.



రాష్ట్రపతి ముర్ము బుధవారం అల్జీరియానుంచి మారిటానియాకు చేరుకున్న దృశ్యం

# న్యాయమూర్తులు

>> న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. మాజీ ఎజి పి .వేణుగోపాల్ వద్ద వృత్తిని ప్రారంభించారు. 2019లో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. ట్యాక్స్, రెవెన్యూ, భూసేకరణ, సివిల్, క్రిమినల్ చట్టాలపై అనుభవం గడించారు. చల్లా చంద్రమ్మ నారాయణ దంపతులకు గుణరంజన్ జన్మించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందినవారు. తండ్రి నారాయణ న్యాయవాది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ గుణరంజన్‌కు సోదరుడి వరుస అవుతారు. 2001 మార్చి 21న బార్ కౌన్సిల్‌లో పేరు నమోదుచేసుకున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు వివిధ ట్రైబ్యునళ్లలో రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. సివిల్, క్రిమినల్ చట్టాలతోపాటు విద్యుత్ సంబంధ పర్యావరణ, ట్యాక్స్,కంపెనీ లా, దివాలా తదితర చట్టాలపై అపార అనుభవంగడించారు. పలు ప్రఖ్యాత సంస్థలకు న్యాయ సలహాదారుగా వ్యవహరి స్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND

Results of 16/10/2024

M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 218665
2nd Prize Rs.7000/- 36481
3rd Prize Rs.3500/-
10533 19907 30782 33197 47234
47905 49105 51449 53199 89962
4th Prize Rs.200/-
3353 3995 4069 4509 4700
4896 7981 8872 9078 9809
5th Prize Rs.100/-
0088 2911 2958 3150 3558
4466 6876 8146 9609 9747
6th Prize Rs.50/-
0132 1466 2952 4469 5498 7529
0160 1524 2967 4471 5520 7766
0214 1666 3078 4563 5536 8210
0361 1877 3192 4593 5688 8594
0368 1891 3202 4673 5759 8815
0388 2062 3285 4680 5873 8816
0522 2152 3368 4721 6498 8909
0590 2227 3371 4739 6525 8959
0707 2411 3475 4816 6608 9077
0883 2429 3688 4893 7219 9095
1081 2513 3755 4933 7230 9409
1099 2536 3925 5024 7275 9473
1332 2618 4045 5109 7406 9490
1346 2735 4074 5135 7437 9549
1364 2785 4108 5222 7450 9589
1372 2832 4199 5278 7461
1413 2866 4360 5352 7478

**SINGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 670637
2nd Prize Rs.7000/- 31998
3rd Prize Rs.3500/-
03644 04728 06572 12918 21438
44334 49678 69216 69265 74373
4th Prize Rs.200/-
0473 1570 3240 3562 4976
5146 7744 9041 9268 9867
5th Prize Rs.100/-
1732 2942 4499 4652 4854
5448 6464 6571 6876 9227
6th Prize Rs.50/-
0185 1713 3072 4700 7110 8961
0239 1776 3302 4716 7486 8993
0337 1837 3359 4737 7635 9048
0347 1957 3391 4754 7661 9111
0490 1968 3472 4763 7730 9139
0563 2036 3494 5499 7767 9149
0649 2197 3522 5804 8118 9235
0717 2237 3552 5852 8150 9300
0765 2261 3623 5927 8154 9340
0782 2327 3688 5954 8245 9410
0792 2452 3784 6005 8259 9503
1402 2505 3835 6447 8275 9619
1434 2740 4133 6459 8374 9620
1525 2751 4221 6500 8500 9778
1533 2759 4339 6808 8721 9834
1668 2864 4386 6863 8796
1679 2933 4441 7107 8940

**KUIL SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 694855
2nd Prize Rs.7000/- 05419
3rd Prize Rs.3500/-
02283 04507 22949 40359 50481
65401 68402 70246 81258 87756
4th Prize Rs.200/-
0339 0394 0810 3530 3958
4718 5380 5591 5635 9982
5th Prize Rs.100/-
0823 1419 2513 4094 5622
8638 9050 9489 9907 9920
6th Prize Rs.50/-
0272 1813 4225 5450 7032 8266
0312 1989 4390 5494 7105 8320
0383 1993 4423 5847 7112 8526
0690 2139 4508 5870 7372 8583
0752 2224 4527 6046 7459 8775
1002 2302 4578 6246 7537 8814
1032 2329 4609 6264 7576 8994
1216 2387 4642 6331 7635 9065
1241 2459 4681 6379 7715 9224
1282 2553 4712 6448 7717 9506
1301 2678 4722 6518 7880 9776
1375 3703 4795 6571 7922 9836
1442 3822 4896 6634 7980 9844
1445 3993 4940 6662 8003 9950
1480 4087 5067 6679 8132 9981
1705 4174 5286 6870 8203
1805 4175 5397 6940 8249

**ROSA SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 251766
2nd Prize Rs.7000/- 21829
3rd Prize Rs.3500/-
10887 14033 32432 33789 57138
76264 78583 78828 93621 93685
4th Prize Rs.200/-
0211 0470 2049 2798 3446
3669 3820 7185 7881 8461
5th Prize Rs.100/-
0691 0780 5280 5642 5799
7016 8158 8425 8928 8960
6th Prize Rs.50/-
0134 1900 3398 4777 6490 8551
0182 1942 3403 4800 6622 8766
0315 2005 3538 4908 6656 8822
0345 2056 3689 5083 6914 8835
0452 2106 3786 5101 6960 9264
0648 2169 3877 5160 6975 9276
0683 2212 3899 5295 7105 9336
0729 2395 3922 5313 7218 9366
0834 2450 4159 5364 7230 9382
0851 2520 4165 5427 7371 9502
0859 2715 4192 5442 7415 9525
0863 2831 4396 5476 7532 9682
0908 2861 4425 5871 7644 9825
1099 2932 4530 6244 7681 9884
1696 3164 4547 6271 7899 9928
1711 3279 4620 6343 8473
1758 3329 4672 6443 8518

**DEAR SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 542814
2nd Prize Rs.7000/- 00063
3rd Prize Rs.3500/-
17229 20263 20309 28340 33985
74478 77645 78913 82116 96357
4th Prize Rs.200/-
1772 3647 3754 4847 5361
5455 7044 7397 8145 9971
5th Prize Rs.100/-
0870 3147 4826 5589 5876
6723 7573 8622 8904 9291
6th Prize Rs.50/-
0046 1916 2912 5276 6822 8643
0123 2010 3024 5363 6951 8752
0235 2014 3039 5515 6974 8896
0332 2046 3047 5570 7465 8899
0370 2047 3180 5599 7519 8965
0410 2202 3229 5711 7541 9062
0413 2247 3381 5789 7572 9110
0469 2289 3474 5824 7576 9160
0475 2378 3750 5941 7643 9246
0834 2408 3878 6098 7749 9259
1282 2437 3989 6246 7940 9265
1304 2474 4204 6274 7944 9425
1319 2497 4210 6372 8143 9474
1404 2583 4449 6504 8185 9650
1537 2653 4635 6529 8252 9683
1562 2670 4811 6796 8575
1729 2704 5221 6808 8620

**THANGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 264126
2nd Prize Rs.7000/- 23958
3rd Prize Rs.3500/-
07649 23974 29045 32782 54492
55993 58134 67689 75756 98536
4th Prize Rs.200/-
0199 3098 3331 4079 4879
5523 7275 7709 8347 8717
5th Prize Rs.100/-
1453 1602 2353 2672 5077
6006 6254 7436 8460 9166
6th Prize Rs.50/-
0020 1849 4181 6071 7831 8953
0046 1855 4291 6251 7939 8971
0098 1868 4319 6277 7978 9049
0225 1960 4348 6308 8068 9202
0256 2408 4647 6311 8215 9257
0365 2538 4658 6386 8230 9339
0642 2781 4800 6533 8242 9410
0693 2913 4913 6698 8254 9489
0711 3028 4975 6737 8344 9674
0731 3135 5091 6874 8360 9733
0886 3302 5110 7097 8369 9761
1035 3316 5164 7116 8383 9856
1277 3564 5226 7237 8556 9897
1496 3640 5362 7409 8614 9942
1727 3800 5365 7701 8765 9980
1757 4105 5427 7702 8906
1787 4169 5560 7784 8930

THE GOVERNMENT OF BODOLAND

Results of 16/10/2024

M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 385999
2nd Prize Rs.7000/- 49768
3rd Prize Rs.3500/-
01490 09424 33220 51222 61195
66832 68159 71046 74985 82506
4th Prize Rs.200/-
0774 1045 1168 2778 4475
6047 6930 7222 7813 8035
5th Prize Rs.100/-
0324 1115 1551 1960 3184
6145 7195 7524 7808 9728
6th Prize Rs.50/-
0051 2065 3541 5188 6909 8728
0306 2266 3549 5357 7056 8845
0548 2322 3649 5607 7067 8891
0685 2473 3665 5678 7107 8941
0700 2654 3768 5759 7153 9112
0832 2870 3792 5792 7256 9352
0988 2917 3898 5917 7363 9665
1031 2919 4099 5942 7389 9726
1227 2982 4326 6045 7721 9744
1300 3106 4394 6111 7826 9762
1308 3111 4477 6112 8021 9807
1411 3113 4720 6413 8042 9882
1586 3230 4919 6452 8133 9917
1845 3291 4954 6833 8200 9943
1860 3297 5002 6845 8332 9954
1895 3384 5130 6867 8537
1949 3527 5131 6898 8693

**NALLANERAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 173300
2nd Prize Rs.7000/- 60727
3rd Prize Rs.3500/-
01832 40975 41880 50157 51900
59611 64266 65831 76248 99280
4th Prize Rs.200/-
1921 2625 2698 4034 4343
5088 5468 5570 6740 6891
5th Prize Rs.100/-
1891 2390 3257 3274 4839
6285 7579 8077 9016 9109
6th Prize Rs.50/-
0414 2420 4213 5536 6503 8638
0518 2571 4341 5546 6571 8640
0548 2578 4422 5583 6722 8786
0599 2833 4497 5665 6861 8865
0631 3281 4520 5687 6900 8907
0683 3432 4648 5771 6931 8920
0701 3434 4875 5981 6991 9081
0875 3498 4932 5986 7022 9388
1010 3550 5020 5999 7051 9466
1251 3629 5025 6042 7069 9475
1394 3828 5032 6080 7470 9618
1432 3840 5064 6093 7543 9654
1713 3846 5079 6152 7636 9696
1822 3989 5085 6184 7755 9859
2150 3994 5219 6250 7859 9922
2262 4041 5294 6266 8053
2288 4118 5423 6350 8590

**KUMARAN SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 745268
2nd Prize Rs.7000/- 93869
3rd Prize Rs.3500/-
18529 21988 38093 41465 43883
45428 56659 59638 60363 75387
4th Prize Rs.200/-
0301 2167 3872 4731 5819
6366 7627 8523 9338 9967
5th Prize Rs.100/-
0726 0799 1801 4116 5556
6159 7110 8146 8540 9764
6th Prize Rs.50/-
0073 1273 3158 5066 6687 8118
0084 1331 3294 5074 6714 8140
0189 1391 3445 5112 6750 8193
0239 1531 3656 5195 6876 8599
0513 1804 3740 5247 6908 8958
0596 2096 3783 5390 7049 9035
0624 2308 3817 5545 7052 9078
0647 2347 3858 5559 7066 9138
0839 2358 4025 5990 7121 9281
0870 2395 4249 6113 7167 9470
0871 2742 4285 6161 7295 9528
0891 2744 4428 6227 7341 9542
0922 2760 4521 6336 7366 9730
0932 2777 4752 6450 7385 9920
0967 2887 4835 6548 7471 9965
1037 3020 4861 6555 7527
1042 3107 4957 6639 8039

**VISHNU SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 434499
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
10702 15329 16661 30271 34498
60492 60736 66311 78428 91790
4th Prize Rs.200/-
0574 2734 3795 3928 4010
7643 8895 9140 9806 9892
5th Prize Rs.100/-
0029 1350 3048 4574 5368
7075 7298 8966 9911 9986
6th Prize Rs.50/-
0141 2413 4616 6409 8034 9039
0263 2597 4627 6537 8039 9135
0287 2732 4799 6636 8117 9362
0341 2899 4867 6640 8208 9470
0482 2989 4902 6726 8217 9536
0730 3099 4948 6770 8249 9689
0796 3402 5041 6934 8346 9695
1150 3529 5405 7087 8365 9704
1188 3561 5460 7102 8396 9741
1240 3671 5620 7271 8640 9790
1528 3901 5908 7454 8644 9881
1643 3949 5941 7502 8722 9898
1654 4035 6036 7654 8764 9924
1879 4246 6091 7709 8796 9983
2167 4293 6114 7956 8856 9993
2199 4406 6155 7984 8979
2385 4423 6284 7991 9000

**SWARNALAXMI SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 859322
2nd Prize Rs.7000/- 61988
3rd Prize Rs.3500/-
15635 26536 26858 37270 48804
61452 72561 83217 83772 94413
4th Prize Rs.200/-
0586 0775 3746 4246 5265
5413 6599 7024 7051 9356
5th Prize Rs.100/-
0539 1359 1468 2983 3094
3373 5438 5569 6662 9472
6th Prize Rs.50/-
0068 1627 3099 4296 6542 8085
0089 1816 3115 4583 6591 8395
0183 1829 3135 4752 6736 8441
0203 1875 3144 4985 6920 8610
0378 1941 3370 5063 7010 8732
0497 1946 3488 5088 7233 8895
0621 1976 3550 5103 7271 8925
0750 2387 3586 5112 7321 9014
0806 2454 3650 5115 7403 9036
0829 2479 3665 5231 7545 9226
0861 2556 3769 5277 7586 9267
0961 2568 3791 5625 7598 9315
1197 2573 3980 5689 7603 9763
1370 2728 4024 6027 7604 9852
1471 2909 4089 6057 7707 9917
1506 3059 4108 6384 7824
1609 3075 4286 6465 7923

**LION SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 193816
2nd Prize Rs.7000/- 82371
3rd Prize Rs.3500/-
14410 25220 25780 36354 36888
47911 58491 58852 69380 71492
4th Prize Rs.200/-
0162 0508 2395 4264 4480
4611 6396 6427 7021 9967
5th Prize Rs.100/-
1165 2051 2571 3489 3860
4815 4885 5124 7534 9992
6th Prize Rs.50/-
0013 1754 3321 4894 6518 8439
0089 1918 3366 4905 6574 8573
0152 1991 3428 4952 6579 8576
0251 1994 3467 4982 6699 8678
0268 2013 3734 5121 6914 8901
0327 2085 3742 5188 7143 9034
0409 2089 3781 5248 7268 9066
0419 2209 3950 5454 7390 9210
0470 2373 4072 5459 7541 9302
0558 2547 4118 5613 7570 9391
0590 2738 4127 5667 7597 9504
0669 2770 4206 5834 7718 9670
0684 3124 4237 6058 7941 9812
1153 3158 4241 6082 7984 9852
1180 3215 4607 6104 7989 9883
1285 3281 4880 6207 8129
1341 3283 4887 6388 8217

# పారిశ్రామికవేత్త లక్ష్యం

>> వేశంలో చర్చించారు.నూతన పారిశ్రామిక విధానం అమలు చేయడంతో పాటు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించే నూతన పారిశ్రామిక విధానంపై విస్తృత ప్రచారం చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు మంత్రిమండలిలో చేసారు.ఎక్కువ ఉద్యోగాలిచ్చే కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా మంత్రి మండలి ప్రతిపాదించింది.క్లీన్ ఎనర్జీ. పారిశ్రామిక పాలసీకి ఆమోదం మంత్రి మండలి తెలిపింది. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు.అయిదు జోన్లలో విశాఖ,రాజమండ్రి, తిరుపతి,విజయవాడ లేదా గుంటూరు.అనంతపురంలో అయిదు ఇన్నోవేషన్ హబ్‌లుంటాయన్నారు.ఆధునీక టెక్నాలాజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం, కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి,.నాలెడ్జ్ ఎకానమీకి ఇన్నోవేషన్ హబ్‌గా మారాలన్నారు కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్ అన్నారు.తమ ప్రభుత్వం అది చేసి చూపిందన్నారు.,నదుల అనుసంధానంతోనే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుతామన్నారు.

**ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దు**

ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక లక్ష్యం నేరవేరి తీరాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మంత్రి మండలి సమావేశం తరువాత అందుబాటులో ఉన్న మంత్రులతో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు రావడం పట్ల అసహనం వ్యక్తం చేసారు.10 రోజుల్లో మార్పు రాకుంటే ఉపేక్షించనని స్పష్టం చేసారు. ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలన్నారు.అన్ని బంధనాలు తొలిగించి, రవాణా, తవ్వకం చార్జీలు కూడా వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు తీసుకకుంటూ ఉచిత ఇసుక అందించి తీరాలని తేల్చి చెప్పారు.

# నోటీసులు

>> చేశారు. ఈ పరిణామాల నడుమ తనపై ఎటాంటి కేసు లేకుండా ఎలా నోటీసులు ఇస్తారని సజ్జల మీడియాతో వ్యాఖ్యానించారు.రెడ్‌బుక్ రాజకీయాలకు ఎంత మాత్రం భయపడమన్నారు. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## ఎపిని 2047 నాటికి స్వర్ణాంధ్ర మానుఫ్యాక్టరింగ్ హబ్‌గా మారుస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్ర మాను ఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.జీరో బడ్జెట్,నేచురల్ ఫ్మారింగ్‌కు ఎపిని చిరుమామాగా మారుస్తానన్నారు. ఈ ఏడాది నవంబరు మొదటి వారంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామన్నారు. ఎపి సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ వచ్చేలా మన ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ,నదుల అనుసంధానం, పోర్టులను కుడా అనుసంధానం చేస్తామన్నారు.49 బిలియన్ డాలర్ల ఎగుమతులు, రూ.30లక్షల కోట్ల పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు, ఉత్పత్తి వ్యయం తగ్గేలా చర్యలు ఉంటాయన్నారు.విశాఖ నుంచి భావనపాడు వరకు రహదారి నిర్మిస్తామన్నారు.భావనపాడులో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తాం,. ఉత్తరాంధ్రను కుడా పోర్టులు, టూరిజంతో అభివృద్ధి చెందులా కార్యాచరణ ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.ఇంతకు ముందే మంత్రివర్గ సమావేశం నిర్వహించామన్నారు, థింక్ గ్లోబల్లీ,యాక్ట్ గ్లోబలీ నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఒకే సారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రి యల్,క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చామన్నారు. వన్‌ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో వెళ్తున్నామన్నారు, ఉద్యోగం చేయడం కాదన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయన్నారు. రాష్ట్రంలోమాదక ద్రవ్యాలు, డ్రగ్స్, అక్రమ మద్యం, బాదితుల పునరావాసం వంటి తదితర అంశాలపై అధ్యయనం చేయడంతో పాటు సిఫార్సులు చేసేందుకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతెలిపిందన్నారు

## గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పిఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35 వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్, యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది. 2025,26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పిని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కు పెరిగినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి సా.4.56
రేవతి సా.4.19
వర్జ్యం : ఉ.5.48-7.12
దు.ఉ.10.04-10.51 (2) మ.2.45-3.32,
శుభసమయం: ఉ.7.40-8.10,సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**కర్కాటకం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మకరం:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-10Pg3exHMNWJQET.qxd:17-10Pg3exHMNWJQET.qxd 01/01/01 9:10 AM Page 1





## నేడు హర్యానా వెళ్లనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం హర్యానా పర్యటనకు వెళ్లనున్నారు. నయాబ్ సింగ్ సైనీ హర్యానా ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణం చేయనున్నారు. ఆయన ఆహ్వానం మేరకు ఈ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరుకానున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 11 గంటలకు చండీఘర్ చేరుకుంటారు. 12 గంటల నుంచి 2 గంటల మధ్య పంచకుల సెక్టార్ 5లోని దసరా గ్రౌండ్‌కు సీఎం చంద్రబాబు వెళతారు. అక్కడ నయాబ్ సింగ్ సెనీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు నిర్వహించే మీటింగ్‌లో పాల్గొంటారు. తర్వాత రాత్రి 10గంటలకు అక్కడి నుంచి సీఎం చంద్రబాబు బయలుదేరి విజయవాడకు వస్తారు.



## డి.సిఎం ఆదేశాలతో కృష్ణాజిల్లా 44 గ్రామాల్లో నీటి శాంపిల్స్ సేకరణ

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవకర్గంలోని 44 గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు నీటిశాంపిల్స్ సేకరిస్తున్నారు. గుడవాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో మూడు బృందాలుగా అధికారులు శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ మాట్లాడుతూ 44 గ్రామాల్లో తాగునీటి వనరుల నాణ్యతను పరిశీలిస్తున్నామన్నారు. సేకరించిన శాంపిల్స్ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. 17న తేదీ సాయంత్రం వరకు పూర్తి స్థాయిలో రిపోర్టును అధికారులకు అందజేస్తామన్నారు. మూడు ఏడుళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో ఫిల్టర్‌బెడ్లు పూర్తిగా పాడై నీటిని శుద్ధి చేయలేకపోతున్నాయన్నారు. ఫిల్టర్ మరమ్మతులు చేసేందుకు 3.30కోట్ల రూపాయలతో అంచనాలను ఉన్నతాధికారులకు పంపామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ పేర్కొన్నారు.

## సమాజంలో అందర్నీ ఒకటి చేసేది క్రీడలే..

### 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను సచివాలయంలోని రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం అనే ప్రత్యేకమైన క్రీడ వేడుకను నిర్వహించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటలు ఆడడం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, వ్యసనాలు అనారోగ్యకరమైన జీవనశైలి నుండి ప్రజలను బయటకు తీసుకురావడానికి సహాయపడుతుందని, కలిసి ఆటలు ఆడేటప్పుడు అందరూ తమ గుర్తింపులను వదిలి ఆటలో లీనమవుతారని, సామాజిక అవధులను దాటి అందరినీ ఒక్కటి చేసి సమాజంలో సామరస్యాన్ని ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందిస్తుందని ఆటగాళ్లలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టిన యాజమాన్యం

### ఓ ప్రైవేటు కాలేజీలో దారుణం

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు కట్టలేదని సుమారు 30 మంది విద్యార్థులను బుధవారం తెల్లవారుజామున నుంచే రోడ్డుపై నిలబెట్టింది ఓ ప్రైవేటు కళాశాల యాజమాన్యం.విజయవాడనగరశివారుల్లోని కానూరు 100అడుగుల రోడ్డులోని ఓ కార్పోరేట్ కళాశాల స్టూడెంట్స్‌కి సకాలంలో ఫీజు కట్టలేదన్న సాకుతో ప్రిన్సిపాల్ పనిష్మెంట్ ఇచ్చారు, శిక్ష పేరుతో రోడ్డుపై నిలబెట్టించారు.. ఇళ్లకు ఫోన్లు చేసి ఏడుస్తూ తమ పేరెంట్స్ కు సమాచారం విద్యార్థులు సమాచారం అందించారు.. ఒకవైపు చదువుల ఒత్తిడి మరోవైపు ఫీజు కట్టకపోవడంతో అవమానం. పిల్లల గురించి ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు.

# 31న దీపావళి ఆస్థానం, నవంబరు 4న నాగుల చవితి

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 31తేదీ గురువారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరోజు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని



ఆలయ నాలుగు మాఢవీథుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**నవంబర్ 4ననాగులచవితి,˘ ఎద్దశేష వాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నవంబర్ 4వతేదీ సోమవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవా హన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## రైల్వే బోర్డు కీలక విభాగాల సభ్యుల నియామకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో కేంద్ర మంత్రి శాఖ పరి పాలన ప్రధాన కార్యాలయమైన రైల్వే బోర్డులో భారతీయ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ఐఆర్‌ఎంఎస్)కు చెందిన నాలుగు కీలక విభాగాల సభ్యులు, మరో జనరల్ మేనేజర్ పోస్టులకు అర్హులైన అధికారుల నియామకానికి కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రైల్వే బోర్డు ట్రాక్షన్/రోలింగ్ స్టాక్ సభ్యుడిగా బ్రజ్ మోహన్ అగర్వాల్‌ను, మౌలిక సదుపాయాలకల్పన విభాగం సభ్యుడిగా నవీన్ గులా టిని, భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్‌గా హరి శంకర్ వర్మ, మానవ నరుల విభాగం డైరెక్టర్ జనరల్‌గా ఆర్.రాజగోపాల్‌తోపాటు రైల్‌వీల్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా సివి రామన్‌లపేర్లను సూచిస్తు రైల్వే మంత్రిత్వశాఖ చేసిన సిపార్సులను కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

## తిరుమలలో తమిళనాడు మాజీ సిఎం ఓపిఎస్

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడులోని ప్రజలందరికీ మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తమిళనాడు మాజీ సిఎం ఓ.పన్నీర్‌సెల్వం తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎఓ సంధ్యారాణి



**గురజాల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో సంధ్యారాణి హెచ్చరించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో ఆమె పర్య టించారు. గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. దుకాణంలోని స్టాక్, రిజిష్టర్, బిల్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్ప నిసరిగా బిల్లు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలాగే పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అమెరికా టెక్సాస్‌లో రోడ్డు ప్రమాదం: తిరుపతి జల్లా చిట్టత్తూరు యువతి మృతి

## గ్రామంలో విషాదఛాయలు

**తొట్టంబేడు, అక్టోబరు 16 ప్రభాతవార్త:** బతుకుజీవనం కోసం అమెరికాలోని టెక్సాస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లత దంపతుల కుమార్తె దేగపూడి హరితకు 2022 ఫిబ్రవరి 11న కెవిబిపురం మండలం కాళంగి ఆదరం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ పూర్తిచేసిన సాయిచందుతో వివాహం జరిపించారు. మృతిచెందిన హరిత తండ్రి భాస్కర్‌రెడ్డి కెవిబిపురం మండలం అంజూరుపాళెం పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా పని చేస్తున్నాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు పెద్దకుమార్తె హరిత సాఫ్ట్‌వేర్ పూర్తిచేసుకున్న అనంతరం ఉద్యోగాలవేటలో అమెరికాలోని టెక్సాస్ సమీపంలోని హరిత భర్త సాయిచందు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నాడు. భార్య హరిత మరో కొద్దిరోజుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగంలో చేరాల్సి ఉంది. వారం చివరి రోజుల్లో సెలవు కావటంతో హరిత, ఆమె భర్త సాయిచందు, తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామానికి చెందిన న్యాయవాది రమేష్‌నాయుడు కుమారుడు శివ(32). గూడూరుకు చెందిన తిరుమలగోపితో పాటు టెక్సాస్ నుంచి డల్లాస్‌కు



మృతిచెందిన చిట్టత్తూరు గ్రామానికి చెందిన హరిత(ఫైల్)

వెళ్ళి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న హరిత, శివ, గూడూరుకు చెందిన తిరుమలగోపిలు అక్కడికక్కడే మృతిచెందారు. కారును నడుపుతున్న హరిత భర్త తీవ్రంగా గాయపడి కారులో నుంచి మంటలు రావడంతో సాయిచందు తీవ్రగాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఎన్నో ఆశలతో తమ బిడ్డల జీవితాలు ఉన్నతంగా ఉండాలని కాయకష్టం చేసి చదివించి వారిని విదేశాలకు పంపితే అక్కడ బిడ్డలు బాగుంటారనుకుంటే విధి వారిని దూరం చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లతలు శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. తమ బిడ్డలు బాగుండాలనే కోరికతో లక్షలు వెచ్చించి వారిని విదేశాలకు పంపారు. అయితే వారు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబసభ్యుల రోధన వర్ణణాతీతంగా మారింది. తమ బిడ్డల భవిష్యత్తుకోసం అప్పులు చేసి వారిని విదేశాలకు పంపితే విగతజీవుగా మారడంతో వారి ఆర్తనాధాలను ఆపేందుకు ఎవ్వరితరం కాలేదు. ఎదురుగా వస్తున్న కారులో ఇద్దరు మహిళలు మాత్రమే నడిపినట్లు సమాచారం. మృతిచెందిన వారి మృతదేహాలను చేర్చేందుకు రెండురోజులు పడుతుందని సమాచారం. ఏది ఏమైనా అమెరికాలో మనదేశంలోని తిరుపతి జిల్లాకు చెందిన వారు మృతిచెందడంపై పలువురి హృదయాలను కలచివేసింది. కాగా ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డితో పాటు బంగారమ్మ కాలనీ వాసులు భాస్కర్‌రెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## 'గేయ రామాయణాలు' ఆడియో ఆవిష్కరణ



ఆడియో ప్రతిని విడుదల చేస్తున్న శంకరాచార్యులు, గజల్ శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన పోతన విరచిత భాగవంతంలోని 108 ముఖ్య పద్యాలు, కవిత్రయం రచించిన ఆంధ్రమహా భారతంలోని 108 ముఖ్య పద్యాలు, డా.ముకుంద శర్మ వ్రాసిన గేయ రామాయణాల ఆడియోలను ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామి తిరువనంతపురం (కేరళ) పద్మనాభస్వామి ఏకాంత దర్శన అనంతరం వేలాదిమంది భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంకరాచార్య మాట్లాడుతూ సనాతన ధర్మంలోని అతిముఖ్యమైన రామాయణ, భారత, భాగవతాలు తెలుగు అడియోలను ఒకేరోజు ఆవిష్కరించడం అతిగొప్ప ధార్మిక కార్యక్రమం అన్నారు. వీటినీ స్వరపరిచి సందర్భ, తాత్పర్యసహితంగా అందరికీ అర్థమయ్యేలా గానం చేసిన డాక్టర్ గజల్ శ్రీనివాస్ అభినందనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడియో తొలిప్రతులను సిఎల్ రాజాం దంపతులకు, మిజోరామ్ పూర్వ గవర్నర్ కుమ్మనం రాజశేఖర్‌లకు శంకరాచార్య అందించారు.

## నేటి నుంచి జరగాల్సిన నాగార్జున వర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేది)నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ,పిజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు.వాతావరణ పరిస్థితుల అనుకూలించని నేపథ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్,మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని,ఈనెల 27నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్,నాల్గవ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసా గుతాయని పేర్కొన్నారు.అలాగే వాయిదా పడ్డ 1వ,3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రాల కోఆర్డినేటర్లు,చీఫ్ సూపరింటెండెంట్‌లు విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని ఆదేశించారు.

## ఏఎన్యూలో నేటి నుంచి అథ్లెటిక్స్ పోటీలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 35వ దక్షిణ మండల జూనియర్ బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వహణ కార్యదర్శి ఏ.గౌతమ్ కిరణ్ తెలిపారు.బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అథ్లెటిక్స్ పోటీలు వివరాలను ఆయన ప్రకటించారు.ఈనెల 19వరకు జరిగే ఈ పోటీలకు వర్సిటీలోని సింథటిక్ ట్రాక్‌లో నిర్వహిస్తామన్నారు.సౌత్‌జోన్ లోని ఆరు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి అండర్ 14,16,18,20 విభాగాల్లో 848మంది క్రీడాకారులు హజరవుతా రని పేర్కొన్నారు.మొత్తం బాలబాలికలకు 50చొప్పున ఈవెంట్లు నిర్వహిస్తామని వివరించారు.పోటీల నిర్వహణకు 80మంది టెక్నికల్ ఆఫీషియల్స్‌ను నియమించామని, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు కే.విజయ టెక్నికల్ ఆఫీషియల్స్ గా వ్యవహరించి పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు .పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు.క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యు లు కేసినేని శివనాథ్(చిన్ని) పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్, యూనివర్సిటీ విసి ఆచార్య గంగాధర్‌రావు,రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి,రిజిస్ట్రార్ సింహాచలం, వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ పాల్గొంటారని గౌతమ్‌కిరణ్ తెలిపారు.

## ఆత్మకూరు డివిజన్‌లో విస్తృతంగా వర్షాలు

### పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

### సహాయక చర్యల్లో యంత్రాంగం

**ఆత్మకూరు, అక్టోబరు16ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన ఆత్మకూరు డివిజన్‌లో గత రెండు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో పలు ప్రాంతాల్లోని వంకలు, వాగులు పొంగి ప్రవహి స్తున్నాయి. పెన్నా పరీవాహక ప్రాంతాల్లోని ముంపుకు గురయ్యే ప్రాంతాల్లోని కుటుంబాలను పునరావసకేంద్రాలకు తరలించారు. వారికి వసతులను అధికారులు సమకూర్చారు.

అనంతసాగరం, చేజర్ల ప్రాంతంలో జరుగుతున్న పునరావాస కార్యకలాపాలను ఆర్‌డిఓ పావని, డియస్పీ వేణుగోపాల్‌లు పరిశీలించారు. ఈ వర్షాల వలన ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించకుండా డివిజన్ పరిధిలోని అధికార యంత్రాంగం గమంతా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.





నల్లవాగును పరిశీలిస్తున్న డీఎస్పీ వేణుగోపాల్, ఆర్‌డిఓ పావని,తదితరులు

## తిరుమల సమాచారం




## ఎడతెరపిలేని వానతో తిరుమల జలాశయాల్లోకి భారీగా వరదనీరు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు జలాశయాలకు వరదనీరు చేరుతోంది. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తే పరిస్థితి ఉన్న సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుణదేవుడు అల్పపీడనం రూపంలో వర్షాలు కురిపిస్తున్నాడు. గత మూడురోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలకు కొండల్లోంచి వస్తున్న భారీ వరదనీరు జలాశయాల్లోకి చేరుతోంది. బుధవారం సాయంత్రా



నికి తిరుమలలోని పాపవినాశనం డ్యామ్‌కు 122.5ఎల్‌జి నీరు, గోగర్భమ్‌డ్యామ్‌కు 137.5ఎల్‌జి నీరు, ఆకాశగంగ 52.4ఎల్‌జి, కుమారధార ప్రాజెక్టుకు 95.16ఎల్‌జి, పసుపుధారప్రాజెక్టుకు 43.06ఎల్‌జి నీరుచేరింది. 150 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఈ వరదనీరు మరో పదిరోజుల అవసరాలకు సరిపడేలా చేరిందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం వర్గాలు తెలిపాయి. ఇలాగే మరో రెండురోజులు వరదనీరు చేరితే తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా నిండిపోతాయని సమాచారం. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయి 2,894అడుగుల సామర్థ్యం. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14అడుగులు ,ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం , కుమారధార తీర్థమ్‌డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లు ,పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు ఉంది.మళ్ళీ రానున్న రెండురోజులు భారీ వర్షాలు కురిస్తే గురువారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుందనేది సమాచారం. తిరుపతి జిల్లాలో తిరుమలతోబాటు తిరుపతి,ఏర్పేడు, రేణిగుంట, సత్యవేడు, గూడూరు, తడ, సూళ్ళూరుపేట.నాయుడుపేట ప్రాంతాల్లో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో రోడ్లన్నీ, కాలనీలు జలమయంగా మారాయి.



## పరవళ్లు తొక్కుతున్న కపిలతీర్థ జలపాతం

### వరదనీటి ఉధృతితో భక్తుల స్నానాలు రద్దు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలసి వరదనీరు మాల్వాడిగుండం మీదుగా పవిత్రమైన శైవాలయం కపిలతీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరఒళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా కపిలతీర్థంలో పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వెళ్లకుండా నియంత్రిస్తున్నారు.

## జనవరి సేవా టిక్కెట్లు 19న విడుదల

### 21న ఆర్జితసేవా టిక్కెట్లకు పేర్లు నమోదు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరు మల తిరుపతి దేవస్థానం రానున్న 2025 జన వరి నెలకు ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశదర్శ నాలు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరి నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ శనివారం ఉదయం 10గం టలకు విడుదల చేస్తుండగా 21వతేదీ ఉదయం 10గంటల వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు ఈనెల 21వతేదీ నుండి 23 మధ్యాహ్నం 12గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి. ఇక వర్చువల్ ఆర్జితసేవల్లో కల్యా ణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కరణ సేవల టిక్కె ట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తోంది. అంగప్రదక్షణ టోకెన్లను 23వ తేదీ ఉదయం 10గంట లకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు జనవరినెలకోటా ఆన్‌లైన్ లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు ! punjab national bank ...the name you can BANK upon!

జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డి-కా-పూల్, హైదరాబాద్-500004.
ఫోన్: Tel-040-24475118 ఈ-మెయిల్: zohydsec@pnb.co.in

టెండర్ నోటీసు

పంజాబ్ నేషనల్ బ్యాంక్, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (రెగ్యులేషన్) చట్టం, 2005 ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ లైసెన్స్ పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నుండి హైదరాబాద్ జోన్‌లో ఉన్న బ్రాంచ్‌లు / కరెన్సీ చెస్ట్‌ల కోసం క్యాష్ వ్యాన్‌ల సేవలను అందించడానికి టెండర్‌ను ఆహ్వానిస్తుంది. పని అంచనా వ్యయం రూ. 4.23 కోట్లు; EMD: రూ. 8.46 లక్షలు; టెండర్ ధర రూ. 2,950 (incl. GST @ 18%). దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ 06.11.2024 సా॥ 15:30 గంటల వరకు. వివరాల కోసం, మా వెబ్‌సైట్ https://pnbindia.in ని సందర్శించండి. పైన పేర్కొన్న పనుల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఇదే వెబ్ సైట్లో తెలియజేయబడతాయి, మా వెబ్‌సైట్ https://pnbindia.inలో మాత్రమే విడుదల చేయబడుతుంది, దీనిని ఉద్దేశించిన బిడ్డర్లు తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు.
ఆసక్తిగల బిడ్డర్లు తమ దరఖాస్తును నిర్దేశిత ఫారమ్‌లో నిర్దేశిత పత్రాలతో పాటుగా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డికాపూల్, హైదరాబాద్ - 500004 చిరునామాకు చేరుకోవాలి.
తేదీ: 17.10.2024 , ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వడోదరా
(భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ అధీనంలోని జాతీయ ప్రాధాన్యత గల సంస్థ)
బ్లాక్ నం.9, C/o ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్, సెక్టార్ 28
గాంధీ నగర్, గుజరాత్-382028 / URL: www.iiitvadodara.ac.in

Ph.D (ఫుల్ టైమ్ మరియు పార్ట్ టైమ్) ప్రోగ్రాంకు ప్రవేశానికి ప్రకటన

Ph.D ప్రోగ్రాం (వింటర్ 2024-25) ఈ క్రింది స్పెషలైజేషన్ ఏరియాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి:
ఇంజనీరింగ్ (CSE & ECE): క్రిప్టోగ్రఫీ, ఇన్ఫర్మేషన్ & సైబర్ సెక్యూరిటీ, IoT, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటాసైన్స్, ఇమేజ్ & వీడియో ప్రోసెసింగ్, AR/VR, కంప్యూటేషనల్ మ్యూజిక్, VLSI డిజైన్ మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్, నానో ఎలక్ట్రానిక్స్, వైర్‌లెస్ కమ్యూనికేషన్స్, వైర్‌లెస్ సెన్సర్ నెట్‌వర్క్స్, సిగ్నల్ ప్రోసెసింగ్ ఫర్ కమ్యూనికేషన్, 5G/6G కమ్యూనికేషన్స్ మరియు CSE & ECEలో సంబంధిత ఏరియాలు.
సైన్సెస్: క్వాంటమ్ సిస్టమ్‌లు, ఫిజిక్స్ ఆఫ్ సెమీ కండక్టర్ డివైసెస్, క్రిప్టోగ్రఫీ, ఆల్జీబ్రా.
హ్యూమానిటీస్: సైన్స్ టెక్నాలజీ మరియు సొసైటీ స్టడీస్.
గేట్ & నాన్-గేట్ అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులు.
చివరి తేదీ, అర్హత, ఎంపిక విధానం, ఫీజులు & అసిస్టెంట్‌షిప్ మరియు ఎక్కువ వివరాలకు మరిన్ని http://pgadmissions.iiitvadodara.ac.in వద్ద వీక్షించండి.
CBC 21346/12/0008/2425

వార్త

సాహిత్యం ఆకస్మాత్తుగా లభించదు.
తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.

-అబిగైల్ అడమ్స్

# ప్రమాద 'భారం' తగ్గదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు, వేల సంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్నిసమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఏ మాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో, వీర స్వర్గమో అన్నట్లు దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవై ఒక్కవేల రోడ్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాల్లో లక్షాఅరవై ఎనిమిది వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే దాదాపు పన్నెండు శాతం ప్రమాదాలు పెరగగా మరణాలు తొమ్మిదిన్నర శాతం పెరిగాయి. గత యేడాది మరింతగా పెరిగి మరణాల సంఖ్య గతంలో ఎన్నడూలేని విధంగా ఎగబాకాయి. 2022లో రహదారి ప్రమాదాలలో జాతీయ రహదారులపైనే ముప్పైమూడు శాతం ప్రమాదాలు జరిగాయి. వాటిలో ముప్పైఆరు శాతం మరణాలు రహదారులపైనే చోటు చేసుకుంటున్నాయి. ఇక 2022లో 72 శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా 70 శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమయ్యాయని అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు ముప్పైఐదేళ్ల లోపు ఉన్నవారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిల్లో మూడోవంతు ద్విచక్ర వాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మంది ఉంటున్నారు. ఆటోరిక్షాల వల్ల కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, అరవైవేల మందికిపైగా గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో లక్షాయాభైవేల మంది ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో జరిగిన దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఘటనలో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణానాతీతం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామా లకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడి కక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి నోచుకోని వారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాలకు బలైపో తున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టనపెట్టుకుంటున్న ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమో ననిపిస్తున్నది. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నోయేళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు కేంద్రప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా శాఖ మంత్రి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతాట్రాఫిక్ నియంత్రణ బోర్డును జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్ నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చినవారిని, ప్రమాదానికి గురై రోడ్డుపై కొట్టుమిట్లాడుతున్న వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించిన వారికి ప్రోత్సాహకాలుఇవ్వాలని నిర్ణయించారు. వాస్తవంగా 2020 నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది. అయినా ఆ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఈ ప్రమాదాలు మరింత పెరిగి మృతులు, క్షతగాత్రుల సంఖ్య అందుకోలేనంత స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. మద్యం సేవించి మరణాలకు కారకులైన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.



ఆర్థర్ మిల్లర్

# ప్రజావాక్కు



## కెనడాతో భగ్గుమన్న దౌత్యం

సిక్కు వేర్పాటువాది, ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌హత్యోదంతం తాజాపరిణామాలు ఒక్కసారి భారత్, కెనడా దౌత్య సంబంధాల్లో మంటలు రాజేశాయి. నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరు చేర్చడంతో భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి అందుకు నిరసనగా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించి అక్టోబర్ 19లోపు దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. కెనడాలో ప్రవాస భారతీయులపై తరచుగా దాడులు జరుగుతున్నాయి. అక్కడి హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యలపై స్పష్టమైన ఆధారాలతో భారత్ ఫిర్యాదు చేస్తున్నా ఖలిస్తాన్ తీవ్రవాదుల రాజకీయ మద్దతున్న కెనడా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేందుకు నిరాకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రుజువు కాని నేరానికి శిక్ష

వేరే దేశాలలో ఏమోకాని మనదేశంలో మాత్రం నేరం చేశారనేనెపంతో ముందుగా జైళ్లలోవేస్తారు. ఆ తరువాత పనిని కోర్టులు ఏళ్ల తరబడి వాయిదాల మీద వాయిదాల వేసుకుంటూ వచ్చి ఎప్పటికో తీర్పులు చెబుతాయి. చిన్న నేరానికి ఏ రెండేళ్ల శిక్ష పడిందనుకుందాం. కానీ అప్పటికే ఎన్నో ఏళ్ల కారాగారవాస శిక్షను అనుభవిస్తాడు. ప్రొఫెసర్ సాయిబాబా విషయంలో ఇదే జరిగింది. పదేళ్ల కారాగారశిక్షను అనుభవించాక నిర్దోషిగా కోర్టువారు విడిచి పెట్టారు. న్యాయం చెప్పడానికింత జాప్యమా! ఈ సూత్రాలు న్యాయస్థానాలకు, ప్రభుత్వాలకు తెలియనివి కాదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## కక్షసాధింపు తగని పని

తప్పు చేసినవారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. కఠినంగ శిక్షించాలి. అంతేకాని తమకు గిట్టని వారు పదవిలో ఉన్నారనే కోపంతో ఏ తప్పు చేయకపోయినా వారిపైదర్యాప్తు సంస్థలని ఉసిగొల్పడం విచారణల పేరిట వేధించడం, నెలల తరబడి జైళ్లలో ఉంచటం, ప్రజల నుంచి దూరం చేయడం సరికాదు. ఇంత చేసి వీరు సాధించింది ఏంటి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఎంఎంటిఎస్‌ల సంఖ్యను పెంచాలి

సామాన్యులకు అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గం ఎంఎంటిఎస్. ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టే ఈ రైళ్లు నగర ప్రజల జీవితంలో భాగం అయ్యాయి. మరి అంతటి గొప్ప రవాణా వ్యవస్థను రైల్వే అధికారులు తగ్గించడం భావ్యం కాదు. నిత్యం నగరంలో ఎందరో ఉద్యోగులు చాలా సౌకర్యంగా చవకగా ఉండే ఈ ఎంఎంటిఎస్‌లను వినియోగిస్తున్నారు. అటువంటి తరుణంలో వీటి రవాణా కుదించడం సరైన వేళకు రాకపోవడం నగర ప్రయాణికులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా మహిళలకు ఎంతో భద్రతాపరంగా అందుబాటులో ఉన్న ఈ రైళ్ల సంఖ్యను పెంపొందించాలి. అందుకు కొంత మేర ఛార్జీలు పెంచినా ప్రయాణీకులకు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ రెండు దశాబ్దాలుగా వీటిపై ఆధారపడిన నగర ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేలా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భయం గొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏ వార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైన అభాగ్యుల ఫొటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కనీసం పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలం చెల్లిన వాహనాలు, పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో సెల్ రైడింగ్ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## అధ్వాన్నంగా మారిన జాతీయ రహదారి

హన్మకొండ జిల్లా నుండి మంచిర్యాల వరకు గల జాతీయ రహదారి గోతుల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఇసుక లారీలు కూడా ప్రయాణించడం వల్ల రోడ్డు కంకర తేలి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రోజుకు అనేక ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మనవి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మన రైతులకు 'సాంకేతిక స్వాతంత్ర్యం' వచ్చేదెప్పుడు?

***భారత వ్యవసాయం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు. రైతులు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది.***

**చెంగల్ రెడ్డి**

రైతులు ప్రతినిత్యం సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రైతులకు స్వతంత్రం వచ్చింది కానీ విముక్తి రాలేదు. వ్యవసాయం ప్రారంభించిన ప్రతి సంవత్సరం పంట ఎదుర్కొనే సమస్యలు రుణాల కొరత, విత్తనాల నాణ్యత, పురుగుమందులు, ఎరువుల ధరలు, సలహా ఇచ్చేవారు లేకపోవడం, కూలీలు అందుబాటులో ఉండకపోవడం, మార్కెట్లో మోసాలు, అధిక ఖర్చులు, తక్కువ ధర ఇవన్నీ చూస్తే రైతుకి తను ఎంత కష్టపడినా అభివృద్ధి లేదు, ఆదాయం లేదనేటువంటి విషయం అర్థమైపోతుంది. దానితో వైరాగ్యం వస్తుంది. బిడ్డలకు ప్రతినిత్యం బోధించేది చదువుకో పట్టణాలకు వెళ్లిపోయి ఉద్యోగం చేసుకోఅని. కారణం గత 30సంవత్సరాలలో ఉత్పత్తి పెరగలేదు. రాజకీయ నాయకులు హామీలు, ఉద్యోగులు వలన కష్టం తగ్గటంలేదు. లాభం కలగటం లేదు. ఎంతకాలం ఇలా కష్టపడాలో అనేటువంటి బాధకు అంతులేకుండా ఉంది. పరిష్కారాలు ఉన్నాయి. కానీ రైతులు సొంతంగా తెలుసుకునే దానికి అవకాశం లేదు. వాళ్లకి సంఘాలులేవు. కేంద్రప్రభుత్వ విధాన లోపాలు, మార్కెట్ మోసాలు, విదేశాల్లో అభివృద్ధి, రైతులకు చెప్పే దిక్కులేదు. దీనివలన రైతులకు ఈ నిరాశనిస్పృహలు ఎక్కువవుతున్నాయి. నీరు, కరెంటు, ఎరువులు, రుణాలు ఇస్తున్నామని పాలకులు చెప్తున్నారు కానీ రైతులెందుకు ఎవరికి లాభం రావడం లేదు. ప్రతి ఐదు సంవత్సరాలకు అప్పులు పెరిగిపోతున్నాయి. రైతు సాధికార సంస్థలైన పంచాయతీరాజ్, నీటికీరువా సంఘాలు, సహకార సంఘాలు మార్కెట్ కమిటీలు అన్నింటిని రాజకీయాలు నిర్వీర్యం చేశాయి. అన్ని రంగాలలో ప్రపంచస్థాయికి చేరిన భారత దేశం వ్యవసాయరంగంలో అట్టడుగున ఉన్నది. భారతదేశంలో 2004లో హెక్టారుకు పత్తి ఉత్పత్తి 446 కిలోలు, 2024లో 470కిలోలు. చైనాలో 2004లో హెక్టారుకి 496 కిలోలు, 2024లో ఉత్పత్తి 1990 కిలోలకు పెరిగినది. మొక్కజొన్న భారతదేశంలో హెక్టారుకు 6100 కిలో, అమెరికాలో 11వేల కిలోలు, సోయాబీన్ మనదేశంలో హెక్టారుకు 1200వేల కిలోలు, బ్రెజిల్ దేశంలో 3600 కిలోలు. అమెరికా, బ్రెజిల్ చైనాలో అధిక ఉత్పత్తికి కారణం కేవలం అధిక ఉత్పత్తి రోగ నిరోధక మార్పిడి విత్తనాలు. అమెరికాలో 2002 సంవత్సరం నుండి మొక్కజొన్న, సోయా, టమాటో, ఆపిల్, బంగాళాదుంప తదితర అనేక పంటల ద్వారా రైతులు లాభాలు పొందగలుగుతున్నారు. భారత ప్రభుత్వం 2007 సంవత్సరం అమెరికా, బ్రెజిల్ దేశాలలో అక్కడి రైతులు పండించిన జన్యుమార్పిడి తిండి పదార్థాలను భారతదేశంలోకి దిగుమతికి అనుమతించింది. భారత ప్రభుత్వం జన్యుమార్పిడి వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందచేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉంది. కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం భారత రైతుల అతిముఖ్య సమస్య. వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయడంలో కేంద్రప్రభుత్వం కనీస ఫలితాలను సాధించలేకపో



యింది. అమెరికా, చైనాలో పంటలలో దాదాపు 70 శాతం ప్రాసెసింగ్ చేయగలిగారు. భారత్‌లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే. రైతులు 75 సంవత్సరాల నుంచి పార్లమెంట్‌కు, అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ప్రతినిత్యం వాళ్లు ఎదుర్కొనే సమస్యలలో ఎటువంటి మార్పులు లేవు. పంటకు రోగం వస్తే షాపు యజమాని చెప్పినట్లు మందులు కొడతారు. కానీ వ్యవసాయ అధికారి దగ్గరకు వెళ్లి సలహా తీసుకోరు. ఎందుకంటే వాళ్లకు వ్యవసాయ అధికారి మీద నమ్మకం లేదు. దానికి కారణం ఆ వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండరు. యాభై సంవత్సరాల క్రితం మార్కెట్ చట్టం చేశారు. యార్డులు కట్టారు కానీ అందులో రైతులకు ప్రమేయం లేదు. రైతులు ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ నడుపుతారు కానీ యాభై సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న పార్టీ నాయకుడిని చైర్మన్‌గా మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులో కూరగాయలు పండ్ల విషయంలో 25 నుంచి 30 శాతం కమిషన్లు ఉంటాయి. ధరలను కట్టుబాటు చేస్తారు. ఇది రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు తెలుసు. కానీ ఎవరు దీని విషయం మాట్లాడరు. రైతులకు ఏజెంట్లు చేసే మోసం తెలుసు కానీ అదుపు చేసే శక్తి లేదు. అలాగే పెట్టుబడి ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్, బాడుగ, కూలీలు ప్రతి సంవత్సరం అధికమవుతున్నాయి. ఖర్చుకు తగిన ధర రాదు. ప్రభుత్వం ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పుధాన్యాల కనీస మద్దతు ధరలు ప్రకటించింది. కానీ మద్దతు ధరల ప్రకారం వ్యాపారులు, పరిశ్రమలు ఎగుమతిదారులు కచ్చితంగా కొనుగోలు చేయాలని కేంద్రప్రభుత్వం చట్టం చేయలేదు. రైతుల ధరలను ఎక్కువ కానీవ్వకుండా ఎగుమతులను నిలిపివేసి దిగుమతులు చేసి ధరలను అదుపు చేస్తుంది. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో రైతులు పంటల వారి సంఘాలుగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఎంత పంట అవసరం. ఆహారానికి, పరిశ్రమలకు, ఎగుమతులకు అని ప్రభుత్వం, వ్యాపారస్తులు, శాస్త్రవేత్తల సలహాల మేరకు నిర్ణయిస్తారు. అధిక పంట పండించకుండా రైతుల భూములు సాగు నిలిపివేయడానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా పంటవారి సంఘాల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. భారత వ్యవసాయం అంతర్జాతీయస్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు. రైతులుఅంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది. ●

# పేదరిక అగ్నికి ఆజ్యం పోస్తున్న విపత్తులు!

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీలు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్‌సహారా ఆఫ్రికావాసులు అధికశాతం పేదరికం అనుభవిస్తున్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది. 1987లో జోసఫ్ వ్రెసిన్స్కి చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17అక్టోబర్ రోజున ప్రతి యేటా 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం' పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం 2024 థీమ్‌గా 'శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి సామాజిక, వ్యవస్థీకృత దుర్వినియోగాలకు అంతం పలుకుదాం' అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించుట జరుగుతున్నది. పేదల దుస్థితిని సానుభూతితో ఆకళింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస బాధ్యత అవుతుంది. 2015లో ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు



ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణీ, వైద్యసదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వచర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు. అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు)ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్ద కాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబిలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. ఇండియాలోని ఒక శాతంగా ఉన్న ధనవంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మనదేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌలిక వసతులలేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడీ, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, పనుల కల్పన, వృధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్ లీహుడ్ మిషన్, ప్రధాన మంత్రి కౌషల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజనలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలుచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు (సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహార లోపం (61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం (12.5 మిలియన్లు) బాలల అవిద్య (25శాతం)బాల్య వివాహాలు (44.5 శాతం) హెచ్ఐవి-ఎయిడ్స్ (2.7మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచితవిద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు. గత దశాబ్దకాలంలో విపత్తులవల్ల పేదలు అదనంగా143-163మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహార పదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం, ఆహార కొరత ఎదురు కావడం, నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యంతగ్గడం విధిగా జరగడం చూశాం. వాతావరణ ప్రతికూలమార్పులు, విపత్తులు, కరవులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు తీవ్రంగా ప్రభావితం కావడం సర్వదా సహజంగా జరుగుతున్నది. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టంకట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం. ●

# ఆన్‌లైన్ గేమింగ్‌లో కరిగిపోతున్న పిల్లల భవిత

**మేకిరి దామోదర్**

విస్తృత రూపంలో సమాజమే, సూక్ష్మ రూపంలో బడి. ఆ తరగతి గది రేపటి పరిపూర్ణ వ్యక్తిత్వం గల పౌర సమాజాన్ని తయారు చేసే విజ్ఞాన కర్మాగారం. ఇల్లు-బడి బాల్యానికి బంగారుభవిష్యత్తును అందించే కేంద్రాలు. ఇంట్లో, బడిలో, సమాజంలో ఆధునిక పరికరాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అతిగా చూస్తున్న అమెరికా, స్వీడన్ బాలలు మేధో పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్నారు. అలాగే పుస్తక పఠనం మీద అధికంగా ఆధారపడిన ఇటలీ, హంగరీ దేశాల బాలల ప్రజ్ఞ చాలా మెరుగ్గా ఉందంటున్నారు ప్రొఫెసర్ మోనిక రోజన్. నూతన టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సద్వినియోగం చేసుకోవచ్చు. దుర్వినియోగ మూ చేసుకోవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ల మాయలో పడి తమ విలువైన కాలాన్ని, సహజ మేధస్సుతో ఆలోచించే స్పృహను కోల్పోతున్నారు. అంతేకాదు?యువత, పెద్దలు, ఆడ, మగ, వృద్ధులు అనే తేడాలేకుండా ఈ ఆధునిక పరికరాల వినియోగం శృతిమించడంతో సమాజం మానసిక సమస్యలతో అనారోగ్యం పాలవుతుంది. పిల్లలను చదువు నుండి కుటుంబం నుండి దూరం చేస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను కట్టడి చేయకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ తర్వాత 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టే' అవుతుంది. పిల్లలు ఫోన్ ఉంటేనే అన్నం తింటారు. చెప్పిన మాట వింటారు. ఆన్‌లైన్‌లో ఆడుతూనే గంటలకు గంటలు గడిపేస్తుంటారు. లేదంటే ఏడుస్తుంటారు. చివరికి ఆఏడుపు ఆపాలన్నా ఫోనుతోనే సాధ్యం అనే స్థాయికి నేటి పిల్లల పరిస్థితి దిగజారింది. చదువుతో సంబంధం లేకుండా అందరూ దీనిబాధ్యులే, బాధితులే. ఈ ఆధునిక మానసిక దౌర్భాగ్యంతో పిల్లలు సహజమేధస్సుతో ఆలోచించే సృజనాత్మకత, వినూత్నత కోల్పోతున్నారు. పిల్లలు ఫోనేలోకం, ఆన్‌లైన్ ఆట లేనిదే పూట గడువదనేలా తయారయ్యారు. ఆన్‌లైన్ గేములలో తుపాకులతో కాల్చేసే విధ్వంసకరమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. కొట్టుకోవడం, చంపుకోవడమే లక్ష్యంగా ఉండే ఆటల మూలంగా ఆ చిన్నారుల మనసులు ప్రతికూల ఆలోచనలతో నిండిపోతున్నాయి. పబ్జీ, బ్లూవెల్ లాంటివైతే మరణాలకు కారణం అవుతున్నాయి. ఇలా ఫోన్లకు బానిసైన పిల్లలసంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. మితిమీరి ఫోన్లకు బానిసలైన వారంతా పెద్దయ్యాక బెట్టింగు, ఇతర చెడువ్యసనాలకు లోనవుతారనే నిపుణుల సూచనలను తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పట్టించుకొని తక్షణమే ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలి. దీనికి బానిసలుగా పిల్లలు, యువకులు, పెద్దలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఫోన్ వినియోగం పెరిగిపోయి సమాజం గాడి తప్పుతుంది. చదువుకున్న వారు అనే తేడా లేనేలేదు. ఫోన్ అతిగా వాడడంవల్ల జరిగే దుష్పరిణామాలు తెలిసిన వారు కూడా ఈ ఆన్‌లైన్ గేమింగ్ వేధింపుల నుండిపిల్లల్ని దూరం చేయలేకపోతున్నారు. విపరీతమైన ఫోన్ వాడకంతో రేపటి భావితరం 'మానసిక, శారీరక సమస్యల పౌర సమాజం'గా పరిణమించనుంది. ఇలా పిల్లల భవిష్యత్తుతో ఆటాడేస్తున్న ఆన్‌లైన్ గేమ్‌లను సమూలంగా కట్టడి చేయాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణపై అధ్యయనం చేసి పొంచి ఉన్న తీవ్ర పరిణామాలనుండి బయటపడేయడానికి మన దేశంలోని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక కమిటీని నియమించింది. ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వ విశ్రాంత ఐఎఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్లను నియమించింది. తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ ఆథారిటీ ఈ సంస్థ దీని ప్రభావం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని రాష్ట్రాన్ని అప్రమత్తం చేసింది. కట్టడిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. దీని ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థను నిషేధించినట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ చేసిన ప్రాథమిక సర్వేలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న దాదాపు రెండులక్షల మంది విద్యార్థులపై సర్వేనిర్వహించగా వారిలో 20 శాతం మంది ఆన్‌లైన్ గేములకు, సామాజిక మాధ్యమాలకు బానిసలు అయ్యారని తెలిసింది. సర్వేకోసం పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, యాజమాన్యాల సహకారం తీసుకున్నారు. ఆన్‌లైన్ గేములు ఎక్కువగా ఆడుతున్న విద్యార్థులకు కంటిచూపు సమస్యలు వచ్చాయని 67 శాతం మంది ఉపాధ్యాయులు చెప్పారు. బానిసైన విద్యార్థుల తెలివితేటలు, చురుగ్గా ఆలోచించడం బాగా తగ్గిందని 74శాతం మంది వెల్లడించారు. ఈ అధికారులు నిర్వహించిన సర్వేలో ప్రత్యేకించి ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విద్యార్థుల్లో గతఐదుయేళ్లుగా ఎక్కువవుతూ వస్తోందని, ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో లేకపోతే పిల్లల మానసిక స్థితి ఆందోళనకరంగా మారుతుందని చెప్తున్నారు. విద్యార్థుల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. వారి ప్రస్తుత దినచర్యపై ప్రత్యేక పర్యవేక్షణ చాలా అవసరం. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు వచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాల్సి ఉంది. విద్యార్థులకు మంచిఅలవాట్లు అలవడేలామనస్తత్వ శాస్త్ర నిపుణులు, మానసిక వైద్యుల సహాయాన్ని తీసుకొని కౌన్సిలింగ్ చేయించాల్సిన అవసరం ఎంతో ఉంది. మన రాష్ట్రంలో అనుమతిలేని ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను రద్దు లేదానియంత్రించాలి. ప్రభుత్వం ఆమోదించిన గేమ్‌లేమార్కెట్లోకి వచ్చేలా చూడాలి. ఎక్కడైనా అతిక్రమించినట్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ సమస్యలు, ఆన్‌లైన్ వ్యాపారాలమూలంగా రాష్ట్రంలో దేశంలో పిల్లలు, యువత ప్రాణాలు కోల్పోతున్న దుష్పరిణామాలను చూస్తున్నాం. ఈ పెనుముప్పు నుంచిబాల్యాన్ని కాపాడుకోవడం కోసం చైనా, జపాన్ తరహాలో తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమష్టి బాధ్యతతో వెంటనే నియంత్రణా చర్యలుచేపట్టాలి. విద్యార్థుల మానసిక భద్రత, భరోసా కోసం తల్లిదండ్రులు, ప్రభుత్వాలు సామాజిక మానసిక నిపుణుల సూచనలు పాటిస్తూ రేపటి ఆరోగ్యవంతమైన సమాజం కోసం నేటి పిల్లల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతోఉంది. ●



# విజయవాడ వార్త

## ప్రభుత్వ రాయితీ సరుకులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి : జెసి నిధి మీనా

**నందిగామ అక్టోబరు 16 ప్రభాతవార్త:** ప్రభుత్వ రాయితీపై ఇస్తున్న సరుకులను వినియోగదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు. నందిగామ రైతు బజార్లో ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న ఉల్లి టమాట ఆయిల్ ప్యాకెట్ల ప్రత్యేక కౌంటర్లను ఆకస్మికంగా జాయింట్ కలెక్టర్ నిధి మీనా బుధవారం అధికారులతో కలిసి తనిఖీలను నిర్వహించారు. ఈ



సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న ఆయిల్ ప్యాకెట్లపై మ్యానుఫ్యాక్చరింగ్ డేటు ఎంఆర్పి చూసుకున్న తర్వాతనే దిగుమతి చేసుకొని ప్రత్యేక కౌంటర్లో అమ్మకాలు జరపాలని రైతు బజార్ ఎస్టేట్ అధికారికి జెసి సూచనలు చేశారు. రైతు బజార్లో పలు కూరగాయ షాపులలో నాణ్యత, కూరగాయల రేట్లు తూకాలు పరిశీలనపై పలువురు మహిళలతో పాటు వినియోగదారులను అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ నిధి మీ నా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమెతోపాటు ఆర్డీవో బాలకృష్ణ తహసీల్దార్ సురేష్ బాబు పిడిఎస్డిటి రామ్మూర్తి రెడ్డి, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవి కుమార్ పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తును నిర్వహించాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,అక్టోబరు 15,ప్రభాతవార్త:** ఈ నెల 22,23తేదీలలో విజయవాడ పున్నమిఘాట్,బబ్బూరి గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 కార్యక్రమంలో అందరినీ సమన్వయం చేసుకుంటూ పటిష్ట బందోబస్తును నిర్వహించాలని సిటీ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు అధికారులు,సిబ్బందికి సూచించారు. ఆయన



బుధవారం పున్నమిఘాట్,బబ్బూరి గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. వివిపి గ్యాలరీ,పబ్లిక్ గ్యాలరీ,వివిధ గ్యాలరీల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై,డెలిగేట్స్,వివిపిలు,సామాన్య ప్రజలు కార్యక్రమాన్ని వీక్షించే క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసే భద్రతా ఏర్పాట్లపై,వారి వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపిలు ఏబిటిఎస్ ఉదయరాణి,కృష్ణమూర్తి నాయుడు,ఏడిసిపిలు,ఏసిపిలు,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలుగా నల్లనాగుల అరుణ

**కంచికచర్ల అక్టోబరు 16 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల సమైక్య నూతన అధ్యక్షురాలుగా నల్లనాగుల అరుణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపిఎం శ్రీనివాస్ తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల వెలుగు కార్యాలయంలో ద్వాక్రా గ్రూపు గ్రామ సమాఖ్య పాలకవర్గం మహిళలతో సభా సమావేశం నిర్వహించారు. కంచికచర్ల మండల సమైక్య నూతన అధ్యక్షురాలుగా నల్లనాగుల అరుణ, మరియు మండల సమాఖ్య సెక్రెటరీ గా వెలగ అమల, మండల సమైక్య కోశాధికారి గా షేక్ పాషియ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపిఎం తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల సమైక్య అధ్యక్షురాలు గా బాధ్యతలు చేపట్టిన నల్లనాగుల అరుణ మాట్లాడుతూ నేనే చేసిన సేవలను గుర్తించి మండల సమైక్య అధ్యక్షురాలుగా బాధ్యతలను అప్పగించిన నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అన్నకు మరియు కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల సమైక్య అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన నేను నా పై ఉంచిన నమ్మకంతో ద్వాక్రా గ్రూపులోని ప్రతి ఒక్క మహిళలకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, ద్వాక్రా గ్రూపుల బలోపేతానికి కృషి చేస్తానని సాయంత్రం అనగా సభ పూర్వకంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెలుగు సమైక్య అధ్యక్షురాలు మరియు నూతనంగా ఎన్నికైన వారిని వెలుగు సీ సీ లతో పాటు పలువురు ద్వాక్రా మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు ప్రవంతి, సుమతి, శేషారాణి, యశోద పలువురు ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఎ కొండూరులో పల్లెపండుగ -పంచాయితీ వారోత్సవాలు

**ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు 17న గురువారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా విస్తృతంగా పర్యటించి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని ఎ కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. ఎ కొండూరు మండలం ఎ కొండూరు గ్రామంలో గురువారం ఉదయం 8 గంటలకు, మళ్లీయా తండా గ్రామంలో 8.30 గంటలకు, ఎ కొండూరు తండా గ్రామంలో 9.15 గంటలకు, కుమ్మరికుంట్ల తండా గ్రామంలో 9.30గంటలకు రేపూడి తండా గ్రామంలో 9.45 గంటలకు, మాధవరం గ్రామంలో 10.30 గంటలకు కృష్ణారావుపాలెం గ్రామంలో 11.45 గంటలకు, కేశ్యతండా గ్రామంలో 1 గంటకు చీమలపాడు గ్రామంలో 1.45 గంటలకు, పెద్ద తండా గ్రామంలో మధ్యాహ్నం 2.15 గంటలకు, రామచంద్రాపురం గ్రామంలో 3.15 గంటలకు కోడూరుతండా గ్రామంలో సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొని సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని గద్దె కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని గద్దెకృష్ణారెడ్డి కోరారు.

## సంభవ్ హ్యాకథాన్ 2024 ప్రారంభించిన అమెజాన్

**గుంటూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఈ-కామర్స్ లో భారతీయ చిన్న మధ్యస్థ వ్యాపారాల కోసం నెక్స్ట్ జెన్ టెక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సంభవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. భారతదేశంలో జరిగే ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు ఐదవ ఎడిషన్‌ను అమెజాన్ సంభవ్ 2024కి లీడ్ అప్‌లో భాగంగా దేశమంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తోంది. ఇందుకోసం స్టార్టప్ ఇండియా, డిపిఐఐటి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్‌తో అమెజాన్ భాగస్వామ్య కుదుర్చుకుంది.

## ఒమేగా కాన్సర్ హాస్పిటల్లో కేర్ క్లీనిక్ మరియు మేనేజ్‌మెంట్ సెంటర్

**గుంటూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** గుంటూరు మెహర్‌నగర్‌లోని ఒమేగా కాన్సర్ హాస్పిటల్లో కొలొస్టమి కేర్ క్లీనిక్ మరియు పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను ఒమేగా కాన్సర్ హాస్పిటల్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ మరియు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంజి నాగ కిషోర్ ప్రారంబించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ "కొలొస్టమి మరియు దీర్ఘకాలంగా నొప్పి సమస్యలను ఎదుర్కొంటున్న రోగుల కోసం ప్రత్యేకమైన సదుపాయాలను అందించడానికి ఈ నిర్వాహణ కేంద్రాన్ని ప్రారంభించామని, ఈ క్లీనిక్ ద్వారా సాధారణంగా తీసుకునే మందుల నుంచి ప్రత్యేక



చికిత్స వరకు అన్ని రకాల నొప్పి నిర్వాహణ చికిత్సలు అందిసున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు హాస్పిటల్ నిర్వాహణ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ టైజర్

**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పండుగ ఉత్సాహానికి మరింత సంతోషం జోడిస్తూ టొయోటా క్లిరోస్కర్ మోటార్ (టికెఎం) తమ అత్యంత ప్రజాధరణ పొందిన మోడల అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ ప్రీమియంనెస్‌ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడింది. ఈ పరిమిత ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఎ) ప్యాకేజీతో వస్తుంది.

## ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షునిగా సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఉభయ కృష్ణా, ఎన్టిఆర్ జిల్లాల్లో సీనియర్ నాయకునిగా, పోరాట పటిమ కలిగివున్న నేతగా పేరుపొందిన మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభానును ఎన్టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయం నుండి జనసేన అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పి హరిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు విడుదలచేశారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఈమేరకు నిర్ణయం తీసుకున్నారని, విశేష అనుభవం కలిగివున్న ఉదయభాను పార్టీ కార్యక్రమాలను జిల్లాలో మరింత ముందుకు తీసుకువెళతారని, అందుకు ఆయన అనుభవం దోహదపడుతుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఉదయభానుకు శుభాభివందనలు తెలిపినట్లు వివరించారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం


**నందిగామ అక్టోబరు 16 ప్రభాతవార్త:** గ్రామల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ధ్యేయమని నందిగామ జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలంలోని రాఘవాపురం కమ్మవారిపాలెం, పల్లగిరి, గ్రామాలలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట నియోజకరవ్గ పరిధిలోని నందిగామ మండలంలోని గోళ్ళమూడి సోమవారం, రామిరెడ్డి పల్లి గ్రామాలలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఆయా గ్రామాలలో నందిగామ జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు కూటమి నాయకులతో కలిసి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ ఆయా గ్రామాల కార్యక్రమాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామానికి సీసీ రోడ్లకు 20 లక్షల , మేజర్ పంచాయతీలకు అదనంగా మరో ఐదు లక్షల రూపాయల విధులు మంజూరు చేసిందని అన్నారు. గత ప్రభుత్వ



హయాంలో గ్రామా పంచాయతీలో నిర్వీరమయ్యాయని పల్లెల్లో అభివృద్దికొంటు పడిందని ఎద్దేవా చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆయా కార్యక్రమాలలో జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, గ్రామాల నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, గాడి పర్తి శ్రీనివాసరావు, ఉప్పుకొండూరు గురు ప్రసాద్ బత్తిన రవి అబ్బూరి నాగమణి పి ప్రభుదాసు అబ్బూరి చిన్న వెంకటేశ్వరరావు బెల్లం కోటేశ్వరరావు కోరంపల్లి నాగేశ్వరరావు మన్నేపల్లి వినయ్ యోగానందం, ఎంపీడీవో శ్రీనివాసరావు పలు శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరానికి నిపుణులతో చర్చించిన కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 15,ప్రభాతవార్త:** విజయవాడలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు,కాలుష్య రహిత నగరానికి ఆ రంగ నిపుణులతో మున్సిపల్ కమీషనర్



ధ్యానచంద్ర పరిపాలనా కార్యాలయంలో తమ ఛాంబర్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేస్ట్ వాటర్ ప్రాసెస్,పారిశుధ్య నిర్వహణ,నగరాభివృద్ధి దిశగా చర్చించారు. కాలుష్య రహిత సమాజానికి తీసుకోవాల్సిన చర్యలు,పారిశుధ్య నిర్వహణకు మెరుగైన వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాస్మిక్ హిలోర్స్ ప్రైవేటు లిమిటెడ్ ఢిల్లీ సభ్యులు,కెజీ ఎంపీ పార్ట్నర్స్ నిపుణులు,ఎస్ఈ(ప్రాజెక్ట్స్) సత్యకుమారి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు,ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహం తనిఖీ చేసిన అధికారులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16 : ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహాన్ని మండల న్యాయ అధికార సంస్థ ఛైర్‌పర్సన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం శోభారాణి, బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి బుధవారం తనిఖీచేశారు. నిర్వహణ తీరుతెన్నుల గురించి, పాఠశాల రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సభలో జడ్జి శోభారాణి మాట్లాడుతూ



విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఇష్టంగా కష్టపడి చదువు అభ్యసించాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు, ప్రభుత్వ సహాయ న్యాయవాది టిఎల్ నరసింహారావు, హాస్టల్ వార్డెన్ నస్రీన్ సుల్తానా, ప్యానల్ న్యాయవాది డి నాగేశ్వరరావు, జూనియర్ న్యాయవాదులు పేరా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ప్రజాదర్బారే మా బిడ్డ ప్రాణాలు కాపాడింది

### -చదల వెంకట మహేశ్వరరావు దంపతులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16 : ప్రభాతవార్త :** రోజుల వయసులోవున్న తమ కుమారుడికి ప్రాణాపాయ స్థితి సంభవించినప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు వెళ్ళి సమస్య విన్నవించుకోగా ఆయన మెరుగైన వైద్యం అందించేందుకు చేసిన సహాయం వలననే తమ బిడ్డ ప్రాణాలు దక్కాయని జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చదల వెంకట మహేశ్వరరావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఉండవల్లిలో మంత్రి లోకేష్‌ను కలుసుకున్న దంపతులు తమ బిడ్డ ప్రాణాలు కాపాడారంటూ సజల నేత్రాలతో ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరరావు భార్య ఇటీవల మగబిడ్డను ప్రసవించింది. 14 రోజుల ఈ



శిశువుకు అనారోగ్యం సంభవించగా గత నెల 28వ తేదీన విజయవాడలోని ఆంధ్రా ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. వైద్యానికి ఎక్కువ ఖర్చు అవుతుందని తెలియటంతో హతాశులైన తలిద ండ్రులు మంత్రి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు వెళ్ళి తమ సమస్యను విన్నవించుకున్నారు. దీంతో ఆసుపత్రి వారిని మెరుగైన వైద్యం అందించాలని లోకేష్ ఆదేశించటంతో బాలుడి ఆరోగ్యం కుదుటపడింది.

## ఇసుక రిచ్‌ను పరిశీలించిన జెసి నిధిమీనా

నందిగామ అక్టోబరు 16 ప్రభాతవార్త: నందిగామ మండలం పరిధిలోని కంచల ఇసుక రిచ్‌ని బుధవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ తహసిల్దార్ సురేష్ బాబు లను ఇసుక రిచ్ వద్ద సీసీ కెమెరాలు షెడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు



జెసి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక పాలసీని కరెక్ట్ గా ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు జెసి సూచించారు. ఈ ఉచితంగా అందజేస్తున్న ఇసుకను నిబంధనల ప్రకారం ఇవ్వాలని నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాను ఎంతటి వారైనా సరే అక్రమ రవాణా చేసిన ఎడల వారిపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించడం జరిగినది.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**తిరువూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురంలో ఎన్ఆర్ఈజిఎస్ గ్రాంట్ ద్వారా 12లక్షలు సిసి రోడ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, ఎంపిటిసి మామిడి కోటేశ్వరి కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్, మామిడి గాంధీ, మామిడి సుధీర్, మామిడి శరత్, షేక్ మస్తాన్ వార్డు సభ్యులు రాంబాబు లక్ష్మయ్య మరియు గ్రామ పెద్దలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఎంపిడివో నాగేశ్వరరావు, ఏపివో మున్నీ తదితరులు పాల్గొన్నారు.



## సామినేని ఉదయభానుకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

**ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జనసేన పార్టీ (జెఎస్‌పి) అధ్యక్షుడిగా నియమితులైన జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభానును ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన జనసేన లీడర్ దద్దనాల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి ఉదయభానుకు రామకృష్ణ హార్దికశుభాకాంక్షలు తెలిపారు. దద్దనాల రామకృష్ణ ఇటీవల జరిగిన సార్వత్రిక



ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి తిరువూరు మ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విజయానికి పార్టీ శ్రేణులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి తీవ్ర కృషి చేశారు.

## అమెజాన్ ఫెస్టివ్ గిఫ్టింగ్ స్టోర్

**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పండుగల సమయంలో బహుమతులు సంప్రదాయం కంటే ఎక్కువ ప్రాధ్యాన్యతను కలిగి అత్యంత ముఖ్యమైన వారితో ఆనందం ప్రేమ మరియు స్నేహాలను భాగస్వామ్యం చేసుకునే విధానంలో సరైన బహుమతి శాశ్వితమైన జ్ఞాపకాలను కలిగిస్తుంది. రుచికరమైన మిఠాయి మరియు కారపు ట్రీట్స్ కోసం లేదా ప్రత్యేక రోజు సంపూర్ణమైన గిఫ్టింగ్ హ్యాంపర్లను అన్వేషిస్తున్నపుడు అమెజాన్ ఇన్‌లో మీకు కావాల్సినవన్నీ లభిస్తాయి.

## అత్యాధునిక ఫెర్టిలిటీ చికిత్సతో గర్భం దాల్చిన మహిళ

**విజయవాడ, అక్టోబర్ 16, ప్రభాత'వార్త' :** గర్భధారణ సమస్యల కారణంగా సవాళ్లతో కూడిన సుదీర్ఘప్రస్థానం తరువాత 29ఏళ్ల మహిల విజయవంతంగా గర్భం దాల్చింది. విజయవాడలోని ఇందిరా ఐవిఎఫ్‌లో అత్యాదునిక ఫర్టిలిటీ చికిత్సను తీసుకున్న తరువాత ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చినట్లు గైనకాలజిస్టు, ఐవిఎఫ్ నిపుణులు డా కవిత చలసాని తెలిపారు. మరొక ఆస్పత్రిలో గర్భధారణకోసం చేసిన ప్రయత్నాలు పలుమార్లు విఫలమైన తరువాత సదరు మహిళకు తమ వైద్య పరీక్షల్లో అండాశయం కుచించుకుపోయినట్లు గుర్తించామని, విజయవంతంగా చికిత్స నిర్వహించామని, ఆ మహిళకు ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ అనే అత్యాధునిక విధానం ద్వారా అంతిమంగా ఆరోగ్యకరమైన బాబును ప్రసవించారన్నారు.



డా కవిత చలసాని

## స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణతో ఉపాధులు సాధించిన నిరుద్యోగ యువత

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16 : ప్రభాతవార్త :** జగ్గయ్యపేటకు సమీపంలోని రాంకో సిమెంట్స్ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పొందిన పది మంది నిరుద్యోగ యువకులు ఉపాధులు సాధించారు. జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ, రెడ్డినాయకతండ గ్రామాలకు చెందిన యువకులు టిడిపి నేత గడ్డం హుస్సేన్ సహకారంతో రాంకో సిమెంట్స్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారు. బూదవాడ, ఆర్ఎన్ తండ గ్రామాల్లోని యువకులు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ కోర్సులు చదివినా ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న వైనాన్ని గమనించిన విజయవాడ పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం హుస్సేన్ రాంకో సిమెంట్స్ యాజమాన్యానికి యువత సమస్య విన్నవించి వారి సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలను పొందేందుకు హైదరాబాద్‌లోని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్‌లో చేర్పించారు. మూడు నెలల శిక్షణ పొందిన యువతకు రాంకో సిమెంట్స్ వారే నెలకు రూ.5 వేల వంతున ఉపకార వేతనం అందించగా జిఎంఆర్ సంస్థ వారికి భోజన వసతి కల్పించింది. మూడు నెలల శిక్షణ పూర్తికాగానే పలు సంస్థలకు వారిని ఇంటర్వ్యూలకు పంపగా పదిమంది ఉద్యోగాలు పొందారు. తమ భవిష్యత్తుకు ఎంతో సహకరించిన హుస్సేన్‌తోపాటు రాంకో సిమెంట్స్ యాజమాన్యానికి యువకులు కృతజ్ఞతలు తెలిపారు.



# మురికిపూడిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

**చిలకలూరిపేటరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త:** అప్పులు, అక్రమాలు, ప్రజలకు తిప్పలు తప్ప మరో ఊసు లేకుండా సాగిన వైకాపా ఐదేళ్లపాలనలో జగన్ వివరణ జలజీవన్ మిషన్ జీవం కూడా తీసేసారని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు రక్షిత తాగునీటి సరఫరాకు ప్లాంట్ల నిర్మాణం, పైప్‌లైన్లు, ఇంటింటికీ కుళాయిలు సమకూర్చడం వంటి పనుల పురోగతిలో రాష్ట్రం వెనుకబడిఉండటమే అందుకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పల్లెల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. పల్లెపండుగా కార్యక్రమంలో బాగంగా బుధవారం మండలంలోని మురికిపూడి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్‌కింద మంజూరైన రూ 60 లక్షలతో పిడబ్ల్యుఎస్ పథకం పునరుద్ధరణ, మంచినీటి కుళాయిలు ఏర్పాటు, రూ 60లక్షలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, రూ 15లక్షలతో సిమెంట్ కాలువల నిర్మాణ పనులకు భూమి పూజచేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ 14లక్షల కోట్ల అప్పులతో ముంచినా పేదలకు మంచినీరు అందించే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేక పోయారన్నారు. ఆ కారణంగానే చిలకలూరిపేట నియోజకవర్గం రాష్ట్రం మొత్తంమీద లక్షల సంఖ్యలో ఇంకా ఉచిత రక్షిత మంచినీటి కుళాయిలు అందించాల్సి ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఏ సమస్యా లేనందున త్వరలోనే జలజీవన్ మిషన్ లక్ష్యాలు చేరుకుంటామని, పల్లెపండుగలో చేపట్టిన అన్ని కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చుతామని ప్రత్తిపాటి తెలిపారు.



మురికిపూడి గ్రామంలో పల్లెపండుగ అభివృద్ధి పనుల నిర్మాణ శిలాపలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రత్తిపాటి

## అమ్మవారి కొలుపులలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**దుర్గి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నిదానంపాడులో తుల భవాని అమ్మవారి కొలుపులలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు కేశవరెడ్డి, మాగులూరి నారాయణ, మేకలదాసు, రామోజీనాయక్ తదితరులు ఉన్నారు.



## ఏపీని దేశానికి ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ,అక్టోబర్16,ప్రభాతవార్త:** ఐదేళ్ళ వైకాపా రాక్షస పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిన ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా సీఎం



చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. బుధవారం పట్టణంలోని వై.కన్వర్షన్ హాలు నందు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కాల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంకు చెందిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా కాల్‌యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రామ్స్ చేపట్టినట్లు ఎమ్మెల్యే జీ.వీ పేర్కొన్నారు. అలాగే పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, బీజేపీ నాయకులు మేడం రమేష్, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, నిశ్శంకరరావు శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుండి వినతుల స్వీకరణ

**చిలకలూరిపేట,అక్టోబర్16,ప్రభాతవార్త:** ప్రజల కష్టాలను తీర్చడానికి, వారి అపరిష్కృత సమస్యల పరిష్కార వేదికగా జనవాణి నిలచిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. బుధవారం బాలాజీ జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో యలమంచలి జనసేన శాసనసభ్యులు ఎస్ విజయకుమార్‌తో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వైసిపి ప్రభుత్వ హయంలో నేతల దాష్టికాలను బలైన బాదితులు, పార్టీ భూ బకాసురుల కాటుకు విలవిల లాడిన సామాన్యులు, పలువురు



బాదితులు వచ్చి తమ సమస్యలను వినతిపత్ర రూపంలో అందించారు. ఐదేళ్లపాటు నోరెత్తలేక, కళ్లెదుటే నాటి పాలకులు చేసిన అరాచకాలను పంటిబిగువన ఒర్చుకున్న రాష్ట్ర ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాలను ఏకరువు పెట్టారు. క్రమ పద్ధతిలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకొని వచ్చినవారి సమస్యలను సావధానంగా వింటూ వారిలో భరోసా కల్పించారు. గతంలో తమకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక, న్యాయం జరగక అనేకమంది బాదితులు జనవాణికి వచ్చి పిర్యాదులు చేస్తున్నారని బాలాజీ తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైసిపి సాగించిన అరాచకాలు పిర్యాదుల రూపంలో వెల్లువెత్తాయని పేర్కొన్నారు. గతంలో వైసిపి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రజలకు దూరంగా మసలేవారని, వారిని కలవడానికి సైతం ప్రజలు ఇబ్బందులకు గురిఅయ్యేవారని వెల్లడించారు. అందుకే వారు ప్రజాదరణ కోల్పోయారని బాలాజీ తెలిపారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనలనుంచి ఉదయించిన జనవాణి ప్రజల సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక అని బాలాజీ వెల్లడించారు.

## పారిశుద్ధ్య కార్మికుల హాజరుపట్టికను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్

**చిలకలూరిపేట, అక్టోబర్16,ప్రభాతవార్త:** పట్టణంలోని రెండవ డివిజన్‌లో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు బుధవారం వేకువ ఝామున పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికుల హాజరుపట్టికను పరిశీలించారు. అనంతరం ఆ డివిజన్‌లో పర్యటించి పారిశుద్య పనులను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు



మురుగుకాలువలలో పూడిక తీయడమే కాకుండా అనంతరం తీసిన సిల్ట్‌ను కూడా అదేరోజు తీసివేయాలని పారిశుద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్య అధికారి, పారిశుద్య మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 18నుండి రెవిన్యూ సదస్సులు

**యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో ఈ నెల 18వ తేది నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించుతున్నట్లు తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ గ్రామాలలో నిర్వహించిన భూ రీసర్వేకు సంబంధించిన సమస్యలపై గ్రామ సదస్సులలో అర్జీలు తీసుకోవటం జరుగుతుందని, కావున రీ సర్వేకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో తెలపాలనికోరుతున్నామన్నారు. గ్రామాల వారీగా 18వ తేది కొండవీడు, 19న కొండవీడు పరిధిలోని చెంఘీస్కాన్‌పేట, 22న మైదవోలు, లింగారావుపాలెం, 23న సొలస, 24న



తిమ్మాపురం,25న ఉన్నవ, 26న మర్రిపాలెం, ఉన్నవ, 28న వంకాయలపాడు, 29న కారుచోల, 30న సందెపూడి, తుర్లపాడు, 31న తుర్లపాడు, నవంబర్ ఒకటిన జాలాది, 2వ తేది యడ్లపాడు ఒకటి, రెండు రెవిన్యూ పరిధులలో నిర్వహించటం జరుగుతుందని, కార్యక్రమాలు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## చోరీకి గురైన సెల్‌ఫోన్ అందజేత

**యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** చోరీకి గురైన సెల్‌ఫోన్ రికౌరీచేసి అందజేయటం



జరిగిందని ఎస్సై వి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన మద్దు దయాకర్ గతంలో జరిగిన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరిగిన సిద్ధం సభలో తన సెల్‌ఫోన్ చోరీకి గురైనదని గుర్తించి తదుపరి స్టేషన్‌లో ఫిర్యాదుచేయటం జరిగిందని, అతని ఫిర్యాదు అదారంగా దర్యాప్తునిర్వహించగా సెల్‌ఫోన్ ఒంగోలులో లభ్యమవ్వటంతో దానిని స్వాదీన పర్చుకొని దయాకర్‌కు అందజేయటం జరిగిందని, దీని విలువ 15వేల వరకు ఉంటుందన్నారు.

## పెనుమర్రులో పల్లె పండుగ

**వేమూరు అక్టోబరు 16 (ప్రభాతవార్త :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పెనుమర్రు గ్రామంలో సీసీ రోడ్డుకు గ్రామ సర్పంచ్ కె.సుమతి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, మాజీ



సర్పంచ్ మన్నే పసి, టిడిపి నాయకులు, వార్డు సభ్యులు హాజరయ్యారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా శంకుస్థాపన చేయడం జరిగిందని ప్రభుత్వ సహకారంతో గ్రామ అభివృద్ధికి పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డి శేఖర్, పంచాయితీ కార్యదర్శి సింధుజ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బలిజేపల్లిలో పొలంబడి

**వేమూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బలిజేపల్లి, అబ్బనగూడవల్లి, వరహాపురం గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చందోలు సునీత మాట్లాడుతూ అధిక ఎరువులు మరియు అధిక పురుగు మందులు వాడకం వలన జరిగే నష్టాల గురించి



రైతులకు వివరించి సేంద్రీయ వ్యవసాయం వలన కలిగే లాభాలు తెలియజేశారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు వివరించారు. రైతులు పంట పొలాల్లో పురుగు మందులు చల్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏవో సంధ్యారాణి

**గురజాల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో సంధ్యారాణి హెచ్చరించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. దుకాణంలోని స్టాక్, రిజిష్టర్, బిల్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలాగే పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ధర్మవరంలో పల్లె పండుగ

**దుర్గి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ధర్మవరం, శ్యాంరాజుపురం గ్రామాల్లో బుధవారం పల్లె పండుగ గ్రామ పంచాయితీ వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా రూ.20లక్షలతో సిసి



రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధర్మవరంలో రూ.10లక్షలతో, శ్యాంరాజుపురంలో రూ.10లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజిలను ఉపాధిహామి పథకం నిధులతో చేపట్టనున్న పనులకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావులు శంకుస్థాపన చేశారు. పల్లెల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, గ్రామాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఎవో శివ ప్రసాద్, ఎపివో గంగనబోయిన చిన్న వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ డిఈ విభూషన్, ఎఈ హనుమంతరావు, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, టిడిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి జానకిరామయ్య, టిడిపి నాయకులు లింగా రమేష్, జనసేన నాయకులు తోటకూర శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యన్‌ఆర్‌ఈజియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన

**దుర్గి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఓటు నమోదుపై యస్‌టియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన



కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని, ఎదైనా డిగ్రీ, డిప్లొమో పూర్తిచేసినవారు ఫారం-8లో వివరాలను పూర్తి చేసి తహశీల్దారు కార్యాలయంలో అందచేయాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఓటును నమోదు చేసుకోవచ్చని, ఓటు నమోదుకు కావాల్సిన పత్రాలపై అవగాహన కల్పించారు. ఫారం-8 ధర ఖాస్తులను అందచేశారు. కార్యక్రమంలో యస్‌టియు దుర్గి మండల కార్యదర్శులు షేక్.నబీసాహెబ్, కటకం అపర్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు యర్రం ఏడుకొండలు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జి.సిహెచ్ అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవలు అభినందనీయం

**నకరికల్లు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన నిత్య నారాయణ సేవలో భాగంగా స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక భోజనాన్ని అన్ని కూరలతో కలిపి విందు భోజనం పంపిణీ చేశారు. సత్యసాయి దివ్య మందిరంలోని మహిళా సేవాదళ్ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య, డిఆర్‌ఓ వినాయకం, సి.హెచ్.ఉమా మాధవ్ పాల్గొని భోజన పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ ఆంధ్ర



రాష్ట్రంలో సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గుర్తు చేశారు. ఏడు దశాబ్దాలకు పైగా నారాయణ సేవల్లో భాగంగా వేలాది మందికి ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ 150 మంది రోగులకు, వారి సహాయకులకు ఇటువంటి భోజన ఏర్పాట్లు చేయడం అభినందనీయమని డాక్టర్ చదలవాడ ఆదిత్య తెలియజేశారు. సత్యసాయి సేవా సమితి సభ్యులతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపిఎన్‌సిసి డైరెక్టరేట్ ఆర్‌డిసి సెలక్షన్స్‌కు ఎన్ఈసి విద్యార్థులు

**రొంపిచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఏపీటిఎన్‌సిసి డైరెక్టరేట్ ఆర్‌డిసి సెలక్షన్స్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు అభినందించారు. అనంతర ం వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ నెల 16 నుండి 25 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో సెలక్షన్స్‌కు కళాశాల క్యాడెట్స్ ఎంపికయ్యారన్నారు. డ్రిల్ విభాగంలో పి.నిఖిత, కె.హరీష్, ఫ్లాగ్ ఏరియా డ్రాయింగ్ విభాగంలో బి.నీలిమా ఎంపిక కావడం జరిగిందన్నారు. గత నెలలో గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ చేపట్టిన సెలక్షన్స్‌లో ఎన్ఈసి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి డైరెక్టరేట్ సెలక్షన్స్‌కు అర్హత సాధించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి ఎం.రాజేష్‌బాబు, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సాయిబాబాకు కొవ్వొత్తులతో నివాళి

**నకరికల్లు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కామ్రేడ్ ప్రో జి.ఎన్.సాయిబాబాకు ప్రజా సంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళి తెలిపారు. బుధవారం పట్టణంలో ఆయనకు నివాళి తెలుపుతూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సభా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, ఏడుకొండలు, కె.కృష్ణ, కోట నాయక్, శిలార్, శిఖినం చిన్న, రెడ్‌బాషా, షేక్.మస్తాన్‌వలి పాల్గొని మాట్లాడారు. ప్రజల మేధావి, పీడిత ప్రజల పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా అన్నారు. దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తుంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాలు కుట్ర కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం దారుణమన్నారు. దివ్యాంగుడైన సాయిబాబాపై ఊపా చట్టాన్ని ఎన్ఐఏ చట్టాలను ప్రయోగించారని, ప్రాణహాని చేసే విధంగా ప్రవర్తించారని నాయకులు తెలిపారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నూజెండ్ల, అక్టోబర్16, ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వి. అప్పాపురం, మారెళ్ళవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కంది, మిరప, వరి పంటలను పరిశీలించి అనంతరం రైతు సేవా కేంద్రాల వద్ద రైతులతో సమావేశం ఏర్పాటు



చేశారు. వర్షాలకు పంటలు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కంది పంటలో వెర్రితెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఎలీషా, మాజీ సర్పంచ్ బుల్లేశ్వరరెడ్డి, కంచుమాటి నరేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్, ఎంప కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్త సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నందు ఉచిత వైద్య సేవలు

**వినుకొండ, అక్టోబర్16,ప్రభాతవార్త:** ఈ నెల20న



వరల్డ్ ఆస్టోఫోరోసిస్ డే పురస్కరించుకొని పట్టణం లోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నందు ఉచితంగా ఎముకల దృఢత్వం తెలిపే పరీక్ష (బిఎండి) ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కొరివిపాడు అభిషేక్ తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 31వ వరకు ఉంటుందని వినుకొండ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 9281107993,9281107992కు సంప్రదించాలని చెప్పారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో శంఖుస్థాపనలు

**నూజెండ్ల,అక్టోబర్16,ప్రభాతవార్త:** మండలంలోని మృత్యుంజయపురం,లింగముక్కపల్లి,



నాగిరెడ్డిపల్లె,చింతలచెరువు,ఐనవోలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథకం ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపిడివో ఉమాదేవి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు బత్తిన పావని, మండల నాయకులు ముంద్రు సుబ్బారావు, వి. పేరయ్య, బుల్లియ్యనాయుడు, రావుల బుజ్జి, పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైకాపా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**వేమూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** వేమూరు నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం స్థానిక లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు తెలియజేవారు. వేమూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గౌతమ్‌రెడ్డి పరిచయ కార్యక్రమం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఏడుకొండలు విజ్ఞప్తి చేశారు.

## పంట దెబ్బతినకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి

**కొల్లూరు,అక్టోబరు 16 (ప్రభాతవార్త :** మండల పరిధిలోని లంక గ్రామాలలో మినుము పంట 20రోజుల నుండి 30రోజుల వరకు నాటిన పంట ఉన్నదన ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు ముందుగా రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే పంట దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు బుధవారం తెలియజేశారు. ముందుగా అధికంగా నిల్వఉన్న నీటిని బయటకు తీసి వేయాలని, తరువాత పేరస్ సల్ఫేట్ 560, ఏరైడ్, 0గ్రాములు, యూరియా 200లీటర్ల నీటిని కలిపి పిచికారి చేసినట్లయితే ఫైర్ త్వరగా రికవరీ అవుతుందని, ఆకులు తెలుపు రంగుల మారటం నివారించవచ్చున్నారు. వారం రోజుత తర్వాత 19-19-19లేదా కేఎన్ 03 1శాతం పైరు పిచికారి చేయాలి, వేరుకుళ్ళు, మరియు ఆకుమచ్చ తెగులు నివారణకు హెక్సాకోనజోల్ 2మి.లీ. లేదా ప్రోపి కోనాజ్‌లో 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మారుక మచ్చల పురుగు నివారణకు క్లోరిఫైరిపాస్ 2.5లేదా నోవాల్యురాన్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఆయన తెలియజేశారు. లద్దెపురుగు నివారణకు 10కిలోల తవుడు, 2కిలోల బెల్లం, 4లీటరు త్రేసరు లేదా మోనో క్రోటోపాస్ మందును ఆవుడు బెల్లంతో కలిసి సాయంత్రం పొలం చిమ్మినట్లయితే సమర్ధ వంతంగా నివారించుకోవచ్చు అని ఆయన అన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన

**వెల్దుర్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపుల్లారెడ్డిగూడెం, కండ్లకుంట, గుండ్లపాడు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.49 లక్షలతో సీసీ రోడన్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ



ప్రసాదరావు మాట్లాడుతూ ఈ రోడ్లను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ గ్రామాలతోపాటు మండలంలో నిర్మించే అన్ని సీసీ రోడ్లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్‌డీ మకట్‌లాల్, పంచాయతీ కార్యదర్శి కె.ప్రసాద్, జవిశెట్టి వెంకటేశ్వర్లు, తోట వీరాంజనేయులు, జవిశెట్టి ఎల్లయ్య, తోట వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 8:45 AM Page 1



## అభాగ్యుల ప్రాణాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబర్16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సియంఆర్ఎఫ్ కోసం గత ఐదేళ్ల పాలనలో ఆసుపత్రుల చుట్టూ తిప్పిన పాలనకు పూర్తి భిన్నంగా కోరిన స్వల్ప వ్యవధిలోనే బాదితులకు మానవతా సాయం అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే ముఖ్యమంత్రి సహాయనిధికింద మంజూరైన చెక్కును బుధవారం ఓ బాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందచేశారు. పట్టణానికి చెందిన మంచి తిరుమలయ్య, రాజేశ్వరి దంపతుల కవలపిల్లలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి ముఖ్యమంత్రి



సహాయనిధి కోసం దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సియం సహాయనిధినుంచి రూ4లక్షలు మంజూరు చేసి ఆ చెక్కును ప్రత్తిపాటికి పంపించారు. కాగా ఆ చెక్కును ఆ కుటుంబానికి ప్రత్తిపాటి అందచేశారు. అడిగిన వెంటనే వేగంగా స్పందిస్తూ ఎంతోమంది ప్రాణాలు నిలబెడుతున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలిపారు. మరి ముఖ్యంగా గడచిన 4నెలలలో వివిధ ఆరోగ్య సమస్యలతో విషమ పరిస్దితులలో ఉన్న ఎంతోమంది చిన్నారుల చిరునవ్వులను ఆయన కాపాడారని తెలిపారు. అలా వచ్చిన చెక్కులను బాదిత కుటుంబాలకు అందిస్తున్న సమయంలో ప్రజాప్రతినిధిగా ఉన్నందుకు మంచి పనిచేస్తున్నామని మనసంతా సంతోషం, సంతృప్తితో నిండిపోతుందని ప్రత్తిపాటి ఈ సందర్బంగా వివరించారు.

## ప్రతి పేద కుటుంబానికి ప్రమాద భీమా రక్షణ ఉండాలి : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, అక్టోబర్16,ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రమాదభీమా రక్షణ ఉండాలని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గంలోని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ జర్నలిస్టులు 175 మందికి రూ.5లక్షలు ప్రమాద భీమా వర్తించేలా తన నిధులతో ప్రీమియం చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఇల్లు లేనివారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్ శ్యాము, సూర్య బ్రహ్మం,సిపి, కెపి,కాసిం తులసిరెడ్డి, మోహన్, వెంకట్రావు, చిన్నమల్లయ్య, సుధాకర్, రషీద్, మల్లికార్జున, అంజి, గుర్నధరావు, చాంద్, సాగర్, నాగరాజు, శ్రీనివాసరావు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




## చివరి భూములకు సాగునీరు అందించేందుకే పూడికతీత పనులు

### -శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** చివరి భూములకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుంచి సాగర్ కుడి కాలువ వరకు పూడిక పనులు చేపట్టినట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సొంత నిధులతో రామాపురం మేజరులో పూడిక పనులను ప్రారంభించారు. గత వైకాపా ప్రభుత్వం మేజర్ల మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మేజర్లపై కంపచెట్లు ఎక్కువగా ఉన్నాయని, మేజర్లు చెత్తాచెదారంతో నిండిపోయి చివరి భూములకు అరకొరగా సాగునీరు అందుతుందని అన్నారు. సాగర్ జలాశయంలో సమృద్ధిగా నీరు ఉందని, ఎగువ నుంచి ఇంకా నీరు చేరుతుందని తెలిపారు. సాగర్ క్రస్టుగేట్ల ద్వారా కృష్ణానదిలోకి నీరు కూడా విడుదల చేస్తున్నారని తెలిపారు. రైతులు రెండు పంటలు సాగు చేసుకోవడానికి ఇబ్బంది లేకుండా జలాశయం నిండుకుండలా ఉందన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో ప్రయాణికులు నిలబడటానికి తమ గమ్యాన్ని చేరుకోవడానికి నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, పంగులూరి అంజయ్య, బొల్నేడి కోటి, కాల్వ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం: మునిసిపల్ చైర్మన్

**మాచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావుతో కలిసి పట్టణ పురవీధులను పరిశీలించారు. బుధవారం గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో భాగంగా 30వ వార్డులో మురుగు కాలువ పూడిక తొలగించారు. ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, మున్సిపల్ సిబ్బంది డీఈ, ఏఈ, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మాచర్లలో ఈ నెల 18న జాబ్‌మేళా

**మాచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ లక్ష్మీకుమారి బుధవారం తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటర్, డిప్లొమా, డిగ్రీ ఆపైన అర్హత కలిగినవారు హాజరు కావచ్చున్నారు. యాక్సిస్ బ్యాంకు, జయలక్ష్మి ఆటోమోటివ్స్ (మారుతిసుజుకి), రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా కంపెనీల్లో రిలేషన్ షిప్ ఆఫీసర్లుగా నెలకు రూ.14,500-18,500, సేల్స్ అండ్ మార్కెటింగ్ ఉద్యోగాలకు నెలకు రూ.12,000-15,000, కస్టమర్ సర్వీస్ అసోసియేటివ్స్‌గా నెలకు రూ.12,000తో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## పల్లెపండుగతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు: సర్పంచ్ విజయలక్ష్మి

**రెంటచింతల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు సాధ్యమని సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి అన్నారు. బుధవారం పాలువాయి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహించి రూ.20 లక్షల వ్యయమయ్యే సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపాకు చెందిన మాజీ ఎంపీపీ శొంఠిరెడ్డి నాగమ్మ నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, బ్రహ్మంగౌండ్, ఎంపీడీఓ సరోజినీదేవి, ఏపీఓ జయచంద్ర, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వాడ వాడల పల్లె పండుగ

**బాపట్ల,అక్టోబర్16,ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా వాడవాడలా పల్లె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గంలో వాడవాడల పల్లె పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని బాపట్ల మండలం అప్పికట్ల,మర్రిపూడి,కర్లపాలెం మండలంలో దమ్మనవారిపాలెం, పిట్టలవానిపాలెం మండలంలో మంతెనవారిపాలెం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గత వైసిపి పాలనలో గ్రామాలలోని ప్రజలకు మౌళిక సదుపాయాలు కొరతగా ఉండటంతో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు,త్రాగు నీరు.విద్యుత్ సదుపాయం,చెరువుల పూడిక తీత,మురుగు డ్రైనేజీ సదుపాయం,పంటకాలువల ఆదునీకరణ వంటి ఎన్నో సదుపాయాలను ప్రజలకు ఉపాధి హామి పథకం ద్వారా నిధులను సమకూర్చటం జరుగుతుందన్నారు.గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తామని రైతు పండించిన ధాన్యంలో ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పండుగ వాతావరణంలా ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనటం ఎంతో అభినందనీయమన్నారు.ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు వృద్దులకు ప్రతి నెల 4వేల రూపాయలు అందిస్తున్నామని, దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు ప్రభుత్వం అందించనున్నదన్నారు.కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,డిఎల్‌డిఓ సువార్తమ్మ,ఎంపిడివో బాబురావు,గ్రామసర్పంచ్ గుత్తికొండ రజని,టిడిపి నాయకులు ఇనగంటి గాంధీ,రమేష్ రెడ్డి,అంజిరెడ్డి, సుబ్బరాజు,శంకరరాజు, కోటేశ్వరాజు, కర్లపాలెం ఎంపిడివో ఏ శ్రీనివాసరావు.పంచాయితీరాజ్ ఏఈ రమేష్, శంకర్,శ్రీను, బాలాజీ,పిట్టలవానిపాలెం ఎంపిడివో సత్యన్నారాయణ, ఎమ్ ఆరవ్వో మోహన్,టిడిపినాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి : సంయుక్త కలెక్టర్

**బాపట్ల,అక్టోబర్16,ప్రభాతవార్త:** ఎస్సి,ఎస్టీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.బుధవారం జిల్లా స్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ చట్టం క్రింద నమోదైన పోలీసు కేసు వెంటనే దర్యాప్తు చేసి నివేధికను అందజేయాలని ఆదేశించారు.ఎస్సి,ఎస్టీలకు జనన ధృవీకరణ పత్రాలు,ఆధార్ కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయాలన్నారు.గడిచిన 10నెలలో ఎస్సి,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద జిల్లాలో 86కేసులు నమోదు అయ్యాయని ఇప్పటి వరకు 68కేసులలో బాధితులకు 33లక్షలు పరిహారం క్రింద నగదు పంపిణీ చేశామన్నారు.3కేసులు ధర్యాప్తునకు హైకోర్టు స్టే మంజూరు చేసిందని తెలిపారు.బాధితులకు మేలు చేయటానికే చట్టాలు ఉన్నాయని తెలిపారు.మానవతా ధృప్పధంతో అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కట్టా శ్రీనివాసరావు,జి రాజారావు,పి ప్రసాదరావు,పి సురేష్,తదితరులు ఎస్సి,ఎస్టీ బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా ధర్యాప్తు వేగవంతం చేయాలని కోరారన్నారు.సమావేశంలో డిఆర్‌వో సిహెచ్ సత్తిబాబు,ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ జె రాజ దేబోరా,వివిధ శాఖల డిఎస్పీలు,ఆర్డీవోలు పాల్గొన్నారు.



## విధులను సక్రమంగా నిర్వహించండి: గురజాల ఆర్డీవో మురళీకృష్ణ

**కారంపూడి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజలకు సేవలందించి విధులను సక్రమంగా నిర్వహించాలని గురజాల ఆర్‌డీఓ మురళీకృష్ణ అన్నారు. బుధవారం తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. వీఆర్వోలు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు ప్రసాద్, సర్వేయరు సులోమాన్‌ఖాన్, వీఆర్వోలు పలిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# నందూరు సర్పంచి హఠాన్మరణం

### -నివాళులర్పించిన పలువురు నాయకులు

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** మండల పరిధి నందూరు గ్రామ సర్పంచి అక్కి నాగరాజు(38)మంగళవారం అర్థరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. నాగరాజు మరణవార్త విన్న గ్రామస్తులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు నందూరు వెళ్ళి నాగరాజు భౌతికకాయంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగరాజు మరణవార్త విన్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ హుటాహుటిన వచ్చి నాగరాజు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగరాజుకు నివాళులర్పించినవారిలో మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, వైకాపా ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్లు బొనిగల వేణుప్రసాద్, ఆకుల వెంకటేశ్వరారావు, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వ్యవసాయ సలహామండలి మాజీ డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు, నాయకులు షేక్ మహ్మద్(మాము), షేక్ నాజర్, పిల్లి మాణిక్యరావు, గేరా సుబ్బయ్య,షేక్ వలిబాష, సర్పంచులు చుందూరు వీరయ్య, ముద్రబోయిన తిరుపతయ్య, జాలాది యానాదిరావు, కందులు వెంకట సుబ్బారావు, ఆకిశెట్టి గాంధీ, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, బొనిగల నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.



అక్కి నాగరాజు ( ఫైల్‌ఫోటో)

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... పాలువాయిగేటుకు చెందిన జవిశెట్టి శ్రీను (40) పాలువాయి జంక్షన్ నుంచి తన గ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా మాచర్ల నుంచి గుంటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీను సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. రెంటచింతల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నాలుగో అంతస్తు నుండి కిందకు పడి విద్యుత్తు ఉద్యోగిని మృతి

**మాచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు నుంచి పడి విద్యుత్తు ఉద్యోగిని మృతి చెందిన సంఘటన మంగళవారం మాచర్లలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మామిళ్లపల్లి నాగేంద్రమ్మ (56) శ్రీశైలం రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి గుడి ఎదురు అఖిల అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తులో నివాసముంటున్నారు. మధ్యాహ్నం ఆమె అపార్ట్‌మెంట్ వెలపలికి వచ్చి కిందకి తొంగి చూసిన సమయంలో కళ్లు తిరిగి నాలుగో అంతస్థు నుండి కిందపడి మృతి చెందారు. ఆమె ఇటీవల బాపట్ల నుంచి బదిలీపై మాచర్లకు వచ్చారు. నాగేంద్రమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## తండా వాసికి డాక్టరేట్ ప్రదానం

### -హర్షం వ్యక్తం చేసిన గిరిజన వాసులు

**కారంపూడి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి తండాకు చెందిన ఆర్.బాలాజీనాయక్ డాక్టరేట్ అవార్డుకు బుధవారం ఎంపికయ్యారు. అవారడ్డును ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ నవంబరులో ఢిల్లీలో నిర్వహించే వేడుకల్లో బాలాజీనాయక్‌కు అందజేయనున్నారు. గత నాలుగేళ్లుగా సోషల్ వర్క్, సెల్ఫ్ డిఫెన్సు, క్రీడలలో బాలాజీనాయక్ సేవలను గుర్తించి డాక్టరేట్‌కు ఎంపిక చేశారు. క్రీడాకారులకు తనవంతు సహకారాన్ని అందిస్తూ, కొన్ని నెలలుగా సుమారు వెయ్యి మంది ఆడపిల్లలకు ఆత్మరక్షణకు శిక్షణ ఇచ్చారు. తండా వాసికి డాక్టరేట్ అందుకోనున్న నేపథ్యంలో గిరిజన వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న బాలాజీనాయక్‌ను అభినందించారు.



## పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఆర్డీవో కె మధులత ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధులత మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రెవిన్యూ డివిజన్‌లో అన్ని నియోజకవర్గలలో పల్లెపండుగ సభలు విజవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రజల నుండి ఈ కార్యక్రమానికి వస్తున్న స్పందన బాగా ఉందని ఆర్డీవో కె మధులత పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మండలంలోని దొండపాడు, పెద్దరెడ్డిపాలెం, ములకలూరు, అగ్రహారం గ్రామాలలో పల్లె పండుగ గ్రామ ప్రజల స్వాగతంతో ఘనంగా జరిగిందన్నారు. గ్రామాల్లో వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలలో ముఖ్యంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక కార్యక్రమాలు తిరిగి ప్రభుత్వం గాడిలో పెడుతుందన్నారు. ప్రజలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైయినేజీ వంటి మౌలిక వసతులకు పల్లె పండుగ కార్యక్రమంలో పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల ఆమోదంతో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలు జనవరిలో వచ్చే సంక్రాంతి పండుగకు పూర్తి చేస్తామన్నారు. శంఖుస్థాపనలు చేసిన కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో ప్రజలకు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, విశ్వేశ్వరరావు, గంగుల పెద్దిరెడ్డి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో న్యాయం గెలిచింది

### -తెదేపారాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య

**నరసరావుపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో న్యాయం గెలిచిందని, ఈడీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు క్లీన్ చిట్ ఇవ్వటమే ఇందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. బుధవారం స్దానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష్యతో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సుదీర్ఘరాజకీయ అనుభవం ఉండి రాజకీయాలలో ఉన్నత ప్రమాణాలు, నిజాయితీ ఉన్న సియంచంద్రబాబుపై అన్యాయంగా కేసులో ఉంచారని గుర్తు చేసారు. అక్రమంగా జైలుకు సైతం అప్పటి దుర్మర్గప్రభుత్వం పంపటం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్ ఇచ్చేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్ద ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం ఒప్పందంచేసుకుని శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈడీ తన దర్యాప్తులో ముఖ్యమంత్రిగా ఉన్న అప్పటి చంద్రబాబుకు దీనిలో ఎటువంటి పాత్ర స్పష్టంగా ప్రకటించటం హర్షనీయమన్నారు. గత వైకాపా ముఖ్యమంత్రి తన ఇంటి చుట్టూ ఫెన్సింగ్‌కు రూ.12కోట్లు, ఎగ్ పఫ్‌లుకు రూ.20కోట్లు ప్రజల సొమ్ము అడ్డగోలుగా లెక్కలు చెప్పి దోచుకున్నారన్నారు. తమ స్వంత మీడియాకు వందల కోట్లు నిబంధనలకు విరుద్దంగా ప్రకటనల రూపంలో ప్రజల ధనం దోచుకున్నారని వారు గుర్తు చేసారు. ఖచ్చితంగా గత వైకాపా ప్రభుత్వం చేసిన లిక్కర్ దోపిడీతోపాటు అన్నీ స్కాంలపై ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం విచారణ చేస్తుందని, అసలు దొంగలకు శిక్షలు ఉంటాయని తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య ఈ సందర్భంగా స్పష్టం చేసారు.



## మండలంలో పొలం పిలుస్తోంది

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మతో పాటు మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు, వ్యవసాయశాఖ సిబ్బంది నాగరాజు, మల్లికార్జునరావు, రమ్య, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకాని గ్రామంలో పంట పొలాలను వారు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కందిపంటకు సంబంధించి అధికారులు రైతులకు సూచనలు చేశారు. కందిపంటలో ఆకుచుట్టు పురుగును గమనించడం జరిగిందన్నారు. కంది పెరిగే దశలో ఇది ఆశిస్తుందన్నారు. ఆకులను, పూతను చుట్టుకొని పురుగు తిరుగుతుందన్నారు. దీని నివారణ చర్యల్లో భాగంగా 1.6 మిల్లీ లీటర్ల మోనో క్రోటోఫాస్, 2.0 మిల్లీ లీటర్ల క్వినాల్‌పాస్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ అధికారుల సూచనలు అమలు చేయాలని ఏడిఏ మస్తానమ్మ కోరారు.



## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

**రొంపిచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త :** నరసరావుపేట పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న వారికి వేతనాలు ఇవ్వాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆప్కాస్‌లో పేర్లు ఎక్కే వరకు సి బిల్లు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. వేతనాలు లేకుంటే ఈ నెల 20వతేదీ తర్వాత సమ్మెలోకి వెళ్తామన్నారు. అదే విధంగా ప్రమాదవశాత్తు సహజ మరణం చెందిన తొమ్మిది మంది స్థానంలో వారి కుటుంబాలలోని ఒకరికి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పేరు ఎక్కలేదని జీతాలు చెల్లించకపోవడం శోచనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాల్మన్, మల్లయ్య, యోహాను, శిలార్ పాల్గొన్నారు.

## హార్డ్ హైస్కూల్, కళాశాల స్థలాలను పరిశీలించిన ఆర్డీవో, డిఎస్పీ

**రొంపిచర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలోని హార్డ్ హైస్కూల్, కళాశాల స్థలాలను బుధవారం ఆర్డీవో కె.మధులత, డిఎస్పీ కె.నాగేశ్వరరావు లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్రమణకు గురైన స్థలాలను వారు పాఠశాల, కళాశాలల అధ్యాపకులు, హెచ్‌ఎంలను కలిసి వివరాలు తీసుకున్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ హార్డ్ హైస్కూల్ స్థలాలను కొంత మంది కబ్జా చేశారన్నారు. 1883లో అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ ద్వారా గ్రామీణ బాలికలకు విద్యనందించేందుకు పాఠశాల స్థాపించడం జరిగిందన్నారు. 1930లో మిడిల్ సూ కల్‌గా ఏర్పాటు చేశారని, 1946లో ఉన్నత పాఠశాలగా మార్చారని తెలిపారు. ఎన్నో లక్షల మంది పిల్లలు ఇక్కడ చదువుకున్నట్లు తెలిపారు. తూర్పు కాంపౌండ్ వాల్‌లో 10 ఎకరాలు, వెస్ట్ కాంపౌండ్ వాల్‌లో 11 ఎకరాలు ఉందన్నారు. ఈ స్థలాలను విక్రయించకూడదన్నారు. అయితే కొందరు యాజమాన్యంలో ఉన్నవారు స్థలాలను ఆక్రమించారని, విక్రయించారని దీనిపై కోర్టులో వివాదం నడుస్తుందని వారు వివరించారు.

# 'డిసెంబరు 27న 'పతంగ్' రిలీజ్

**ఇప్పటి వరకు** ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జి సరిగమస రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన



నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. డిసెంబర్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా ఉంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా ఉండడంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో ఉంటుంది అన్నారు ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్ని వర్గాల వారిని అరిస్తుందనే నమ్మకం ఉంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. డిసెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అని తెలిపారు.

# 'ఉగ్రావతారం' ట్రైలర్ లాంచ్

ఎస్‌జిఎస్ క్రియేషన్స్ బ్యానర్‌మీదప్రియాంక ఉపేంద్రసమర్పణలో ఎస్.జి.సతీష్ నిర్మాతగా గురుమూర్తి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం ఉగ్రావతారం. ఈ చిత్రంలో ప్రియాంక ఉపేంద్ర లీడ్ రోల్‌లో నటించారు. సుమన్, నటరాజ్ పేరి, అజయ్, పవిత్రా లోకేష్, సాయి ధీనా, సుధి కాక్రోచ్, లక్ష్య శెట్టి వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్, ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు, నటుడు సత్య ప్రకాష్, నిర్మాత రాజ్ కందుకూరి సందడి చేశారు. కరాటే రాజు, సత్య ప్రకాష్ చేతుల మీదుగా పాటను విడుదల చేయించారు. అనంతరం రాజ్ కందుకూరి ట్రైలర్‌ను లాంచ్



చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్ కందుకూరి మాట్లాడుతూ, ఉగ్రావతారం వంటి కంటెంట్ దసరాకి రావాల్సిన సినిమా. ఫీమేల్ ఓరియెంటెడ్‌గా తీసిన ఈ చిత్రం దసరాకి వస్తే ఇంకా బాగుండేది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వాటిని చూపిస్తూ తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలాఉంది. గురుమూర్తి ఇది వరకు తీసిన చిత్రాలు కూడా బాగుంటాయి. నవంబర్ 1 రాబోతోన్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలి. ప్రియంక ఉపేంద్రకు మంచి సక్సెస్ రావాలి. ఇలాంటి చిత్రాలను మీడియా ముందుండి నడిపించాలి అన్నారు. ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, నాకు హైదరాబాద్‌తో ఎంతో అనుబంధం ఉంది. ఉపేంద్రని ఫస్ట్ టైం ఇక్కడే కలిశాను. హైదరాబాద్ నాకు చాలా లక్కీ సిటీ. నా కెరీర్‌లో ఇదే ఫస్ట్ యాక్షన్ ఫిల్మ్. గురుమూర్తి వల్లే ఈ మూవీని చేశాను. నేను ఈ పాత్రకు సెట్ అవుతాను అని ఆయనే నమ్మారు. కెమెరామెన్ నందకుమార్ అందరినీ బాగా చూపించారు. నటరాజ్ అద్భుతంగా నటించాడు. రాజు తెలుగులో మంచి పాటలు, మాటలు ఇచ్చారు. కృష్ణ బస్రూర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నవంబర్ 1న మా చిత్రం రాబోతోంది. నా మొదటి పాన్ ఇండియన్ మూవీని అందరూ చూడండి అని అన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయల్ని, అఘాయిత్యాల్ని మీడియా ప్రశ్నించి ఎదురించగలదు. మా ఈ చిత్రాన్ని అటువంటి సమస్యలమీదే తీశాను. మంచి సందేశాత్మక చిత్రంగా ఉంటుంది. ప్రియాంక కొత్త పాత్రలో కనిపించబోతున్నారు అన్నారు. నటుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ, కోల్‌కత్తాకాళి గురించి అందరికీ తెలిసిందే. మన ప్రియాంక కోల్‌కత్తా బిడ్డ. కర్తవ్యంలో విజయశాంతిని చూసి ఎలాఅనుకున్నారో, ఈమూవీ తర్వాత ప్రియాంకని అలా అనుకుంటారు.మనమంతా కలిసి ఆమెను సపోర్ట్ చేద్దాం అన్నారు. నటరాజ్ మాట్లాడుతూ, సతీష్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రియాంక ఉపేంద్ర సమర్పకురాలు. గురుమూర్తి ఈ మూవీని అద్భుతంగా రాసుకుని తెరకెక్కించారు. నందకుమార్ మంచి విజువల్స్ ఇచ్చారు. కృష్ణబస్రూర్ సంగీతంఅదిరిపోతుంది. ఇది కంటెంట్ బేస్డ్‌మూవీ. మహిళలకు జరిగే అన్యాయాలు, అఘాయిత్యాలను అమ్మ వారు వచ్చి కాపాడితే ఎలా ఉంటుం దనేది ఈ చిత్రంలో ఉంటుంది.


# 'శివగాడు యమాస్పీడు'లో సుమన్



**శివగాడు యమాస్పిడు** చిత్రానికి హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా శివ జొన్నలగడ్డ, చిత్రం మూల కథ, మెడికల్ మాఫియాపై ఉంటుంది. పూర్తి వివరాలు త్వరలో తెలియచేస్తాము అని శివ తెలిపారు. తారాగణం: ముఖ్య పాత్రలో సుమన్, మరి కొంత మంది సీనియర్ నటులు ఉంటారు. ఇతర పాత్రల్లో రాజేందర్, ఆనందభైరవి, రవిశంకర్, పొట్టి ప్రసాద్ కుమార్, నాగు, శ్రీ కుమారి, కనకదుర్గ (కొల్హాపూర్ వస్త్రావ్యులు అయినా) తమం రాంచందర్ గౌడ్ బండల వెంకటస్వామి, రాంపోగు రామకృష్ణని, కన్నా నాయక్, మాయని శ్రీశైలం, బజనేముల వెంకటేశ్వర్లు, మాయని వెంకటేష్. కెమెరా: ఎ.ఎస్.రత్నం. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శక నిర్మాత శివ జొన్నలగడ్డ, చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, హీరోయిన్స్ గురించి నెక్స్ట్ షెడ్యూల్‌లో తెలియచేస్తాం అన్నారు.

# అక్టోబరు 18న 'రివైండ్' విడుదల

**సాయి రోనక్, అమృత చౌదరి** హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్‌పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్‌గా తుషార పాలా ఎడిటర్‌గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కెవ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 18న ఈ సినిమాని సౌత్ ఇండియా మొత్తంలో ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, సినిమా మొదలుపెట్టినప్పటి నుంచి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు. మేము రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కి చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కి కూడా చాలా మంది రెస్పాన్స్ వస్తోంది. అలాగే ఈ సినిమాలోని పాటలు సాఫ్ట్‌వేర్ వద్దురా, లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ముఖ్యంగా లవ్ యు నాన్న సాంగ్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. అన్ని పాటలు మిలియన్ వ్యూస్‌తో సినిమాపైన అంచనాలు పెంచాయి. కొత్త కాన్సెప్ట్‌తో టైం ట్రావెల్ మీద ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. సినిమా మీద నమ్మకంతో మీడియా షోలు వేయడం జరిగింది. చూసిన డిస్ట్రిబ్యూటర్స్ సినిమా నచ్చి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. సపోర్ట్ చేస్తున్న డిస్ట్రిబ్యూటర్స్‌కి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులు



కొత్తదనాన్ని, కొత్త కంటెంట్‌ని ఎప్పుడు ప్రోత్సహిస్తారు. మా సినిమాని కూడా అదే విధంగా ప్రోత్సహించి ఆదరిస్తారని, సినిమాకి పెద్ద విజయం చేకూరుస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: సాయి రోనక్, అమృత చౌదరి, సురేష్, జబర్దస్త్ నాగి, కెవ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రాస్ వైర్ క్రియేషన్స్, మ్యూజిక్: ఆశీర్వాద్, లిరిసిస్ట్: రవివర్మ ఆకుల, సినిమాటోగ్రఫి: శివ రామ్ చరణ్, ఎడిటర్: తుషార పాలా, స్క్రీన్ ప్లే, నిర్మాత, దర్శకత్వం: కళ్యాణ్ చక్రవర్తి, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం. పి.ఆర్.ఒ.: మధు వీఆర్.



శ్రియ నయా లుక్

# షణ్ముఖ్ జస్వంత్ కొత్త చిత్రం

**బుల్లితెరతో పాటు** సోషల్ మీడియా, యూట్యూబ్‌లో స్టార్‌గా పాపులరైన నటుడు షణ్ముఖ్ జస్వంత్ హీరోగా పరిచయం చేస్తూ ఓ చిత్రం దసరా పర్వదినాన ప్రారంభమైంది. లక్కీ మీడియా, ఎబి సినిమాస్ పతాకంపై బెక్కెం వేణుగోపాల్ అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్సా భీమశంకర్ దర్శకుడు. హీరో షణ్ముఖ్ జస్వంత్‌పై ముహుర్తపు సన్నివేశానికి



ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్‌నివ్వగా, బాలీవుడ్‌నిర్మాత ఘు నిహలాని కెమురా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నటుడుశివాజీ దర్శకత్వం వహించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఎమోషనల్ లవ్‌స్టోరీగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో హీరోపాత్ర అందర్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈపాత్రకు నటుడు షణ్ముఖ్ జస్వంత్ యాప్ట్‌అయ్యాడు. నవంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభిస్తాం.ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు.

# 'ఎల్2 ఎంపురాన్' ఫస్ట్ లుక్ పోస్టర్

లూసిఫర్ 2019లో విడుదలైన బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి విదితమే. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఎల్2 ఎంపురాన్ రాబోతోంది. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రొజెక్ట్‌ని నిర్మిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావడంతో సినిమాపై ఎలాంటి అంచాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావడంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశంటాయి. మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఎల్2 ఎంపురాన్‌లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్ స్టాక్ లుక్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమార్ బర్త్‌డే సందర్భంగా ఆయనపాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌కు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమార్ కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన జయేద్ మసూద్ కారెక్టర్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంపరర్ జనరల్ అంటూ జయేద్ మసూద్ పాత్రను పరిచయం చేశారు. ఈ చిత్రంలో టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా, అయ్యప్పన్ తదితరులు మరోసారి వారి పాత్రలతో మెప్పించబోతున్నారు. లడఖ్, చెన్నై, కొట్టాయం, యుఎస్, యుకెతో సహా పలు చోట్ల సినిమా చిత్రీకరణ జరిగింది. టీమ్ ప్రస్తుతం తిరువనంతపురంలో షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే గుజరాత్, యుఎఇకి కూడా టీమ్ వెళ్లనుంది. 2025లో మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.నటీనటులు: మోహన్ లాల్, టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్. సమర్పణ: లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్, ఆశీర్వాద్ సినిమాస్ ఆంటోని పెరుంబవూర్, దర్శకత్వం: పృథ్వీరాజ్ సుకుమారన్, నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, బ్యానర్స్: లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, రచన: మురళీ గోపి, హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం.తమిళ్ కుమరన్, సినిమాటోగ్రఫీ: సుజీత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపక్ దేవ్, ప్రొజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్: మోహన్ దాస్, ఎడిటర్: అఖిలేష్ మోహన్, సౌండ్ డిజైన్ ఎం.ఆర్.రాజశేఖరన్, యాక్షన్: స్టంట్ సిల్వ, కాస్ట్యూమ్స్: సుజిత్ సుధాకర్, మేకప్: శ్రీజిత్ గురువాయుర్, స్టిల్స్: సినత్ సేవియర్.



# 'త్రిముఖ' మోషన్ పోస్టర్ ఆవిష్కరణ

ఆకిరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై యోగేష్, ఆకృతి అగర్వాల్ హీరో హీరోయిన్లుగా రాజేష్ నాయుడు దర్శకత్వంలో నాజర్, సన్నిలియోన్, ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం త్రిముఖ. కాగా ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను హీరో సాయి ధరమ్ తేజ్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈ డైరెక్టర్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఈ మోషన్ పోస్టర్ ఈ రోజు నా చేతుల మీదుగా విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరో యోగేష్ మంచి పట్టుదల ఉన్న వ్యక్తి ఆయన హీరోగాచేస్తున్న ఈచిత్రం డెఫినెట్‌గా కొత్త వరవడి సృష్టి స్తుంది అని అన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు రాజేష్‌నాయుడు మాట్లాడుతూ, మా సినిమా పోస్టర్ను మెగా బ్లడ్ అయినా సాయి ధరమ్ తేజ్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇదిమేము ఊహించిన విషయం పెద్ద మనసుతో పుట్టిన రోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ మా పోస్ట్ ఆవిష్కరణ వచ్చి మమ్మల్ని ఆశీర్వదించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అని అన్నారు. హీరో యోగేష్ మాట్లాడుతూ ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. కథ చాలా మంది నటన



స్కోప్‌తో అద్భుతమైన ఉత్కంఠ భరిత మైన సబ్జెక్ట్. నా మొదటి ప్రాజెక్ట్‌గా త్రిముఖలో నటించడం సంతోషంగా ఉంది. సినిమా భారీ బ్లాక్ బస్టర్ అవుతుందని చాలా నమ్మకంగా ఉన్నాను అన్నారు.

# 'ఘటికాచలం' టీజర్ లాంచ్ ఈవెంట్

**నిఖిల్ దేవాదుల** హీరోగా నటిస్తున్న సినిమా ఘటికాచలం. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. ఘటికాచలం చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. త్వరలోనే ఘటికాచలం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఘటికాచలం సినిమాను వరల్డ్ వైడ్ రిలీజ్ చేస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్, స్టార్ డైరెక్టర్ మారుతి. ఘటికాచలం సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మా ఘటికాచలం సినిమాను సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. రాజా సాబ్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ రిలీజ్ చేస్తుండడం హ్యాపీగా ఉంది. కంటెంట్ ఉన్న చిత్రమిది. ఇలాంటి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. మా మూవీని మీరంతా సపోర్ట్ చేయాలని చేసుకుంటున్నా అన్నారు. నటుడు రంగదామ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో చిన్న రోల్‌కు పిలిచారని అనుకున్నా. కానీ అది అద్భుతమైన క్యారెక్టర్. మారుతి, ఎస్కేఎన్ రిలీజ్ చేస్తుండడంతో మా సినిమా పెద్ద మూవీ అయ్యింది అన్నారు. డైరెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఈ సినిమా చేయడం హ్యాపీగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మూవీ చిన్నదా పెద్దదా అని కాదు కంటెంట్ బాగుంటుంది. హారర్ మూవీ అయినా పిల్లలు పెద్దలు ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ ఆర్వికా గుప్తా మాట్లాడుతూ, మా టీమ్‌కు సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థాంక్స్ అన్నారు. ఈటివి ప్రభాకర్ మాట్లాడుతూ ఘటికాచలం సినిమాలో ఫాదర్ క్యారెక్టర్ చేశాను. నేను ఎదురుచూస్తున్న ఒక మంచి క్యారెక్టర్ నాకు ఈ సినిమాలో దొరికింది. ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ చాలా బాగా వర్కవుట్ అయ్యింది. ఇది జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కించారు. ఫుల్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ. ఎస్కేఎన్, మారుతి మూవీ తీసుకున్నారంటేనే ఈ మూవీలో ఎంతమంచి కంటెంట్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నిఖిల్ ఈ సినిమాతో పెద్ద స్థాయికి వెళ్తారు అన్నారు. డైరెక్టర్ అమర్ కామెపల్లి మాట్లాడుతూ, ఈ సినిమా కాన్సెప్ట్‌ను యుఎస్‌లో ఉండే నా ఫ్రెండ్ రాజు చెప్పాడు. వాళ్లకు తెలిసిన వారి ఇంట్లో జరిగే కొన్ని ఘటనలు చెప్పాడు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. 19 యేళ్ల మెడికల్ స్టూడెంట్ లైఫ్‌లో జరిగిన కథ ఇది. రాజు మనమే ఈ మూవీ చేద్దామని చెప్పారు అన్నారు. రైటర్‌డార్లింగ్ స్వామి మాట్లాడుతూ డైరెక్టర్ అమర్ నాకు 20యేళ్లుగా మిత్రుడు. ఘటికాచలం సినిమా ట్రైలర్ మారుతి చూసి అమర్‌కి సినిమా డైరెక్షన్ ఛాన్స్ ఇస్తాఅన్నారు. ఈ మూవీచూశాక సినిమా రిలీజ్ చేసేందుకు



ఎస్కేఎన్, మారుతిరిలీజ్ చేస్తామని ముందుకు వచ్చారు. ఈ సినిమా హిట్ అయ్యి అమర్, నిఖిల్‌కు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, ఘటికాచలం సినిమా చూస్తున్నప్పుడు ఏంజరుగుతుందో ఎక్స్‌పెక్ట్ చేయలేరు. మీఊహకతీతంగా సినిమా ఉంటుంది. నేను ఇప్పుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు కూడా నాకు ఘటికాచలం సినిమా సీన్స్ గుర్తుకొస్తున్నాయిఅన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మారుతి రాజా సాబ్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి రాలేకపోయారు. చిత్రపరిశ్రమలో చిన్న సినిమాలే కీలకం. థియేటర్స్ ఫీడింగ్ అయ్యేదే చిన్న చిత్రాలతో చిన్న చిత్రాలు ప్రమోషన్ లేక, ప్రాపర్ రిలీజ్ లేక ప్రేక్షకులకు రీచ్ కావడం లేదు.

17-10Pg5.qxd:17-10Pg5.qxd 01/01/01 8:59 AM Page 1






బుధవారం తమిళనాడులో కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

# వరద ముంపులో తమిళనాడు

## చెన్నై, మరో పది జిల్లాల్లో కుండపోత

### స్తంభించిన జనజీవనం, రవాణాకు అంతరాయం

### పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేత

**చెన్నై, అక్టోబరు16:** చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. వీధులన్ని నదుల్లా, వాడలన్నీ చెరువుల్లా మారాయి. దీంతో జనజీవనం స్తంభించింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేసారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రాజధాని నగరం చెన్నై సహా నాలుగు జిల్లాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. నాలుగు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల్లో చల్లటి గాలులతో వాన జల్లులు ప్రారంభమయ్యాయి. సౌత్ చెన్నై, సెంట్రల్ చెన్నై, నార్త్ చెన్నై తదితర ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిశాయి.

ముఖ్యంగా మెట్రోరైలు మార్గం పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పరిస్థితి అధ్వా న్నంగా మారింది. ఆ ప్రాంతాల్లో వర్షపునీరంతా వరదలా ప్రవహించడంతో వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోయం బేడు మెట్రో ఫ్లైఓవర్ దిగువ పూందమల్లి రహదారి వైపు వర్షపు నీరు వరదలా ప్రవహించడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలు, పార్యరిస్ కార్నర్ వైపు వెళ్లే వాహనాలు నత్తనడకన నడిచాయి. పురుషవాక్కం రిథర్డన్ రోడ్డులో వర్షపు నీరు పొంగి ప్రవహించింది. అయనావరం నూర్‌హోటల్ బస్టాపు నుంచి సిగ్నల్ వరకు సుమారు వంద మీటర్ల వరకు అడుగు మేర వర్షపు నీరు ప్రవహించడంతో వాహనాలన్నీ నత్తనడకన నడిచాయి. అయనా వరం ఇఎస్ఐ ఆసుపత్రివద్ద వర్షపునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక ఆ ప్రాంతం చెరువును తలపించింది. పురుషవాక్కం పాత మోక్షం థియేటర్ వద్ద వాననీటితో మురుగునీరు కూడా కలవటంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో పాదచారులు కూడా ఆ మార్గంలో నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాస్ ప్రకాష్ బస్టాప్ వద్ద రహదారి పూర్తిగా కనిపించనంతగా వర్షపు నీరు పొంగి ప్రవహించింది. నగరానికి వాణిజ్య కేంద్రమైన టినగర్‌లోనూ రహదారులన్నీ జలమయమయ్యాయి. అక్కడి రాష్ట్ర చలనచిత్ర కార్మిక సంఘం భవన ప్రాంతం టినగర్ బస్‌స్టేషన్ చుట్టూ మెకాలిలోతున వర్షపునీరు ప్రవహించింది. రహదారుల్లో వర్షపు నీటిలో వందలాది వాహనాలు నీరు చేరి కదలకుండా మొరాయించాయి.

నగరంలోని యాభైకి పైగా ప్రధాన రహదారులలో చెరువును తలపించేవిధంగా వర్షపు నీరు వరదలా ప్రవహించాయి. పెన ుగాలులకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలాయి. అగ్నిమాపక సిబ్బంది, విపత్తుల నిర్వహణ బృందం, పోలీసులు కూలిన చెట్లను తొల గించారు. భారీ వర్షాలకు సబ్‌వేలలోనూ వర్షపు నీరు పొంగి ప్రవహించింది. ఆ మార్గంలో వెళ్లాల్సి న వాహనాలను మరోదారికి మళ్లించారు. ఇక నగరంలో 20కి పైగా సబ్‌వేలలో చేరిన వర్షపు నీటిని భారీ మోటార్ల ద్వారా తొల గించారు. తాంబరం, ఆవడి పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలన్నీ దీవుల్లా మారాయి. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



బుధవారం శ్రీనగర్‌లో ఒమర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్, ప్రియాంకతో ఫరూఖ్ అబ్దుల్లా

### జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లాకు

## ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పటి జమ్మూకాశ్మీర్ రాష్ట్రం జమ్మూకాశ్మీర్, లడఖ్‌లుగా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడిపోయిన చాలా రోజుల తర్వాత తొలిసారి జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం సాధించడంతో.. ఆ పార్టీ అగ్రనేత ముఖ్యమంత్రి అయ్యారు. దాంతో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌కు తొలి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా గుర్తింపు పొందారు. జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి బుధవారం తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మూకాశ్మీర్ ప్రాంత అభివృద్ధికోసం తాము ఒమర్ అబ్దుల్లా సర్కారుతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కాగా ఒమర్ అబ్దుల్లా బుధవారం మధ్యాహ్నం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సక్సేనా ఆయన చేత ప్రమాణం చేయించారు.

శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో కాంగ్రెస్‌అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. కాగా ప్రమాణస్వీకారానికి ముందు ఒమర్ అబ్దుల్లా కూడా జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

## పెట్రోల్ ట్యాంక్ పేలి 90 మందికి పైగా మృతి



**అబుజా, అక్టోబర్ 16:** నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. పెట్రోల్ ట్యాంక్ పేలటంతో 90 మందికి పైగా మృతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి 12:30 గంటలకు కనో నుంచి బయలుదేరిన ఒక పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. ట్యాంకర్‌పై డ్రైవర్ నియంత్రణ కోల్పోవటంతో హైవేపై బోల్తా పడింది. ఇది తెలిసి కొందరు స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ దగ్గరకు వెళ్లి, పెట్రోల్ తీసుకుంటుండగానే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించటంతో, ఒక్కసారిగా ట్యాంకర్ పేలిపోయింది. ప్రమాదంలో 94 మంది మృతిచెందారని స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 50మంది వరకు గాయపడ్డారు. మృతులసంఖ్య పెరగవచ్చని సమాచారం.

# పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు



**ఇస్లామాబాద్, అక్టోబరు 16:** పాకిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడి, విమర్శలు కురిపించారు. భారత్, పాక్‌ల మధ్య సంబంధాల వైఫల్యం గురించి ఆత్మపరిశీలన చేసుకోమని, విశ్వాసం, తోడ్పాటు, మైత్రి వంటివి మృగ్యమైతే, పొరుగువారికి దూరమవుతారని వ్యాఖ్యలు చేశారు. "సరిహద్దు ప్రాంతాల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉండటం వల్ల ఇరు దేశాలకు వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు ఎటువంటి అవకాశం ఉండదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగంలో ఎక్కడా పాకిస్థాన్ పేరును సూటిగా ప్రస్తావించలేదు. సమావేశం పూర్తయిన వెంటనే జైశంకర్ ట్విటర్ వేదికగా ఇలా పోస్టు చేశారు. "ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సిఒ సదస్సులో మనదేశ ప్రకటనను వినిపించాను. అలజడులతో నిండి ఉన్న ప్రపంచంలో మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. అందుకు దీటుగా ఎస్‌సిఒ స్పందన ఉండాలి" అని మాట్లాడుతూ, మరిన్ని అంశాలను గురించి ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లతో ఉన్న కాన్వాయ్‌పై ఉగ్రమూకల దాడి జరిగింది. అప్పటి ఆ దుర్ఘటనలో 40 మంది వీర జవాన్లు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా క్షతగాత్రులైనారు.

ఇందుకు ప్రతిగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ ఉగ్రస్థావరాలపై వైమానిక దాడులు జరిపి, బాంబులు కురిపించింది. దీంతో ఉగ్రవాదాన్ని ఎన్నడూ సహించేదే లేదని పాక్‌తో సహా ప్రపంచదేశాలన్నిటికీ భారత్ గట్టిగానే సమాధానం చెప్పింది. తర్వాత నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఎస్‌సిఒ సదస్సుకు హాజరైన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అనంతరం జైశంకర్, షెహబాజ్ షరీఫ్‌లు కరచాలనం చేసుకొని కొంత సమయం సంభాషించారు. జైశంకర్ నాయకత్వంలో భారత బృందం ఎస్‌సిఒ సదస్సుకు హాజరైంది. పాకిస్తాన్‌లో భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి పర్యటించటం తొమ్మిదేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. గతంలో 2015 డిసెంబర్‌లో ఆనాటి విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్తాన్‌లో పర్యటన చేశారు.

## జమ్మూకాశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం

### 68 ఇళ్లు దగ్ధం

**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్ముకశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఒక గ్రామంలో సుమారు 68 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లు కాలిపోవడంతో నివాసితులు రోడ్డు పాలయ్యారు. స్పందించిన అధికారులు బాధితులకు తాత్కాలిక ఏర్పాటు చేశారు. కిష్త్వార్‌లోని ముల్వార్వాన్ గ్రామంలో మంటు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 68ఇళ్లు కాలిపోయాయి. దీంతో వందలాది మంది నిర్వాసితులు కట్టుబట్టలతో మిగిలారు. చలి వాతావరణం నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఇళ్లు కోల్పోయిన బాధితులు కోరారు. కాగా, సమాచారం తెలుసుకున్న అధికారులు స్పందించారు. అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాత్కాలిక టెంట్లలో ఆశ్రయం కల్పించారు. బాధిత కుటుంబాలకు ఆహారం, దుస్తులు, వైద్య, సహాయక సామగ్రిని అందించినట్లు కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ రాజేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే విపత్తు నిర్వహణ బృందాలను సంఘటనా స్థలానికి పంపినట్లుచెప్పారు. మరోవైపు అగ్ని ప్రమాదంలో 40 ఇళ్లు దెబ్బతిన్నట్లు మొదట తెలిసిందని, అయితే మొత్తం 68 ఇళ్లు కాలిపోయాయని చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు పునరావాసాన్ని కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.

## యుపీలో కోర్టు విచారణకు హాజరైన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు16:** ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఉత్తరప్రదేశ్‌లో విచారణకు హాజరయ్యారు. 2022 ఫిబ్రవరి 3న యుపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జరిగిన కాల్పుల ఘటనపై హాపూర్ కోర్టులో జరిగిన విచారణకు అసదుద్దీన్ హాజరయ్యారు. ఓవైసి కోర్టుకు హాజరైన సందర్భంగా కోర్టు పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం ముగించుకుని తిరిగి హైదరాబాద్ వచ్చేందుకని ఢిల్లీకి బయల్దేరిన ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్‌పై దండగులు కాల్పులు జరిపారు. దుండగులు తన కారుపై మూడు నుంచి నాలుగు రౌండ్ల కాల్పులకు పాల్పడినట్లు అసదుద్దీన్ ఒవైసీ అప్పట్లో మీడియాకు వెల్లడించారు. కాగా అసదుద్దీన్ వాహనంపై కాలులు జరిపిన ఇద్దరు వ్యక్తులకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ హాపూర్ కోర్టులో కొనసాగుతుంది.

# ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

### గతంలో ఆమెపై 20 సార్లు హత్యాయత్నం



**శ్రీనగర్, అక్టోబర్ 16:** కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయగా ఆయనతోపాటు ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ. సకీనా దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజారిటీతో గెలుపు దక్కించుకున్నారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ. పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్‌అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకుని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకుని జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటకశాఖ, విద్యాశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషెరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరి ఈ రోజు డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిథ్యం వహించేవారు లేరని జమ్మూప్రజలు బాధపడాల్సి న పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారు అని సిఎం అన్నారు.

### వాయు కాలుష్యం: పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై

## సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ఢిల్లీ, ఎన్సీ ఆర్ ప్రాంతాల్లో క్షీణిస్తున్న వాయు కాలుష్యం కేసులో పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాల దహనం సమస్యను పరిష్కరించేందుకు ఆ రాష్ట్రాలు ఎలాంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడింది. ఈ మేరకు పంజాబ్, హర్యానా రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు సమన్లు జారీ చేసింది. అక్టోబరు 23న వ్యక్తిగతంగా హాజరై పరిస్థితిని విచారించాలని సర్వోన్నత న్యాయస్థానం తమ ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ అభయ్ అసానుద్దీన్ అమానుల్లా, ఆగస్టిన్ జార్జ్ మాషిస్‌లతో కూడిన ధర్మాసనం దేశాలు ఇచ్చింది. కాలుష్య నిరోధక చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను విచారించాలంటూ జూన్ 2021న తాము జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని రెండు రాష్ట్రాలపై మండిపడింది. తమ ఉత్తర్వులను పాటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అనేకసార్లు చట్టాన్ని ఉల్లంఘించిన నేపథ్యంలో పంజాబ్ ప్రభుత్వం తనను తాను నిస్స హాయతగా ప్రకటించుకోవాలని కోర్టు చీవాట్లు పెట్టింది. ఇక మేము ఏం చేయలేము మేము నిస్స హాయులమని వారిని వారే ప్రకటించుకోనివ్వండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

అయితే పంజాబ్, హర్యానా రెండూ గత మూడు సంవత్స రాలుగా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా పంట వ్యర్థాలను కాల్చే రైతులపై చర్యలు తీసుకోలేదని, కేవలం నామ మాత్రపు జరిమానాలు మాత్రమే విధించాయని కోర్టు పేర్కొంది. ఢిల్లీ, ఎన్సీ ఆర్ పరిధిలో వాయు నాణ్యతను పర్యవేక్షించి, నియంత్రించాల్సి న కేంద్ర ప్రభుత్వ ప్యానెల్ ఎయిర్ క్వాలిటీ మెనేజ్‌మెంట్ కమిషన్‌పై కూడా తీవ్రంగా విరుచుకుపడింది. పంట వ్యర్థాల కాల్చివేతను నియంత్రించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని సిఎక్యూఎంను సుప్రీం అడిగింది. ఇదేమీ రాజకీయ అంశం కాదని పేర్కొంది. ఉల్లంఘనల కట్టడిలో విఫలమైనందుకుగాను పంజాబ్, హర్యానా ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం ముగ్గురు సజీవదహనం

**ముంబై, అక్టోబరు 16:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఘోర అగ్రిప్రమాదం సంభవించింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఓ నివాస భవనంలో మంటలు చెలరేగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంధేరి ప్రాంతంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వద్ద 4వ క్రాస్‌రోడ్డులో ఉన్న 14 అంతస్తుల రియా ప్యాలెస్‌లో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. భవనంలోని 10వ అంతస్తులో మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనం కాగా.. పలువురికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో ఐసిస్ జెండాలతో విద్యార్థుల భారీ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అయ్యాక అక్కడి పరిస్థితులు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. నిత్యం హిందువులతో పాటు మైనారిటీ వర్గాలపై దాడులుజరగడం, ప్రార్థనా స్థలాలను ధ్వంసంచేయడం, తమకు గిట్టని రాజకీయ నాయకుల ఇళ్లు, ఆస్తు లను తగులపెట్టడం, అడ్డువచ్చినవారిని చంపేయడం వంటివి నిత్యకృత్యమవడం తెలిసిందే. దీనిపై భారత్‌లో అనేక వర్గాలు తమ ఆందోళనను వ్యక్తంచేయగా అలాంటిదేమి లేదని అక్కడి తాత్కాలిక సర్కారు బుకాయిస్తున్న తరుణంలో బుధవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వందలసంఖ్యలో విద్యార్థులు ఐసిస్ జెండాలు పట్టుకుని భారత్‌లో నిషేధించబడ్డ హిజ్బుత్ తెహ్రీర్ అనే ఉగ్రవాద సంస్థ ఆధ్వర్యంలో ఖలిఫా రాజ్యం కోసం నినాదాలు చేయడం సంచలనం రేపింది. భారత్‌లో హిందు మత గురువు మహమ్మద్ ప్రవక్తను అవమాన పరిచాడని, దీనిపై విచారించి, సదరు నాయకుడిని బంగ్లాలోనే శిక్షించాలని ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు పదే పదే నినదించారు.

ఈ సంస్థపై బంగ్లాదేశ్‌లోనూ నిషేధం వుండగా దీనిని ఎత్తివేయాలని దాని నాయకుడు మహపుజ్‌ఆలం దేశ తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌ను కోరసాగాడు. ఈ ర్యా లీలో బంగ్లాదేశ్‌లో పేరుగాంచిన యూనివర్సిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో వెంటనే ఖలిపా రాజ్యం స్థాపించాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అనంతరం, ఆమె భారత్‌కు వలప వచ్చాక ఆ దేశంలో జైళ్లలో వున్న కరుడుగట్టిన వేలాది మంది ఉగ్రవాదులను తాత్కాలిక సర్కారు క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం ఉగ్రవాద సంస్థలకు కొత్తఊపిరులు వచ్చినట్లయ్యింది. ఇలా బయటకు వచ్చిన ఉగ్రవాదులు విద్యార్థులతో కలిసి బుధవారం నాడు రాజధాని ఢాకాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ఐసిస్ జెండాలను చేతబూనడంతో పాటు ఖలిపా రాజ్యం కావాలని నినాదాలు చేశారు. ఈర్యాలీని పోలీసులు అడ్డుకోక పోవడం అక్కడి శాంతికాముకులను, ప్రజాస్వామ్యవాదులను తీవ్రంగా కలచి వేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొంటున్న పరిణామాలు ఆ దేశాన్ని మరో ఆఫ్ఘనిస్తాన్ వైపు తీసుకు వెళుతున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. కాగా ఈ పరిణామాల నేపథ్యంలో బంగ్లాదేశ్...భారత్ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిరంతరం అప్రమత్తంగా వుండసాగారు. బంగ్లాదేశ్‌కు భారత్‌కు మధ్య 1600 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ సరిహద్దు వుంది. సరి హద్దుల నుంచి ఎవరుభారత్‌లోకి అక్రమంగారాకుండా చూసేందుకు సరిహద్దు భద్రతా బలగాలు 24 గంటలు పహారా కాస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో వున్న చెక్ పోస్టులవద్ద రాకపోకల కోసంవుండే మార్గాలవద్ద కూడా అనుమతులు వున్న వారినే అనుమతిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం తరువాత వేల సం ఖ్యలో హిందువులు, మైనారిటీలు భారత్‌లో ఆశ్రయం కోరుతుండడం విదితమే.

## లెబనాన్‌లో హెజ్‌బొల్లా ఉగ్రవాదుల భూగర్భ సొరంగాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇజ్రాయెల్‌పై వరుసగా దాడులు చేస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఎదురు దాడులకు దిగి వారిని కకావికలం చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ఆ సంస్థ భూగర్భంలో తమ పొరుగు దేశం లెబనాన్‌లో రహస్యంగా నిర్మించిన భూగర్భ సొరంగాలను మీడియాకు విడుదల చేసింది. ఇజ్రాయెల్ సరిహద్దులోగల లెబనాన్ దేశంలో ఈ రహస్య సొరంగాలను ఇజ్రాయిల్ తాజాగా గుర్తించింది. ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనా ఆధీనంలో గల గాజా పట్టిలో ఇలాంటి భూగర్భ సొరంగాలను నిర్మించుకోవడం తెలిసిందే. వీటిని ఇజ్రాయిల్ సైన్యం కొన్ని నెలల క్రితం ధ్వంసం చేయడంతో పాటు వాటిని సమూలంగా నిర్మూలించడం విదితమే. ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మరో వైపున వున్న లెబనాన్‌లో వుంటూ దాడులకు దిగుతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఇజ్రాయిల్ సైన్యం చేస్తున్న ఎదురు దాడుల్లో అటువంటి రహస్య సొరంగాలు బయటపడ్డాయి. ఈ రహస్య సొరంగాలు గాజా పట్టిలో హమాస్ సొరంగాలను మించి వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం మీడియాకు వీడియోలను విడుదల చేసింది. ఈ సొరంగాలలో బైక్‌లు నడిపేందుకు వీలుగా రోడ్లు నిర్మించారు. ఈ సొరంగాలలో ఉగ్రవా దులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రహస్య గదులు వుండగా వీటితో పాటు క్షిపణులు, భారీగా ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని నిలువ వుంచేందుకు వేరు గా గదులు వున్నాయి. ఈ గదులు గోదాములను తలపించేలా వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం గుర్తించింది. ఉగ్రవాదులకు కొన్ని నెలలకు సరిపడినంత ఆహార నిలువలు, డ్రై ఫ్రూట్స్, వెలుతురు కోసం లైట్లు వాడేందుకు జనరేటర్లు, చిన్నపాటి ఆసుపత్రులు వుండడం గమనార్హం. చిన్నస్థాయి కాలనీలను తలపించే విధంగా ఈ సొరంగాలు వుండడం ఇజ్రాయిల్ సైన్యాన్ని ఆశ్చర్య పరిచింది. వీటిని పూర్తిగా నిర్మూలిస్తామని ఇజ్రాయిల్ ప్రకటించింది.

17-10Pg6exHMNWJQE.qxd:17-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:16 AM Page 1





శ్రీకాళహస్తీశ్వరాలయంలో అక్టోపస్ సమావేశం

# ఆలయ, భక్తుల రక్షణపై అప్రమత్తత అవసరం ఒక దారి గుండా ప్రవేశం మరో దారిలో బయటకు పరిశీలించండి: తిరుపతయ్య

**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ రక్షణతోపాటు భక్తుల రక్షణపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బుధవారం ఆలయంలో జరిగిన అక్టోపస్ సమావేశంలో డివైయస్పి తిరుపతయ్య సూచించారు. ఆలయంలో రక్షణతో పాటు ఆలయానికి వచ్చే భక్తులు ఒక దారి గుండా రావటం మరో దారి గుండా బయటకు వెళ్ల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సమావేశానికి ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అక్టోపస్ డివైయస్పి తిరుపతయ్య, సిఐ ఎం, రామ చంద్రనాయక్ వారి బృందం రాగా ఆల యానికి సంబంధించిన సిబ్బంది,అధికారులు, ఎస్పిఎఫ్, సెక్యూరిటి ప్రముఖులు, పోలీస్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక సిబ్బంది హాజర య్యారు.

**తీవ్ర వాదుల చూపు ఉంటుంది జాగ్రత్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఆలయం తమిళనాడు సరిహద్దుల్లో ఉందని అయితే ఈ ఆలయానికి సంబంధించి పరిశీలిస్తే తూర్పు వైపు కొండలు ఉండటంతో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని అక్టోపస్ డివైయస్పి తిరుమలయ్య సూచించారు. ఆలయానికి ఒక వేళ తీవ్రవాదుల నిఘాతో దాడి జరిగితే ఆలయాన్ని ఎలా రక్షించాలని, అలాగే సురక్షితంగా భక్తులను బయటకుఎలా తీసుకురావాలనే అంశంపై సిబ్బందికి సూచనలు చేసారు.ఆలయానికి సంబంధించిన భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.ఒక వేళ తీవ్ర వాదులు ఆటాక్ చేస్తే పోలీసులు, అగ్నిమాపక దళం ఎలా స్పందించాలనే అంశంపై డివైయస్పి వివరించారు. ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు.రక్షణ విషయంలో యువకులను నియమించుకోవాలన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. గోపురాల వద్ద నిఘా పరిశీలించారు.ఈ సమావేశంలో డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, హేమ మాలిని, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సియస్ఓ నాగ భూషణం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, సిఐ గోపి,అగ్నిమాపక దళ అధికారులు హాజరయ్యారు.



# శివయ్య సేవలో సినీ నటులు జీవిత రాజశేఖర్

**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సినీనటులు పూజలు జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న పూజల్లో అతిదుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో తెలుగు చలనచిత్ర నటులు జీవిత, రాజశేఖర్‌లు కుటుంబసభ్యులతో ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి వేదపండితులు ఆశీర్వదించారు.



బుధవారం హుండీ లెక్కింపు పర్యవేక్షిస్తున్న దుర్గగుడి ఇఓ కెఎస్ రామారావు

# నేడు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ

## హుండీల లెక్కింపుల ద్వారా రు.3కోట్ల 50లక్షల ఆదాయం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు16, ప్రభాతవార్త :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను నేడు ఆశ్వయుజ శుక్లపక్ష పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ కెఎస్‌రామారావు తెలిపారు.

**హుండీలెక్కింపులు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కింగా రు.3,50,28,700లు నగదు, 272 గ్రాముల బంగారం, 9కెజిల 325 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఇఓ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 285 యుఎస్ఏ డాలర్లు, యుఎఇ 20 దిర్హామ్స్, ఒమన్ 0.5 రియల్స్ 100 బైసా, మలేషియా 2 రింగెట్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, కెనడా 50 డాలర్లు, కువైట్ 5 దినార్లు, సౌదీ 15 రియాల్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఆస్ట్రేలియా 160 డాలర్లు, సింగపూర్ 6 డాలర్లు లభించాయని ఇఓ తెలిపారు. అలాగే గురువారం కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**అలరించిన ఆదిదంపతుల నృత్యకేళి:** ఆదిదంపతుల నృత్య అభినయం భక్తజనాలను అలరించింది. బుధవారం కళావేదికపై దాచేపల్లి లక్ష్మీ సుదేష్ణ, గ్రీష్మప్రియ, పి హరిణిలు కూచిపూడి నృత్యశైలిలో బ్రహ్మామొక్కటే, బ్రహ్మాంజలి లను కూడా ప్రదర్శించారు.




నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారులు

# ప్రజాదర్బార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి లోకేష్

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న 14రోజుల పసికందుకు వైద్యసాయం

## మంత్రి చొరవతో శిశువుకు పునర్జన్మ



**మంగళగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ 14రోజులు పసికందుకు పునర్జన్మ నిచ్చింది.తమ బిడ్డ చావుబతుకుల మధ్యకొట్టుమిట్టాడుతున్నాడని వైద్యసాయం చేసి ఆదుకోవాలంటూ ప్రజా దర్బార్‌కు తరలి వచ్చి వేడుకున్న ఆ తల్లిదండ్రులకు లోకేష్ భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి పసికందు ప్రాణాలను కాపాడారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చదల వెంకట మహేశ్వరరావుకు రెండోసంతానంగా మగ శిశువు జన్మించాడు. 14రోజులకు శిశువు రాత్రిళ్ళు ఏడుస్తుండడం పాలు తాగకపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.అయితే శిశువుకు ప్లేట్ లెట్స్ పడిపోయి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించారు.దీంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్ళాగా చికిత్సకు భారీగా ఖర్చవుతుందని తెలిపారు.గిరిజన కుటుంబానికి చెందిన మహేశ్వరరావు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడం,మరోవైపు కన్న బిడ్డకు మృత్యువు ముంచుకొస్తుండడంతో ఎటూ పాలుపోని పరిస్థితి,దీంతో మిత్రుడి సలహామేరకు గతనెల 27న అర్థరాత్రి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసం వద్దకు చేరుకున్నాడు. ఆరోజు ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలిసి మరో 5నిమిషాల్లో తన బిడ్డ చనిపోతాడని,ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్, వైద్యానికి అవసరమైన సాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించి శిశువు ప్రాణాలను నిలిపారు. 14రోజుల పాటు చికిత్స పొందిన తమ బిడ్డ ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావడంతో తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు.

నేటి ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలిసి ఆయన చేసిన సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.తాము జన్మజన్మలా రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. ధైర్యంగా ఉండాలని,అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి వారికి భరోసా ఇచ్చారు.

# పోలీసుల అదుపులో సుజాతక్క

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**కొత్తగూడెం క్రైం, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు దివంగత కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ భార్య పోతుల కల్పన అలియాస్ సుజాతక్కను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలోని కొత్తగూడెంలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జిగా పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె కల్పన అలియాస్ సుజాతక్క, మైనబాయి, పద్మ, ఝాన్సీబాయిని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె భర్త కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్ జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. కిషన్‌జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. కిషన్‌జీ భార్య సుజాతక్క సైతం పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినప్పటి నుంచి ఆమె కోసం వెతుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 60 సంవత్సరాలు. అయితే ఛత్తీస్‌గడ్ సౌత్ బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్నారని, పార్టీ నిర్మాణ బాధ్యతలు చూసుకునే ఆమె ఎందుకు బయటకు వచ్చారనే విషయం తెలియరాలేదు. అయితే వైద్య పరీక్షల కోసం మహబూబ్ నగర్‌కువచ్చారా? షెల్టర్ జోన్‌లో ఉంటున్నారా? అన్న సమాచారం తెలియాల్సి ఉంది. ఆమెను ఎప్పుడు, ఎక్కడ.? అరెస్టు చేశారన్న వివరాలు సైతం వెల్లడి కావాల్సి ఉంది. సుజాతక్క, క్రాంతికారీ జనతన్ సర్కార్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను అరెస్టుపై పోలీసు వర్గాలు అధికారిక ప్రకటన చేయలేదు.

# గచ్చిబౌలి అత్యాచారం కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 16, ప్రభాత వార్త:** సంచలనం సృష్టించిన గచ్చిబౌలి మహిళ అత్యాచారం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అర్థరాత్రి తన ఆటో ఎక్కిన యువతిపై నిందితుడు అత్యాచారం చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయాడు. సిసి కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు నిందితుడిని లింగంపల్లి గోపినగర్‌కు చెందిన ఆటోడ్రైవర్‌గా గుర్తించి మియాపూర్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లా కేతిపల్లి మండలం కోలా పాహడ్‌కు చెందిన జంగం ప్రవీణ్(24) లింగంపల్లి పరిధిలోని గోపినగర్‌లో ఉంటూ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం అర్థరాత్రి 2 గంటల కు లింగంపల్లి చౌరస్తా వద్ద బాధిత యువతి(32) త్రిపుల్‌ఐటి జంక్షన్ వెళ్లేం దుకు ప్రవీణ్ ఆటో (ఎపి23 వి3877) ఎక్కింది.అప్పటికే మద్యం మత్తులో ఉన్న నిందితుడు ప్రవీణ్ సదరు యువతిని పథకం ప్రకారమే మజీద్‌బండ కమాన్ దాటాక ప్రధాన రహదారి ఫుట్‌పాత్ మీద ఉన్న జీహెచ్‌ఎంసీ అద్దె ఫుట్ స్టాల్ వెనుకకు ఆటోను మళ్లించాడు. అనంతరం వెనుక సీటులో కూర్చున్న బాధిత యువతిపై దాడిచేసి అత్యాచారం చేశాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసుల సహాయంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు ఫిర్యాదు చేసింది. అనంతరం బాధితురాలిని వైద్యపరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం సాయంత్రం బాధితురాలికి కౌన్సెలింగ్ నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహిం చడంతో పాటు పూర్తి వివరాలు సేకరించారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ తవ్వకానికి ఆధునిక మిషనరీ

## సొరంగం ద్వారా రూ.200కోట్లు ఆదా

## ప్రాజెక్టు కోసం రూ. 4,637 కోట్లు విడుదల

## ఎస్ఎల్‌బిసి హైలెవెల్ కెనాల్ లైనింగ్‌కు 440కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టుకాలువ టన్నెల్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.4637కోట్ల విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశామని 2026డిసెంబర్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జలసౌధలో ఆయన దేవరకొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30టిఎంసిల సమార్థనయంతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ రోజుకు 4వేల క్యూసెక్కుల నీటిని అందించగల సామర్థ్యం ఉందని చెప్పారు. ప్రపంచంలోనే మధ్యవర్తిత్వ పర్యవేక్షణలేకుండా నిర్మించిన టన్నెల్‌గా మారుతుందని అన్నారు. మొత్తం 44కి.మి నిడివి కలిగిన టన్నెల్‌లో 9.5కిమి ఇంకా తవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు,. జెపి అసోసియేషన్ ఉయుఎస్‌భాగస్వామనయంతో టన్నెల్ గ్రావిటి ద్వారా నడుస్తుందని దీనివల్ల సంవత్సరంకు రూ.200కోట్లు ఆదా అవుతుందని తెలిపారు,. ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాకు మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బిసి హై లెవల్ కెనాల్ లైనింగ్ పనులు రూ.440 కోట్ల వ్యయంతో పూర్తి అవుతుందని దీనివల్ల నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. దిండి ప్రాజెక్టు 3.41 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. నక్కలగండి త్వరగా పూర్తిచేస్తామనితెలిపారు. బిఆర్ఎస్‌హయాంలో చెక్‌డ్యామ్‌లు నిర్మించారని అవి నాణ్యత లేకపోవడంతో దెబ్బతిన్నాయని వాటిపైఇ కుంభకోణంపై విచారణ జరుపుతామని భాధ్యులపై చర్యలు ఉంటాయని తెలిపారు. దేవరకొండలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తి చేసి 47708 ఎకరాలకు నీరు అందిస్తామని తెలిపారు. సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్, దాస్, రాహుల్‌బొజ్జన తదితరలు పాల్గొన్నారు.

# స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం

## యువతకు శిక్షణ.. ఉపాధికి అవకాశం: టిఎస్ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని వెల్లడించారు. శిక్షణ పొందిన వారు టెలికాం ఇండస్ట్రీలో ఉపాధి దక్కించుకోబోతున్నారని తెలిపారు. నైపుణ్యాల చొరవ విషయంలో ఈ ఒప్పందం తమ ప్రభుత్వం తీసుకున్న మరో ప్రధాన నిర్ణయం అన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫైబర్ కనెక్టివిటీ కోసం రూ.1600కోట్ల తో పాటు చివరి మైల్ స్టోన్ వరకు ఫైబర్ కనెక్టివిటీ అందించేలా అటవీశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియాను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్- బెంగుళూరు మధ్య ఏఐ కారిడార్ నిర్మించబోతున్నామని, యువతకు నైపుణ్యశిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా, రాష్ట్ర ఖజనా వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టి విక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆయనతో పాటు సినీనిర్మాత బండ్ల గణేష్ కూడా ఉన్నారు.

# పత్తి కొనుగోలుకు 148 జిన్నింగ్ మిల్లుల నోటిపై

## తెలంగాణ మార్కెటింగ్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా తెలంగాణలో మొత్తంగా 148 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసినట్లు చెప్పారు.

ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరక్టర్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొచ్చే రైతులు వారు తమ తమ ఆధార్ కార్డులను కూడా తేవాలని స్పష్టం చేశారు. రైతుల బ్యాంకు ఖాతానంబరుకు ఆధార్‌తో లింక్ ఉండాలన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని చెప్పారు.

వాట్సాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు తెలుసుకునే వెసులుబాటు రైతులకు కల్పించినట్లు చెప్పారు. కాగా రాష్ట్రంలో మొత్తం 321 జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం మార్కెట్లలో 30 నుండి 35 శాతం తేమ గల పత్తికి 5 వేల రూపాయల నుండి 6,950 రూపాయల వరకూ ధర పలుకుతోందిన వెల్లడించారు.

అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు.

# భారీ వర్షాలతో జలమయమైన లోతట్టు ప్రాంతాలు

## ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఇటు ఈశాన్య రుతుపవనాలు, మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తుఫాను వర్షాలు ప్రజల్ని వణికిస్తున్నాయి. రెండు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలతో జన జీవనం స్థంభించింది. ఎండాకాలంలో కూడా లేనివిధంగా వారం రోజులుగా ఎండలతో తల్లడిల్లిన జనానికి మూడు రోజులుగా వర్షాలు ఉపశమనాన్ని ఇచ్చారు. బుధవారం అందిన సమాచారం మేరకు రెండు రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 230 మి.మీల వర్షపాతం నమోదైంది.ఈ ప్రాంత సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా రెండు రోజుల్లోనే నెల వర్షపాతం నమోదైంది. దాంతో చెరువులకు నీరు చేరుతుంది. అయితే అంతంత మాత్రంగా ఉన్న రోడ్డు సదుపాయాలు ఇంకా ధ్వంసమయ్యాయి. పట్టణంలోనూ, గ్రామాల్లోని దళిత,గిరిజన కాలనీల్లో వర్షపు నీరు చేరటంతో ఇబ్బందిగా మారింది.

**ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ కాలనీలో బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. అయితే ఇక్కడ గతంలో పని చేసిన మున్సిపల్ అధికారులు రోడ్లు,లేఅవుట్ల ప్లాట్ల కన్నా రెండు అడుగుల ఎత్తుగా మురుగునీటి కాలువలు నిర్మించారు. దాంతో వర్షపు నీరు ఎటూ వెళ్ళలేక ఇళ్ళు పడవల్లా మారాయి. ఇక ఈ ప్రాంతాల్లో సరైన రోడ్లు లేదు. కాలనీ సగం వరకు సిమెంటు రోడ్డు 15 సంవత్సరాల క్రితం వేసారు. అవికూడా వర్షాలకు శిథిలమయ్యాయి. దాంతో ఈ ప్రాంతాల్లో రాకపోకలు అగమ్యగోచరంగా మారింది.

**జోరు వానలో ఎంఎల్ఏ పరిశీలనలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రేణిగుంట,ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు,పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వర్షాలను సైతం లెక్క చేయక పర్యటించారు.గ్రామాల్లోని గిరిజన,దళితకాలనీల్లో చోటు చేసుకున్న అనిశ్చిత పరిస్థితిని గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన ఫోన్‌కు కాల్ చేయమని వెంటనే తాను అక్కడ ఉంటానని 'ప్రజలకు నేనున్నాను' అని భరోసా ఇచ్చారు. ఏర్పేడు మండలంలోని మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామస్థులతో చర్చించారు. ఇక్కడ వరద తగ్గుతునే హైలెవల్ కాజ్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు.

**చెంచులక్ష్మీ కాలనీ పరిస్థితి దయనీయం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వెనుక ఉన్న చెంచులక్ష్మి కాలనీలో వివిధ వర్గాల ప్రజలు నివాసముంటున్నారు. ఇక్కడ రెండు వర్షాలతో పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి కాలనీలో నివాసముంటున్న వారందరూ రోజూ రెక్కాడితే కానీ డొక్కాడదు. మూడు రోజులు ఎడతెరపిలేని వర్షాలతో బతుకు జీవనం స్థంభించింది.అంతేకాక కాలనీ చుట్టూ వర్షపు నీరు కురిసింది. ఇక్కడ శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కమిషనర్ బి.గిరికుమార్‌ను పిలిపించి జెసిబిలను ఏర్పాటు చేసి అర్థగంట లోపు నీటిని మళ్ళించారు. కాగా వర్షపు నీరు వెళ్ళి కన్నలి కాలువ లో నిండిన పూడికను తొలగించారు.చెత్త చెదారాలను ప్రత్యేక జెసిబిలతో తొలగించారు.

**జనానికి అందుబాటులో ఉండండి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కాలనీల్లో ప్రజలకు పునరావస కేంద్రాల్లో భోజన సదుపాయం కల్పించాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సూచించారు.

17-10P□g7exHMNWJQE.qxd:17-10P□g7exHMNWJQE.qxd 01/01/01 9:34 AM Page 1



# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలి

### అశోక్‌నగర్ చౌరస్తాలో నిరసనకు దిగిన గ్రూప్స్ అభ్యర్థులు

### అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలింపు

**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** గ్రూప్-1 మెయిన్ పరీక్షను వాయిదా వేయాలని, ప్రిలిమ్స్ పరీక్షల్లో జరిగిన తప్పులు జీవో నెంబర్ 29 సవరించిన తరువాతనే మెయిన్ పరీక్షలు నిర్వహించాలని గ్రూప్స్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి ముషీరాబాద్ నియోజకవర్గంలోని అశోక్‌నగర్ చౌరస్తాలో ఈనెల 21 నుండి జరిగే గ్రూప్ 1 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు నిరసన చేపట్టారు. విద్యార్థులంతా పెద్ద ఎత్తున రోడ్డుపైకి రావటంతో ట్రాఫిక్ నిలిచిపోయి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి ఆందోళన కరంగా మారటంతో రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు ఇన్‌స్పెక్టర్ సీతయ్య నేతృత్వంలో నిరసన చేస్తున్న అభ్యర్థులను అరెస్ట్‌చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభ్యర్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# స్నేహితుడిని ఇరికించేందుకు విమానాలకు బెదరింపు

### పోలీసుల అదుపులో మైనర్!

**ముంబయి, అక్టోబరు 16:** దేశవ్యాప్తంగా విమానాలకు బాంబు బెదిరింపుల ఘటనలు ఆగడంలేదు. గడిచిన మూడు రోజుల్లో మొత్తంగా 19 విమానాలు భద్రతా ముప్పును ఎదుర్కొన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వీటిలో గడిచిన 24 గంటల్లోనే 9 విమానాలకు ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ఇవన్నీ కూడా నకిలీవేనని వెల్లడైనప్పటికీ ఈ



ఘటనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ముంబయి నుంచి బయలుదేరిన విమానాల ఘటనకు సంబంధించిన నమోదు చేసిన కేసులో ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. ముంబయి నుంచి బయలుదేరిన విమానాలకు భద్రతా ముప్పు ఉందంటూ పోస్టు పెట్టిన ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాటి మూలాలు చత్తీస్‌గఢ్ నుంచి ఉన్నట్లు గుర్తించారు. ఓ వ్యాపారవేత్త కుమారుడు (17) సోషల్ మీడియాలో ఈ పోస్టులు పెట్టినట్లు కనుగొన్నారు. ఈ కేసులో సదరు వ్యాపారవేత్తఉ సమన్లు పంపించిన పోలీసులు మైనర్‌ను అదుపులోకి తీసుకుని ముంబయి తరలించారు. అయితే నగదు విషయంలో గొడవ పడిన ఓ స్నేహితుడిని ఇరికించేందుకు ఈ బాలుడు ఇదంతా చేసినట్లు తెలుస్తోంది. స్నేహితుడి పేరుతో ఎక్స్‌లో ఓ ఖాతా సృష్టించి పలు విమానాలకు బెదిరింపుపోస్టులు పెట్టాడని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఇలా వరుసగా చోటుచేసుకుంటున్న విమానాల బెదిరింపు ఘటనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని పౌర విమానాయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. సంబంధిత దర్యాప్తు సంస్థలు ఆయా కేసులపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయని అన్నారు. మూడు విమానాలకు ఈ విధమైన బెదిరింపులకు పాల్పడిన ఓ మైనర్‌ను ముంబయి పోలీసులు అరెస్టు చేశారన్నారు. విమానయాన సంస్థలు, ప్రయాణికుల రక్షణే లక్ష్యంగా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# కేంద్రం అన్ని విధాలా సహకరిస్తున్నా విమర్శలు సరికాదు

### గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే..

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్

### రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం విషయంలో పరిష్కారం చూపాలని కోరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్‌కి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్తున్నారు, కానీ గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కేవలం 28 కిలోమీటర్ల మేర మాత్రం రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఇక్కడ రైతాంగం ఇప్పటికే ప్రాజెక్టు కోసం, కాలువల కోసం, ప్రభుత్వం అవసరాల కోసం భూములు కోల్పోయామన్నారు. చివరకు అక్కడ వేస్తున్న కరెంటు లైన్ కోసం భూములు ఇచ్చి ఉన్న భూమితో బతుకుతున్నారని అన్నారు. తమల్ని బికారులు చేయవద్దని అంటున్నారు. కోటి రూపాయలు ఉన్న భూమికి రూ.10లక్షల నష్టపరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. మళ్లీ రీజినల్ రింగ్‌రోడ్డు పేరుతో తమ ఇబ్బంది పెట్టవద్దని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారికి వినతి పత్రం అందించి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. అవేవిధంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్‌ను కలిసి వినతి పత్రం అందించామన్నారు. గతంలో కేంద్రం 2.40లక్షల ఇళ్లు ఇస్తే కేసిఆర్ ప్రభుత్వం వాటిని కట్టలేకపోయిందన్నారు. కట్టిన వాటిని పంచలేకపోయిందన్నారు. ఈ దఫా ఎక్కువ సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని కోరామన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో హైడ్రా పేరుతో వేలాది మందికి నోటీసులు ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లో వేలాది చెరువులు మయ్యాయన్నారు. ఉన్న చెరువులు కూడా పర్యవరణ సంరక్షణకు విరుద్ధంగా మురికి కూపాలుగా మారాయన్నారు. మురికి నీళ్లు డైవర్ట్ చేసి మంచినీటి చెరువులుగా మార్చేందుకు సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరామన్నారు. స్ట్రాటజిక్ నాళా డెవలప్‌మెంట్ కింద నిధులు ఇవ్వాలని కోరామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారన్నారు. గల్లీలో మరొకటి మరోటి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన నిధులన్ని ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. సెంట్రల్ స్పాన్సర్ స్కీమ్స్‌కి రాష్ట్ర కట్టాల్సిన వాటా సకాలంలో జమ చేయకపోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం నిధులు ఆగిపోతున్నాయన్నారు. ఎఫ్ఆర్‌బిఎం రుణాలు జిఎస్‌డిపిలో 25శాతం దాటవద్దన్న నిబంధనలు ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారమే 50శాతం దాటిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. డైట్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి డాంబికాలు మాట్లాడటం, బుల్డోజ్ చేసేలా మాట్లాడటం పక్కన పెట్టి భూమ్మీదికి వచ్చి పేదల పిల్లలు చదువుకునే వాటిలో బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త స్కూళ్లు కాదు ఉన్న స్కూళ్లను మూసివేయవద్దన్నారు. తిండికే



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

డబ్బులు ఇవ్వలేకోపతున్నారు, బిల్డింగ్‌లు ఏం కడతారిన ప్రశ్నించారు. మాటల్లో కాదు చేతల్ల చూపించాలన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నా ఎక్కడా కూడా కొత్తగా నిధులు మంజూరు చేసిన దాఖలు లేవు అన్నారు. ప్రతి సంవత్సరం రూ.15 నుంచి రూ.20వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

### గైర్హాజర్ అయిన ఉద్యోగులపై వేటు

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇకపై ప్రతీ రోజూ 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి సిఎండి బలరాం లక్ష్యాన్ని నిర్ధారించారు. అంతేకాకుండా ఉత్పత్తి, ఉద్పాదకత పెంపులో ప్రతీ ఉద్యోగి కీలకమేనని, విధుల నిర్వహణలో గైర్హాజర్‌కు పాల్పడిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగ పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉండడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అటువంటి ఏరియా జీఎంల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్నికి భారీ వర్షాల వల్ల అవాంతరం ఏర్పడిందని, దీన్ని అధిగమించేందుకు ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు కీలకమన్నారు. కాగా పని సంస్కృతిని పెంపొందింపచేసేలా నూతన ఉద్యోగులందరినీ విధిగా 5 ఏళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు సత్యనారాయణ, వెంకటేశ్వ రెడ్డి, జిఎం సుభానీ, రవి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మాత్యులు కొండా సురేఖ బుధవారం కుటుంబ సమేతంగా ములుగు జిల్లాలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ - కొండా మురళీధర్‌రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనుమడు శ్రీయాన్ష్, మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుచున్నారు.

అనంతరం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనుమడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి సాంప్రదాయం ప్రకారం అమ్మవార్ల చీర, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాళణ కుంభమేళ మహా మేడారం సమ్మక్క సారక్క జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతరను దిగ్విజయంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయశాఖ తరుపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం అనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రధాత అయిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశయ సాధనకు వనదేవతలు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# ఈ పంట కాలంలోనే మాఫీ పూర్తి చేస్తాం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంటల కాలంలో రుణ మాఫీని పూర్తి చేసి తీరుతామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. మొదటి పంటల కాలలోనే 31 వేల కోట్ల రూపాయలు మేర పంట రుణాల మాఫీ చేస్తామన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రైతులకు ఏ బ్యాంకు ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుచ తప్పనిసరిగా అమలు చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ నిర్ణయంలో భాగంగా రాష్ట్రంలోని 22 లక్షల మంది తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయల చొప్పున రుణ మాఫీ చేస్తూ వారి



ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు ఈ నెలాఖరు నాటికి తెల్ల రేషన్ కార్డులు లేని రాష్ట్రంలోని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణ మాఫీకి సంబంధించిన సొమ్మును జమ చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2 లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా వాటిని మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటించినట్లు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ పంట రుణాలను మాఫీ చేసి తీరుతామని మంత్రి నాగేశ్వరావు తెలిపారు.

# పోలీసుల వృత్తినైపుణ్యం మెరుగుదలకు డ్యూటీమీట్ తోడ్పాటు

### కార్యక్రమాన్ని ప్రారంభించిన డిజిపి జితేందర్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు డ్యూటీ మీట్ బుధవారం శివార్లలోని హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమీలో ప్రారంభమయింది. డిజిపి జితేందర్ ఈ డ్యూటీ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. పోలీసు డ్యూటీమీట్ పోలీసుల వృత్తినైపుణ్యాన్ని పెంపొందించడంలో తోడ్పాటును అందిస్తుందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ తెలిపారు. డ్యూటీ మీట్ అనేది పోలీసులకు ఉత్సాహం ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 పోలీసు విభాగాల తరపున 13 బృందాల్లో 400 మంది ఇందులో పాలుపంచుకుంటున్నట్లు డిజిపి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని పద్ధతి ప్రకారం ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. సైంట ిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటి సాబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్, కంప్యూటర్ అవేర్‌నెస్, ఫోటోగ్రఫీ విభాగా ల్లో పోటీలు ఉంటాయని డిజిపి తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో విజేతలకు రెండు నెలలపాటు ఉత్తమ శిక్షణ ఇచ్చి 2025 జనవరిలో జరిగే అఖిల భారత పోలీసు డ్యూటీమీట్‌లో రాష్ట్రం తరపున పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. పోలీసు డ్యూటీ మీట్‌తో పాటు అనేక రకాల పోలీసు క్రీడల్లో రాష్ట్ర పోలీసులు పలుమార్లు జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు, ప్రతిష్టలు తెచ్చారని డిజిపి తెలిపారు. డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్న సిఐడి విభాగాన్ని, ఈ విభాగం డిజి శిఖా గోయల్‌ను డిజిపి జితేందర్ అభినందించారు. కాగా పోలీసు డ్యూటీ మీట్ నిర్వహణా బాధ్యతలు చూస్తున్న సిఐడి విభాగం తరపున డిజి శిఖా గోయల్ అంత కు ముందు డిజిపి జితేందర్‌కు స్వాగతం పలికి బాటం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు డ్యూటీ మీట్ క్రమం తప్పకుండా నిర్వహించడం వ ల్ల పోలీసుల్లో వున్న ప్రతిభ వెలుగు చూస్తుందని అన్నారు. ఉమ్మడి ఎపి హయాంలో 2013లో కాకినాడలో చివరి సారిగా పోలీసు డ్యూటీ మీట్ జరిగిందని, ఆ తరు వాత తెలంగాణ రాష్ట్రంలో ఇదే తొలిసారని డ్యూటీ మీట్ అని ఆమె తెలిపారు. పోలీసు డ్యూటీ మీట్ 1953లో తొలిసారిగా ప్రారంభమయ్యిందని ఆమె చెప్పారు. రా ష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు విభాగాలు, ఇతర పోలీసు యూనిట్లు ఇందులో పాల్గొంటున్నాయని, ఈ విభాగాల తరపున 400 మంది ఆరు అంశాలలో పోటీ పడు తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, స్పెషల్ పోలీసు బెటాలియన్ అ దనపు డిజి సంజయ్ కుమార్ జైన్, ఫైర్‌సర్వీస్ డిజి నాగిరెడ్డి, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి, పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రమేష్, మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు డ్యూటీమీట్‌లో భాగంగా ఆయా విభాగాల పోలీసు అధికా రులు నిర్వహించిన కవాతు అలరించింది.



# రాష్ట్రానికి తగ్గుతున్న పన్నుల వాటా శాతం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర గ్రాంటుల్లో తెలంగాణ వాటాకు ఏటా భారీగా కోత పడుతోంది. రాష్ట్రానికి రావాల్సిన గ్రాంటుల సొమ్ము కోత పడకుండా పూర్తి స్థాయిలో వచ్చేలా రాష్ట్ర సర్కార్ కేంద్రంపై వత్తిడి పెంచాలని నిర్ణయించింది. బడ్జెట్‌లో పేర్కొంటున్న అంచనాలకు, కేంద్రం నుండి వస్తున్న వాస్తవ గ్రాంటల కింద విడుదలవుతున్న సొమ్ముకూ ఎక్కడా పొంత ఉండక పోవడంతో ప్రభుత్వం ఇప్పటికే అసంతృప్తితో ఉంది. కాగా 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రాష్ట్ర రెవెన్యూ రాబడులు 51 వేల కోట్ల రూపాయలల్లో గ్రాంట్లు, పన్నుల వాటా తదితర వాటి కింద కేంద్రం నుండి 29.98 శాతం మేర 15,306 కోట్ల రూపాయలు సమకూరాయి. అదే 2022-23 వార్షిక సంవత్సరం పూర్తయ్యే సరికి ఆ ఏడాది రాష్ట్ర మొత్తం రెవెన్యూ రాబడులు 1,59,350 కోట్ల రూపాయల్లో 20.61 శాతం మేర 32,847 కోట్ల రూపాయల మేర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, ఇతర వాటి కింద కేంద్రం నుండి వచ్చాయి. అదే 2023-24 ఆర్థిక సంవత్సరం వచ్చేసరికి కేంద్రం నుండి 41,259 కోట్ల రూపాయల చొప్పున వస్తాయని అంచనా వేయగా, చివరకు బడ్జెట్ అంచనాల్లో 11 శాతం మేర 4,532 కోట్ల రూపాయలకు భారీగా కోత పడింది.

# రూ.1,000 కోట్ల రుణం సేకరించిన సర్కార్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో వేలం వేయడం ద్వారా ఈ రుణాన్ని తీసుకుంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా తీసుకున్న ఈ రుణం 12 ఏండ్ల కాలానికి సెక్యూరిటీ బాండ్లను జారీ చేయడం ద్వారా సేకరించింది. గత నెలలో మూడు దఫాలుగా 4,500 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వం రుణాలు పొందింది. ఈ నెలలో 1వ తేదీన 2,000 కోట్ల రూపాయల చొప్పున అప్పు చేసింది. దీంతో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో 49,619 కోట్ల రూపాయల మేర రుణాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంటే గత డిసెంబరు నుండి ఇప్పటి వరకూ 74,495 కోట్ల రూపాయల చొప్పున రుణాలు సేకరించింది.

# ఆసిఫాబాద్ జిల్లా హత్య కేసులో 16 మంది నిందితులకు జీవితఖైదు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో నిందితులుగా వున్న 16 మందికి జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానాను విధిస్తూ బుధవారం నాడు తీర్పు ఇచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్ పి జిల్లా ఎస్‌పి డి.వి శ్రీనివాస రావు మీడియాకు వెల్లడించారు. 2020 ఆగస్టు 19వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సింగల్‌గూడ గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళ పనిమీద బయటకు వెళ్లి ఒంటరిగా వస్తుండగా జర్పుల సురేష్ అనే వ్యక్తి ఆమెను అడ్డగించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె భయపడి కేకలు వేసింది. దీంతో బాధిత మహిళ సోదరుడు అజ్మీర రమేష్, అతని కుమారుడు లోకేష్ ఇతర కుటుంబ సభ్యులు బయటకు రాగా వారిని చూసి సురేష్ పారిపోయాడు.

దీని తరువాత అదే రోజున అజ్మీర రమేష్ పనిమీద బయటకు వెళ్లి సాయంత్రం వేళ ఒంటరిగా ఇంటికి వస్తుండగా అంతకు ముందు అతని సోదరితో అసభ్యంగా ప్రవ ర్తించిన సురేష్ తన కుటుంబ సభ్యులు 15 మందిని వెంట తీసుకుని దారి మధ్యన అడ్డగించి గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో సురేష్ కుటుంబ సభ్యులు 16 మం ది పాల్గొని రమేష్‌ను తీవ్రంగా గాయపరిచి పారిపోయారు. దీని తరువాత తీవ్రంగా గాయపడిన రమేష్‌ను అతని కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన సమాచా రంతో వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ చనిపోయాడు. కాగా ఈ హత్యపై సమాచారం అందిన వెంటనే పోలీసులు రంగంలో ది గి నిందితులుగా వున్న సురేష్‌తో పాటు సత్యవతి, వసంత్ రావు, తిక్య నాయక్. హరీష్. అరవింద్, నవీన్, ప్రవీణ్ , సంతోష్, ప్రవీణ్ కుమార్. లక్ష్మీ, రజిత, తుకా రం, రవి, రాజు, బిఖ్యా నాయక్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితులపై హ్యత్యతో పాటు మారణాయుధాల సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కో ర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ నాలుగేళ్లకు పైగా ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టులో సాగింది. దీనిపై న్యాయమూర్తి ఎం.వి రవి బుధవారం నాడు సం చలన తీర్పు ఇచ్చారు. అజ్మీర రమేష్‌ను హత్య చేసిన 16 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసు లో విచారణాధికారిగా అప్పటి రెబ్బన ఎస్ఐ రమేష్ వ్యవహరించగా పిపిగా జగన్‌మోహన్ రావు పోలీసుల తరపున వాదనలు వినిపించారు. ఈ కేసులో వీరితో పాటు కీలకంగా వ్యవహరించిన ఆసిఫాబాద్ డిఎస్‌పి కరుణాకర్, రెబ్బన సిఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్, కోర్టు లైజనింగ్ అధికారిగా వున్న ఏఎస్ఐ రాం సింగ్ ఇతర సిబ్బ ందిని జిల్లా ఎస్‌పి డి.వి శ్రీనివాస రావు అభినందించారు. సమాజంలో నేరాలకు కఠిన శిక్షలు తప్పవని, చట్టాన్ని ఎవరు చేతుల్లో తీసుకున్నా ఇలాంటి పరిణామాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి.. మేయర్ సహా 15 మంది మృతి

**బీరుట్, అక్టోబర్ 16:** దక్షిణ లెబనాన్‌లోని ఖనా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. ఈ దాడుల్లో మేయర్‌తో సహా 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. పౌరుల నివాస స్థలాల మధ్య ఉన్న హెజ్‌బొల్లా మిలిటెంట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడటంతో మేయర్ సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికితీశాం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి అని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్‌సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐక్యరాజ్యసమితి సైనికులు గాయపడ్డారు. ప్రమాదకర ప్రాంతాల నుంచి హెజ్‌బొల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐక్యరాజ్యసమితి దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు 250 మందికిపైగా హెజ్‌బొల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వీరిలో 21 మంది కమాండర్లు ఉన్నట్లు తెలిపింది.

# కొండా సురేఖపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి పయనం అవుతున్న వరంగల్ నేతలు?

### కార్యకర్తల అత్యుత్సాహం నాయకుల మధ్య సమస్యలు : టిపిసిసి చీఫ్ మహేష్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త :** అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖపై ఇంటా బయట అసంతృప్తి పెల్లుబికిపోతున్నది. వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌తో సమావేశమై మంత్రి ఆగడాలపై ఫిర్యాదు చేశారు. మంత్రి కొండా సురేఖకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య రోజురోజుకు వివాదం పెరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యగా మారుతోన్నదని జిల్లాలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై స్థానిక నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో గురువారం ఢిల్లీకి వెళ్ళి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మంత్రి కొండ సురేఖ పార్టీ కార్యర్తలను సహచర ఎమ్మెల్యేలను కూడా ఇబ్బంది పెడుతున్నదని ఇటీవల ప్రముఖ వ్యక్తుల వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావించి కాంగ్రెస్‌పార్టీ పట్ల ప్రజల్లో విముఖతను పెంచడానికి ఆమె చర్యలు దోహదపడుతున్నాయని వారు అధినాయకత్వం దృష్టికితీసుకెళ్ళడానికి నిర్ణయిం చుకున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఇప్పటికే టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షికి ఫిర్యాదు చేశారు. వరంగల్ నేతలతో సమావేశమైన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ ఈ అంశంపై ప్రస్తావిస్తూ ఇది కేవలం పార్టీ అంతర్గత వ్యవహారం అని కార్యకర్తల అత్యుత్సాహం నేతల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు. నేతలు సమన్వయంతో పరిష్కారించుకోవాలని సూచించారు. ఢిల్లీకి వెళ్ళాల్సిన అవసరం లేదని బాధిత ఎమ్మెల్యేలను నాయకులను టిపిసిసి చీఫ్ బిఎంకెగౌడ్, దీపదాస్ బుజ్జగించినప్పటికి వారు ససేమిరా అంటున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఢిల్లీకి వారు ప్రయాణం అవడంతో చర్చనీయాంశంగా మారింది.

17-10pg10.qxd:17-10pg10.qxd 01/01/01 7:27 AM Page 1





## మహిళల హాకీ ఇండియా లీగ్ వేలంలో.. అత్యధికంగా రూ.32 లక్షలు పలికిన ప్లేయర్

**ఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్) మహిళల టోర్నమెంట్‌కు సంబంధించి వేలం నిర్వహించారు. ఈ హాకీ ఇండియా లీగ్ టోర్నీ డిసెంబరు 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ రాంచీ, రూర్కెలాలో జరుగనున్నాయి. ఈ మేరకు జరిగిన ప్లేయర్ల వేలంలో భారత్ జట్టు డిఫెండర్ ఉదిత దుహాన్‌కు ఈ వేలంలో అత్యధికంగా 32 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ఉదిత దుహాన్‌ను శ్రాచి రార్ బెంగాల్ టైగర్స్ ఫ్రాంచైజీ పాడుకుంది. ఉదిత తర్వాత రెండో అత్యధిక మొత్తం నెదర్లాండ్స్ డ్రాగ్ ఫ్లికర్ ఇబ్బీ జాన్సన్‌కు దక్కింది. ఒడిశా వారియర్స్ జట్టు 29 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. అలాగే భారత్ జట్టు సభ్యులు లాల్ రెమ్ సియామిని 25 లక్షల రూపాయలకు శ్రాచి రార్ బెంగాల్ టైగర్‌న ఫ్రాంఛైజీ, సునెలితా టొప్పోను 24 లక్షల రూపాయలకు ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ ఫ్రాంఛైజీ, సంగీత కుమారిని 22 లక్షల రూపాయలకు పెద్ద మొత్తంలో ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ కొనుగోలు చేశాయి. భారత్ సీనియర్ జట్టు కెప్టెన్ సలీమా టెట్‌ను ఒడిశా వారియర్స్ ఫ్రాంఛైజీ 20 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. ఇక ఇషిక 16 లక్షల రూపాయలు, నేహా గోయెల్ 10 లక్షల రూపయాలకు ఒడిశా వారియర్స్ ఫ్రాంఛైజీ కొనుగోలు చేసింది.

సూర్యా హాకీ క్లబ్ భారత్ మాజీ కెప్టెన్ సవితా పూనియాకు 20 లక్షల రూపాయలు, షర్మిలా దేవికి 10 లక్షల రూపాయలు, నిక్కీ ప్రధాన్‌కు 12 లక్షల రూపాయలకు దక్కించుకున్నాయి.

## మహిళల టి20 వరల్డ్ కప్‌లో..
# సెమీఫైనల్ బెర్తులు ఖరారు
### నేటి తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా ఢీ




**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీలో లీగ్ దశ పోరు ముగియడంతో సెమీఫైనల్స్ బెర్తులుఖరారయ్యాయి. గ్రూప్-ఎనుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధిం చగా, గ్రూప్-బి నుండి ఊహించని జట్టు సెమీస్‌కు దూసుకొచ్చింది. ఈ నెల 17న జరిగే తొలి సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా, 18న జరిగే రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో వెస్టిండీస్ తలపడతాయి. కాగా బాంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సిన ఈ మెగా వరల్డ్ కప్ టోర్నీ వేదికను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్చింది. ఈ వేదికను తాజాగాయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చుతూ నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో తలెత్తిన అల్లర్ల కారణంగా ఈ నిర్ణయాన్ని గతంలోనే తీసుకుంది. ఇక ఈ ఐసీసీ ఈవెంట్లో గ్రూప్- ఎ నుండి ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్,పాకిస్థాన్, శ్రీలంకజట్లు, గ్రూప్-బి నుండి బంగ్లాదేశ్, ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ పోటీపడ్డాయి. అఅయితే టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉన్న భారత్ జట్టు పేలవ ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఈ క్రమంలో గ్రూప్-ఎలో అద్భుతప్రదర్శన కనపరచిన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4లో అడుగు పెట్టాయి. అయితే గ్రూప్-బి లో టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఊహించని రీతిలో ఒక్క మ్యాచ్ ఫలితంతో టోర్నీ నుండి నిష్క్రమించాల్సివచ్చింది. వెస్టిండీస్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో హీథర్‌నైట్ బృందం విండీస్‌చేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిపాలు కావడంతో పాయింట్ల పట్టిక తారుమారైంది. మొదటి స్థానంలో ఉన్న ఇంగ్లండ్ మూడో స్థానానికి, మూడో స్థానంలో ఉన్న వెస్టిండీస్ టాప్‌లోకి వచ్చింది. మరోవైపు ఇదే గ్రూప్‌లో ఉన్న దక్షిణాఫ్రికా కూడా 6పాయింట్లు కలిగి ఉన్నా నెట్‌రన్‌రేట్ 1.382 కావడంతో ఆ జట్టుకూ మేలు చేసి టాప్-4లో చేర్చింది. అలా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మహిళా టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో తమ బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

## విండీస్‌పై ప్రతీకారం తీర్చుకున్న లంక
### 73 పరుగుల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్ చేతిలో తొలి టీ20లో ఎదురైన పరాభవానికి శ్రీలంక ప్రతీ కారం తీర్చుకుంది. స్వంత గడ్డ మీద దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో చిత్తుచిత్తుగా ఓడించి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి నామమాత్రపు స్కోరుకే పరిమితమైనా, బౌలర్ల విజృంభణ కారణంగా జయకేతనం ఎగురవేసింది. విండీస్‌ను 73 పరుగుల తేడాతో ఓటమి పాల్చేజి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. టాస్ గెలిగిచ తొలు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాతుమ్ నిసాంక 49 బంతుల్లో 54 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్సతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, కుశాల్ మెండీస్ 26 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, కుశాల్ పెరీరా 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించారు. వెస్టిండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 16.1 ఓవర్లలో 89 పరుగులకు ఆటౌట్ అయింది. కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 17 బంతుల్లో 20 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవగా, బ్రాండన్ కింగ్ 5 పరుగులు, ఎవిన్ లూయిస్ 7 పరుగులు, ఆండ్రూ ఫ్లెచర్ 4 పరుగులు, రోష్టన్ చేజ్ ఘోరంగా విఫలమయ్యారు.

శ్రీలంక బౌలర్లలో టీ20 దునిత్ వెల్లలాగే 3 వికెట్లు, మహీశ్ తీక్షణ 2 వికెట్లు, అసలంక 2 వికెట్లు, హసరంగ 2 వికెట్లు పడగొట్టారు. తొలి టీ20లో వెస్టిండీస్ గెలువగా, రెండో మ్యాచ్‌లో శ్రీలంక జయభేరి మోగించింది. ఈ సిరీస్‌లోని చివరిదైన మూడో టీ20 ఈ నెల 17వ తేదీన జరగనుంది.

డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టోర్నీలో



## సింధు శుభారంభం.. లక్ష్యసేన్ విఫలం

**ఢిల్లీ:** విశ్వక్రీడలు ప్యారిస్ ఒలింపిక్స్‌తో పాటు, ఆ తర్వాత ఫిన్‌లాండ్‌లో జరిగిన ఆర్కిటిక్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓడిన పివి సింధు తాజాగా ప్రారంభమైన డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్-750 టోర్నీలో శుభారంభం అందుకుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో చైనీస్ తైపీ క్రీడాకారిణి పాయ్ యు పో తో జరిగిన మ్యాచ్లఓ సింధు 21-8, 13-7తో విజయం సాధించింది. అయితే తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన ఆమె రెండో గేమ్‌లో ఆరు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు సింధు ప్రత్యర్థి గాయం కారణంగా మ్యాచ్ నుండి వైదొలగింది. ఈ క్రమంలో సింధు విజేతగా నిలిచి ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. ఇక నాలుగో సీడ్ చైనాకు చెందిన హాన్ యువె, థాయ్‌లాండ్‌కు చెందిన ఫోర్న్‌పవీ చొచువాంగ్ మధ్య తొలి రౌండ్ మ్యాచ్ విజేతతో గురువారం జరిగే ప్రి క్వార్టర్స్ ఫైనల్లో సింధు తలపడుతుంది. మరోవైపు భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మాళవిక 13-21, 12-21తొ వియత్నాంకు చెందిన థుయ్ లిఇ ఎన్గుయెవ్ చేతిలో, ఆకర్షి కూడా 13-21, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద కటిథోంగ్ చేతిలో ఓడిపోయారు. కాగా పురుషుల సింగిల్స్‌లో భారతన స్టారన లక్ష్యసేన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ప్రపంచ 18వ ర్యాంకర్‌లు చైనాకు చెందిన గ్వాంగ్ జుతో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ లక్ష్యసేన్ 21-12, 19-21, 14-21తో పోరాడి ఓడిపోయాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో రుతూపర్ణ-శ్వేతాపర్ణ భారత్ ద్వయం 18-21, 22-24తో చైనీస్ తైపీ చాంగ్ చింగ్ హుయ్-యాంగ్ చింగ్ టున్ జంట చేతిలో పరాయం చెందింది.

## వరల్డ్ కప్ షూటింగ్‌లో సోనమ్‌కు రజతం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్-2024 టోర్నమెంట్ తొలిరోజు భారత్ పతకాల పట్టికలో ఖాతాతెరచింది. ఢిల్లీ వేదికగా మొదలైన ఇంటర్నేషనల్ వరల్డ్‌కప్ ఫైనల్‌టోర్నీలో యువషూటర్ సోనమ్ మస్కర్ మహిళల10 మీటర్ల ఎయిర్‌రైఫిల్ ఫైనల్లో 2వ స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకుంది.ఫైనల్లో సోనమ్ 252.9 పాయింట్లు స్కోరు చేసింది. 254.5 పాయింట్లు సాధించిన చైనా షూటర్ యుటింగ్ హువాంగ్‌కు స్వర్ణం దక్కగా ఫ్రెంచ్ అమ్మాయి ఒలియాన్నె ముల్లర్ 231.1 పాయింట్ల స్కోరుతో మూడో స్థానం చేరి కాంస్య పతకాన్న దక్కించుకుంది. ఈ టోర్నీ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బరిలోకిన దిగిన రిథిమ్ సంగ్వాన్, పురుషుల విభాగంలో అర్జున్ బబుతా ఫైనల్స్‌లో పతకం తేవడంలో విఫలమయ్యారు.

## వర్షం దెబ్బతో.. న్యూజిలాండ్, భారత్ తొలి టెస్టు రద్దు

**ఢిల్లీ:** వర్షం కారణంగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన తొలి టెస్టు మ్యాచ్ రద్దయింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియం వేదికగా బుధవారం ప్రారంభం కావాల్ని ఈ తొలి టెస్టు మ్యాచ్ అసలు టాస్ పడ లేదు. వర్షం వల్ల తొలి రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. టాస్ కూడా వేయడం సాధ్యం కాలేదు. దీంతో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు మధ్యాహ్నం వరకూ చూసి 2.30 గంటల ప్రాంతంలో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.



కాగా మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. తొలి టెస్టు బెంగుళూరు చిన్న స్వామి స్టేడియం వేదికగా జరుగనుండగా, రెండో టెస్టు పూణే లోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ నెల 24 నుండి 28 వరకూ, మూడో టెస్టు ముంబైలోని వాంఖడే స్టేడియంలో నవంబరు 1 నుండి 5 వరకూ జరుగనున్నాయి.

# వాణిజ్యం


## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, త్రైమాసిక ఫలితాల సీజన్‌లో ముఖ్యమైన కంపెనీలు ఆశించిన స్థాయిలో రాణించకపోవడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు వంటివి నష్టాలకు కారణమయ్యాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్ల అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ చివరికి 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.05 పాయింట్ల నష్టంతో 24,971.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.00గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడా ఆయిల్ బ్యారెల్ ధర 74.06 డాలర్లు. బంగారం ఔన్సు 2694.80 డాలర్ల వద్ద కొనసాగింది.



## వరుణ్ బెవరేజెస్ రూ.9వేల కోట్ల నిధుల సమీకరణ


**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పానీయాల తయారీ కంపెనీ పెప్సీకోకు బాటిళ్ల సమకూర్చడంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న వరుణ్ బెవరేజెస్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ తాజాగా నిధుల సమీకరణ బాటపట్టాయి. వ్యాపార వృద్ధి, కొత్త ప్రొడక్టులు, కొత్త ప్రాంతాలకు విస్తరణ, ఇతర సంస్థల కొనుగోళ్లు, రుణాల చెల్లింపునకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని సంస్థలు తెలిపాయి. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు వరుణ్ బెవరేజెస్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వృద్ధి ప్రణాళిక అమలుకు వీలుగా క్విప్ ద్వారా రూ.7500 కోట్లు మించకుండా సమకూర్చుకునేందుకు బోర్డు అనుమతించినట్లు కంపెనీ వెల్లడించింది. ఈక్విటీ షేర్ల జారీ ద్వారా ఒకే సారి లేదా దశలవారీగా నిధులు సమీకరించే అవకాశం ఉందని తెలియచేసింది. అయితే ఇందుకు పోస్టల్ బ్యాలట్ ద్వారా వాటాదారుల అనుమతులు కూడా కోరనున్నట్లు పేర్కొంది. క్విప్‌లో కనీసం 10శాతాన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు కేటాయించనుంది. నిధులను అనుబంధ, భాగస్వామ్య లేదా సహచర సంస్థలలో పెట్టుబడులకు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఎన్‌సిడిలు జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు



ఫోర్టిస్ హెల్త్‌కేర్ వెల్లడించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో అర్హతగల ఇన్వెస్టర్లకు ఎన్‌సిడిల జారీ ద్వారా రూ.1,500 కోట్ల వరకూ సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది. ఇన్వెస్టర్ల జాబితాలో డిబిఎస్ బ్యావకు, హెచ్‌ఎస్‌బిసి, సిటీ కార్ప్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు, మిజుహో బ్యాంకు సింగపూర్ సహా ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లున్నట్లు వివరించింది. ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేయనున్నట్లు వెల్లడించింది.

## ఎనర్జీస్ లిమిటెడ్ ఐపిఒ..

**ముంబై, అక్టోబరు 16:** ఎనర్జీస్ లిమిటెడ్ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.4,321.44 కోట్లను సమీకరించాలని చూస్తోంది. మెయిన్ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తున్న ఐపిఒ రూ.3,600 కోట్ల ఫ్రెష్ఇష్యూ కోసం 2.4కోట్ల తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, మిగిలిన రూ.721.44 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కోసం ఉంచింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ కోసం రాబోతున్నాయి. దేశంలోని రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఈ ఐపిఒ అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 23 వరకు బెట్టింగ్ వేసేందుకు తెరచి ఉంచబడుతుంది. కంపెనీ షేర్లు అక్టోబరు 28న మార్కెట్లో జాబితా కోసం వస్తున్నాయని తెలుస్తోంది. ఐపిఒ కోసం వారి ఎనర్జీస్ తన ప్రైస్ బ్యాండ్ ధరను రూ.1427 నుంచి రూ.1503గా నిర్ణయించింది. ఇదే క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 9 షేర్లుగా నిర్ణయించడంతో కనీసం ఒక లాట్ కొనుగోలు చేయడానికి ఇన్వెస్టర్లు రూ.13,527 వెచ్చించాల్సి ఉంటుందని వెల్లడైంది. అయితే ఇంకా ఐపిఒ ప్రారంభం కాకమునుపే గ్రే మార్కెట్లో వారీ ఎనర్జీస్ ఐపిఒకు బలమైన ఆధరణ ఇన్వెస్టర్ల నుంచి లభిస్తోంది. దీంతో ఒక్కో షేరుపై రూ.1280 ప్రీమియం పలకటం సమచలనంగా మారింది. దీంతో అనేక మంది ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒకు దరఖాస్తు చేసి ఈ లాభాలను అందుకోవాలని చూస్తున్నారు. లిస్టింగ్ రోజు వరకూ ఇదే ప్రీమియం కొనసాగితే స్టాక్ రూ.2783 వద్ద జాబితా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇన్వెస్టర్లు భారీ లాభాలను తొలిరోజు అందుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రే మార్కెట్లో ప్రీమియం 85 శాతాన్ని తాకటంతో మార్కెట్లో ఈ కంపెనీ ఐపిఒపై పెద్ద చర్చ కొనసాగుతోంది. కంపెనీ 1990లో స్థాపించబడింది. దేశీయ సోలార్ పివి మాడ్యూల్స్ తయారీ కంపెనీగా ఉన్న వారీ ఎనర్జీస్ లిమిటెడ్ 12 జిడబ్ల్యు స్థాపిత సామర్థ్యంతో సోలార్ వ్యాపారంలో పెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది. కంపెనీ మల్టీక్రిస్టలైన్ మాడ్యూల్స్, మోనోక్రిస్టలైన్ మాడ్యూల్స్ తయారీలో కంపెనీ ఉంది.




## డేటా షేరింగ్‌పై సెబీ చర్చాపత్రం

**ముంబై, అక్టోబరు 16:** డేటా గోప్యత, జవాబుదారీతనం మొదలైన పరిశోధనల కోసం డేటాను షేర్ చేసుకోవడానికి ప్రత్యేక విధానాలు రూపొందించుకోవాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ప్రతిపాదించింది. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఇతర మార్కెట్ ఇన్‌ఫ్రా సంస్థలు (ఎంఐఐ) సొంత విధానాలను ఏర్పాటు చేసుకోవాలని సెబి తెలిపింది. వాణిజ్య అవసరాల కోసం షేర్ చేసుకునే డేటా గోప్యత, జవాబుదారీతనం, వంటి అంశాలపై సెబి చర్చాపత్రాన్ని రూపొందించింది. సెబీలో భాగమైన మార్కెట్ డేటా అడ్వైజరీ కమిటీ సూచనల ప్రకారం మార్కెట్ డేటాకు బాధ్యత వహించాల్సిన సంస్థలు డేటా సేకరణ, ప్రాసెసింగ్, స్టోరేజ్, షేరింగ్, గోప్యత పాటించడం, యాక్సెస్ ఇవ్వడం మధ్య సమతూకంతో వ్యవహరించేలా తగు విధానాలను రూపొందించుకోవాలి. ఎంఐఐలు డేటను రెండు కేటగిరీల కింద వర్గీకరించాలి. ఒకటి బహిరంగంగా షేర్ చేసుకునే డేటా. రెండు గోప్యంగా ఉంచాల్సిన డేటా. కెవైసి వివరాలు, వ్యక్తులు, సంస్థలను గుర్తించేందుకు పరోక్షంగా ఉపయోగపడే డేటా రెండో కేటగిరీ పరిధిలోకి వస్తుంది. మార్కెట్‌లో స్థిరమైన విధానాలను పాటించేలా చూడడం ఈ పాలసీ లక్ష్యంగా సెబి తెలిపింది. ఈ ప్రతిపాదనలపై అక్టోబర్ 29లోగా సంబంధిత వర్గాలు తమ అభిప్రాయాలను తెలియచేయాల్సి ఉంటుంది.



## మూడు నెలల్లో రూ.5,330 కోట్ల ఒప్పందాలు

**ముంబై, అక్టోబరు 16:** భారతీయ సాంకేతిక రంగంలోని కంపెనీలు 2024 జులై-సెప్టెంబర్ కాలంలో 635 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఒప్పందాల విలువ 31 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు కన్సల్టింగ్ కంపెనీ గ్రాంట్ థ్రాంటన్ భారత్ వెల్లడించింది. అందుకుగల కారణాలు విశ్లేషిస్తూ సంస్థ నివేదిక విడుదల చేసింది. నివేదికలోని వివరాల ప్రకారం, యుఎస్‌ఫెడ్ ఇటీవల కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అది టెక్ కంపెనీలకు సానుకూలాంశంగా మారింది. లోన్లు అధికంగా జారీ చేస్తూ టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఫైనాన్స్ సంస్థలు ఆసక్తి చూపుతాయి. భారత్‌లో సార్వత్రిక ఎన్నికల తర్వా త అనిశ్చితులు తొలగి స్థిరమైన ప్రభుత్వం ఏర్ప డింది. దాంతో సెప్టెంబర్ త్రైమాసికంలో 79 ఒప్పందాలు జరిగాయి. గతంలో కంటే ఈ ఒప్పందాల విలువ 31శాతం పెరుగుదలను నమోదు చేసింది. 20 మిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన డీల్స్ 12 నమోదయ్యాయి. విలీనాలు, కొనుగోళ్లు జూన్ త్రైమాసికంతో పోలిస్తే 44శాతం పెరిగాయి. ఇవి గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 53 శాతం అధికమై 26 డీల్స్‌కు చేరుకున్నాయి. ఈ ఒప్పందాల విలువ 205 శాతం దూసుకెళ్లి 116 మిలియన్ డాలర్లుగా నమోదైంది. పెట్టుబడిదారులు భారతీయ మార్కెట్‌పై చాలా బుల్లిష్‌గా ఉన్నారు. మార్కెట్లలోకి ప్రవహించే మూలధనం ప్రధాన లబ్దిదారుగా భారత్ ఒకటి. వరుసలో పెద్ద సంఖ్యలో ఐపిఒలు ఉండడంతో భారీగా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కొంతమంది పెట్టుబడిదారులు ఈ ఐపిఒల నుంచి మెరుగైన లాభాలు సంపాదించాలని భావిస్తున్నారు. యేడాది కాలంలో స్టార్టప్ వ్యవస్థలో భారీగా నిధులు చేరాయి అని నివేదిక వివరించింది.



## సమ్మె విరమించిన శాంసంగ్ కార్మికులు

**చెన్నై, అక్టోబరు 16:** తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ యూనిట్‌లో 37 రోజులుగా శాంసంగ్ కార్మికులు చేస్తున్న సమ్మె ఎట్టకేలకు ముగిసింది. తమిళనాడు ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన విస్తృత చర్చల అనంతరం సమ్మెను విరమిస్తూ యూనియన్ నిర్ణయించింది. ఇరు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంలో వేతనాల పెంపు సహా పలు డిమాండ్లను కంపెనీ ఇప్పటికే అంగీకరించిందిద. అయితే మరికొన్ని డిమాండ్లపై చర్చకు కూడా కంపెనీ సుముఖత చూపలేదు. ప్రధాన డిమాండ్ అయిన యూనియన్ గుర్తింపు అంశం ఇంకా పరిష్కరించబడలేదు. దాంతో సిఐటియూ సమ్మెను కొనసాగించింది. ప్రస్తుతం కోర్టు నిర్ణయం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అధికారికంగా ఆమోదించాలని కంపెనీపై ఒత్తిడి పెంచింది. యూనియన్ నమోదు అభ్యర్థనకు ప్రభుత్వం మద్దతు ఇవ్వడంతో న్యాయపరమైన తీర్పుకోసం వేచిఉండాలని భావించారు. దీంతో సమ్మె విరమించాలని యూనియన్ నిర్ణయించింది. రాజీ చర్చల తర్వాత యాజమాన్యం నుంచి ప్రతినిధులు, సమ్మెలో ఉన్న కార్మికులు సమ్మెను వెంటనే విరమించి తమ విధులను కొనసాగించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. మళ్లీ పనులు ప్రారంభిస్తే సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని యాజమాన్యం హామీ ఇచ్చింది. కార్మిక సంక్షేమ శాఖ అధికారులతో రాజీ చర్చలు జరిగాయిన ప్రభుత్వం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14